ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తాడేపల్లిగూడెం f: fb.com/vaartha

PUBLISHED FROM TADEPALLIGUDEM, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, SRIKAKULAM

2-12-2022 శుక్రవారం సంపుటి : 28 సంచిక : 302, పేజీలు : 10+4 వెల : 6.50


'సుప్రీం'లో మహిళా న్యాయమూర్తుల బెంచ్ 5లో

నినాదానికే పరిమితమైన గరీబీ హటావో : ప్రధాని

# రాష్ట్రానికి మరో జాతీయ రహదారి



## కడప-రేణిగుంట ఎక్స్‌ప్రెస్ హైవే మొదటి ప్యాకేజికి రూ. 1732 కోట్లు

## కేంద్ర రవాణా మంత్రి గడ్కరీ వెల్లడి

**రాజంపేట అర్బన్, డిసెంబరు 1 ప్రభాతవార్త :** రాష్ట్రంలో మరో జాతీయ రహదారి నిర్మాణానికి కేంద్ర రహదారుల మంత్రిత్వశాఖ ఆమోదం తెలిపింది. మహారాష్ట్రలోని సోలాపూర్-చెన్నై ఎకనమిక్ కారిడార్ నిర్మాణంలో భాగంగా కడప - చిత్తూరు జిల్లాల మధ్య కడప-రేణిగుంట గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ హైవే నిర్మాణం చేపడుతున్నారు. 2 ప్యాకేజిలుగా నిర్మించిన ఈ జాతీయరహదారి నిర్మాణంలో భాగంగా మొదటి ప్యాకేజికి 1732.66 కోట్లతో నిర్మించేందుకు ఆమోదం తెలిపినట్లు కేంద్ర రోడ్డు రవాణాశాఖ మంత్రి నితిన్ గడ్కరి గురువారం తన ట్విట్టర్ ఖాతాలో పోస్ట్ చేశారు. ఈ రహదారుల నిర్మాణం సోలాపూర్ - చెన్నై ఎకనమిక్ కారిడార్ నిర్మాణంలో కీలకం కానుంది. అంతేగాకుండా నేరుగా ఈ రహదారి నిర్మాణం వల్ల ప్రయాణ దూరం భారీగా తగ్గనుండడమే కాకుండా ట్రాఫిక్ గ్రీన్‌ఫీల్డ్ హైవేలో ట్రాఫిక్ పెరుగుతోంది. కాగా కడప - రేణిగుంట హైవే నిర్మాణాన్ని 122 కిలోమీటర్లు దూరం నిర్మించనున్నారు.

కడప జిల్లా సరిహద్దుల నుండి సిద్ధవటం, ఒంటిమిట్ట, నందలూరు, రాజంపేట, పుల్లంపేట, ఓబుల వారిపల్లె, రైల్వేకోడూరు, రేణిగుంట మండలాల మీదుగా వెళుతోంది. మొదటి ప్యాకేజి కడప నుండి ప్రారంభమై ఓబులవారిపల్లె చిన్నఓరంపాడు వరకు 64.2 కిలోమీటర్లగా నిర్ణయించారు. ఈ ప్యాకేజిపై ప్రస్తుతం కేంద్ర రదారుల మంత్రిత్వశాఖ ఆమోదం తెలిపింది. మొదటి ప్యాకేజిపనులకు ఈ యేడాది జులై 22న ≫2

# వైద్యం మరింత 'సాంకేతికం'

- 'ఫ్యామిలీ డాక్టర్' కోసం మరో 260 సంచార వాహనాలు
- 104 నంబర్‌కు ఫిర్యాదులు
- సహజ కాన్పులకూ ఆరోగ్యశ్రీ
- వైద్య ఆరోగ్య రంగంపై సమీక్షలో సిఎం జగన్



**విజయవాడ,డిసెంబరు1,ప్రభాతవార్తప్రతినిధి:** వైద్యరంగంలో సాంకేతిక పరిజ్ఞానాన్ని మరింత విస్తృతంగా అందుబాటులోకి తీసుకుని వస్తున్నట్లు సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి వెల్లడించారు. ఆరోగ్యశాఖలోని ఆశా వర్కర్లు స్థాయి వరకు కుడా ట్యాబులు/సెల్ ఫోన్లు ఇవ్వాలన్నారు.ఇందులో ఆరోగ్యశాఖకు సంబంధించిన అమలు చేస్తున్న ఫ్యామిలీ డాక్టర్, ఆరోగ్యశ్రీ సహా వివిధ కార్యక్రమాలకు సంబంధించి యాప్‌లో ఉంచాలన్నారు. ఆరోగ్యశ్రీ పథకాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్నట్లు సిఎం జగన్ వెల్లడించారు. ఆరోగ్యశ్రీ సేవల విషయంలో జరిగిన ఏమైనా తప్పులుంటే కచ్చితంగా చర్యలు తీసుకోవాలన్నారు. డయాలసిస్ రోగులకు 108 అంబులెన్స్ అందుబాటులో ఉండాలన్నారు. గురువారం వైద్యఆరోగ్య శాఖపై ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి తాడేపల్లిలోని తన వ్యక్తిగత కార్యాలయంలో కీలక సమీక్షను నిర్వహించారు.


అక్టోబరు21 నుంచి రాష్ట్రంలో పైలట్ ప్రాజెక్టుగా ప్రారంభించిన ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్ పథకం అమలును సిఎం జగన్ ఈ సమావేశంలో సమీక్షలో ఆరా తీసారు. 26జిల్లాల్లో నెలరోజుల్లో వ్యవధిలో 7166 విలేజీ క్లినిక్‌ల్లో రెండు సార్లు చొప్పున, 2866 విలేజీ క్లినిక్‌లలో ఒకసారి చొప్పున ఫ్యామిలీ డాక్టర్ 104 వాహనంతో పాటు వెళ్లారని సిఎం జగన్‌కు అధికారులు వివరించారు.ఈ నెలాఖరు నాటికి 104 సంచార వైద్యవాహనాలు మరో 260 అందుబాటులోకి వస్తాయన్నారు.ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్‌లో 7,86,226 మందికి సేవలను అందించినట్లు అధికారులు సిఎం జగన్‌కు వెల్లడించారు. హైపర్‌టెన్షన్‌తో బాధపడుతున్న వారిని 1,78,387 మందిని గుర్తించామన్నారు. 1,25,948 మంది మధుమేహంతో బాధపడుతున్న వారిని గుర్తించినట్లు వివరించారు.ఈ సందర్భంగా సిఎం జగన్ మాట్లాడుతూ ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్‌కు సంబంధించిన పర్యవేక్షణ కోసం సమర్ధ యంత్రాంగం ఉండాలన్నారు. రాష్ట్ర, అసెంబ్లీ, మండల సాయిలో ఈ అధికార యంత్రాంగానికి సంబంధించి అధికారులుండాలన్నారు. రాష్ట్ర,జిల్లా స్థాయిలో కంట్రోల్ రూమ్స్ ఉండాలన్నారు. ఆరోగ్య రంగంలో ఏలాంటి ఫిర్యాదైన 104 ద్వారా స్వీకరించాలన్నారు. విలేజీ క్లినిక్‌లు సహా అన్ని చోట్ల నెంబరు ఉండాలన్నారు. ప్రజలకు ఆరోగ్యశ్రీ కింద పూర్తి వివరాలు,అవగాహన ప్రజలకు అందించాలన్నారు. ఆరోగ్యశ్రీ నెట్‌వర్క్‌కు సంబందించిన సమగ్ర సమాచారం ఎఎన్ఎం, ఆశావర్కర్లు దగ్గర అందుబాటులో ఉండా ≫2



## జి20 సారథ్యం చేపట్టిన భారత్

### దక్షిణాది దేశాల వాణిని వినిపిస్తాం: జైశంకర్

**న్యూఢిల్లీ, డిసెంబరు 1:** ప్రపంచంలో బలమైన ఆర్థిక వృద్ధి ఉన్న 20 దేశాల కూటమికి భారత్ ఏడాది పాటు అధ్యక్షబాధ్యతలునిర్వహిస్తోంది. ఇప్పటివరకూ ఈస్థానంలో ఉన్న ఇండోనేసియా నుంచి అధ్యక్షబాధ్యతలను ఇటీవల జరిగిన జి20 సదస్సులోభారత్ చేపట్టింది. ఏడాదిపాటు ఈ పదవిలో కొనసాగుతుంది.



దేశవ్యాప్తంగా 32 ప్రాంతాల్లో వివిధ అంశాలపై 200 సమా వేశాలునిర్వహిస్తారు. జి20 అధ్యక్షబాధ్యతల నేపథ్యంలో భారత్‌ప్రత్యేక లోగోను కూడా రూపొం దించింది. దేశంలోని వంద స్మారక చిహ్నాలపై ఈలోగోను ప్రదర్శించే ఏర్పాట్లు చేసారు. ఈ లోగోను త్రివర్ణపతాకం స్ఫూర్తితోరూపొందించారు. ఈసందర్భంగా భారత విదేశాంగమంత్రి ఎస్‌జైశంకర్ మాట్లాడుతూ దక్షిణాది ప్రపంచ దేశాలవాణిని జి20లో సమర్థవంతంగా వినిపించేందుకు ఛాన్స్ లభించిందని, ఇంధనం, ≫2

# ఆ 180 ఎకరాలెక్కడివి?

## మంత్రి జయరామ్‌కు సిబిఐ నోటీసులు

## కుటుంబీకుల పేరుతో రిజిస్ట్రేషన్

## ఏక కాలంలో కొనుగోలుపై ఐటి ఫోకస్



**కర్నూలు,డిసెంబరు 1,ప్రభాతవార్త బ్యూరో :** రాష్ట్ర కార్మికశాఖ మంత్రి గుమ్మనూరు జయరాం కుటుంబానికి ఐటి నోటీసులు జారీ చేసింది. ఈ వార్త సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతుంది. ఏకకాలంలో 180ఎకరాలుభూమి ఎలాకొనుగోలు చేశారు అనే అంశంపై ఐటి శాఖ ఫోకస్ పెట్టినట్లు తెలుస్తుంది. ఈ భూమి అంతా కూడా తన కుటుంబ సభ్యుల పేరిట ఒకేరోజు రిజిస్ట్రేషన్ కావడం అంతా నగదు ఎలా సమకూర్చారనేదానిపై ఇప్పుడు రాష్ట్ర వ్యాప్తంగా చర్చనీయాంసంగా మారింది. అయితే రాష్ట్ర మంత్రి జయరాం మాత్రం ఐటి నోటీసులు జారీ అనేది అబద్ధమని ఇది కేవలం ప్రతిపక్షం బురదజల్లే కార్యక్రమం అని కొట్టి పడేస్తుండడం కొసమెరుపు. మొదటి నుండి మంత్రిని అనేక ఆరోపణలు చుట్టుముడుతూ ఉక్కిరిబిక్కిరి పెడుతున్నాయి. తెలంగాణ మంత్రుల ఇంట కేంద్ర సంస్థల దాడుల నేపథ్యంలో మంత్రి జయరాం సతీమణికి ఐటి నోటీసులంటూ వస్తున్న వార్త రాష్ట్ర వ్యాప్తంగా చర్చకు దారితీసింది. మంత్రి సొంత నియోజకవర్గం ఆలూరు మండల పరిధిలోని ఆస్పరి, చిన్నహోతూరు, పెద్దహోతూరు గ్రామాల్లో గతంలో 180ఎకరాల భూమిని కొనుగోలు చేశారు. అప్పట్లో తన భార్య రేణుకమ్మ పేరుతో 30ఎకరాల రిజిస్ట్రేషన్ చేయగా మిగిలిన భూమిని తన కుటుంబ సభ్యుల పేరుతో రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. ఈ వ్యవహారంపై నిగ్గు తేల్చడానికి ఐటి శాఖ మంత్రి భార్యకు నోటీసులు జారీ చేసినట్లు సమాచారం.

**ఈ భూముల వెనక కథ కమామిషు..**

2004ప్రాంతంలో ఆస్పరి, చిన్నహోతూరు, పెద్ద హోతూరు గ్రామాల పరిధిలో సుమారు 180 ఎకరాల భూమిని ఇతిన కంపెనీ మార్కెట్ విలువలో నాలుగో వంతుకు కొనుగోలు చేసింది. ఎకరం ధర వేలలోపు ఉన్నట్లు భాదిత రైతులు చెబుతున్నారు. ఈ భూములు ఫ్యాక్టరీ నెలకొల్పడానికి కొంటున్నానని పొలం ఇచ్చిన రైతుల ప్రతి ఇంటిలో ఒకరికి ఉద్యోగం కల్పిస్తామని ఇతినా కంపెనీ చెప్పడంతో అప్పట్లో రైతులు తక్కువ ధరకు అమ్ముకున్నారు. అయితే ఇతినా చెప్పిన మాట నిలబెట్టుకోలేకపోయింది. ఆలు లేదు సూలు లేదు కోడుకుపేరు సోమలింగం అన్నట్లు భూములయితే కొనింది కానీ అక్కడ ఎలాంటి ఫ్యాక్టరీ కట్టలేదు ప్రతి ఇంటికి ఉద్యోగం ఇవ్వలేదు. రైతులకు మొహంచాటేసిన ఇతినా కంపెనీ పొలిటికల్‌గా అప్రోచ్ అయితే తన సమస్యకు పరిష్కారం దొరుకుతుంది పొలిటికల్ లీడర్ అయితేనే రైతుల నుండి భూములు స్వాధీనం చేసుకోగలడని భావించి ఇతినా కంపెనీ ఎండి మంజునాథ్ మంత్రి గుమ్మనూరు జయరాంను ఆశ్రయించారు. అక్కడే మంత్రి తన అధికారానికి పదునుపెట్టాడు.

ఎండి వైఫల్యాన్ని పసిగట్టి ఆ మేరకు ఆ రైతుల భూములను కొనుగోలు చేయడానికి రంగంలో దిగారు. కంపెనీతో ఓ రేట్ మాట్లాడుకుని రైతులకు ఒక ధర ప్రకారం 180ఎకరాల భూమిని తన కటుంబ సభ్యుల పేరుతో వైఎస్సార్సీ అధికారంలోకి వచ్చాక మంత్రి కొనుగోలు చేశారు. అన్నేసి ఎకరాలు ఏకకాలంలో కొనడంపై అప్పట్లో పెద్ద దుమారం రేగింది. ఈ భూమి కొనుగోళ్ల వ్యవహారంపై అతి తక్కువ సమయంలో అంత డబ్బు ఎలా జమ చేశారనేది ఐటికి కంటి మీద కునుకు లేకుండ చేస్తూ నోటీసులు జారీ అనే అంశం ఇప్పుడు రాష్ట్రవ్యాప్తంగా సంచలనం కలిగిస్తుంది.

**ఎండి ఫోర్జరీ సంతకాలు చేశాడని పోలీస్ కేసులు..**

ఈ భూముల అమ్మకం బాగోతం గుట్టుగా సాగిందని కంపెనీ డైరెక్టర్‌గా తన ప్రేమయం లేకుండా తన సంతకాలను అన్న మంజునాథ్ ఫోర్జరీ చేసాడని తమ్ముడు మను బెంగళూరు పోలీసులకు ఫిర్యాదుచేశాడు. అన్నదమ్ముల మధ్య విభేదాలుతలెత్తి పోలీస్‌కేసులు చేసుకోవడంతో ≫2



రోడ్డుపై బైఠాయించిన చంద్రబాబు టిడిపి శ్రేణులు

## ముందడుగుకు కృషిచేస్తే అడుగు వేయనివ్వరా?

### పోలవరం ప్రాజెక్టువద్ద చంద్రబాబును ఆపిన పోలీసులు

### రోడ్డుపైనే బైఠాయించిన మాజీ సిఎం, ప్రాజెక్టు వద్ద తీవ్ర ఉద్రిక్తత

### వైఎస్సార్సీని బంగాళాఖాతంలో కలపాలి: చంద్రబాబు

**పోలవరం, నరసాపురం - ప్రభాతవార్త :** తమ్ముళ్లూ.... పోలవరం నాకు ఏమన్నా కొత్తా... నేను ముఖ్యమంత్రిగావుండగా ప్రతి నెలా ఒకసారి వచ్చేవాడిని. అవునా..కాదా మీరే చెప్పండి అని చంద్రబాబు అన్నప్పుడు జనం పెద్ద ఎత్తున అవును అవును అంటూ హర్ష ధ్వానాలు చేసారు. అయితే పోలవరం ప్రాజెక్టు సందర్శకు మాత్రం మాజీ ముఖ్యమంత్రి తెలుగుదేశంపార్టీ జాతీయ నాయకుడు చంద్రబాబును పోలీసులు అడ్డుకున్నారు. దీంతో ప్రజలు పార్టీ శ్రేణులు పోలీసులపై తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేసారు. మాజీ ముఖ్యమంత్రిని అడ్డుకోవడం సబబుకాదని నిలదీసారు. చంద్రబాబు రెండు రోజుల పర్యటనలో అడుగడుగునా ఆటంకాలు ఎదురవ్వగా పోలవరం వచ్చేసరికి మొత్తం సీన్ మారిపోయింది. జనం పెద్ద ఎత్తున తరలిరావడంతో పోలీసులు కూడా వారిని అదుపుచేయడం సాధ్యంకాలేదు.

దీనికి తోడు పోలవరం ప్రాజెక్టు సందర్శనకు అనుమతివ్వాలని చంద్రబాబు పట్టుపట్టడంతో పరిస్థితి మరింత ఉద్రిక్తతగా మారింది. ఆయన పోలీసులతో వాగ్వివాదానికి దిగారు. తనను ఎందుకు అనుమతివ్వరో లిఖితపూర్వకంగా వ్రాసి ఇవ్వాలని డిమాండ్ చేసారు. పోలవరం విషయంలో తాను చేసిన అనేక పనులను ఈ సందర్భంగా ≫7



## గుజరాత్ తొలిదశలో 59.24% పోలింగ్

**అహ్మదాబాద్,డిసెంబరు 1:** గుజరాత్ అసెంబ్లీ ఎన్నికల్లో తొలిదశ 89 నియోజకవర్గాలకు గురువారం జరిగిన పోలింగ్‌లో సాయంత్రం ఐదు గంటలసమయానికి 59.24శాతం నమోదయింది. ఉదయం ఎనిమిది గంటలనుంచి ప్రారంభం అయిన పోలింగ్ సాయంత్రం ఐదు గంటలతో ముగిసింది. చివరి గంటలోనే పోలింగ్‌శాతం పెరిగిందని ఎన్నికల అధికారులు చెపుతున్నారు. ఐదు గంటలకుముందు వచ్చిన ఓటర్లతో గడువు ముగిసినాసరే పోలింగ్ కేంద్రాలవద్ద పోలింగ్‌కొనసాగుతోంది. మొదటి దశ ఎన్నికల్లో 788 మంది అభ్యర్థులు తమ భవిష్యత్తును పరీక్షించుకోనున్నారు. స్వల్ప సంఘటనలు మినహా పోలింగ్ 89స్థానాల్లోను ప్రశాంతంగానే జరిగింది. దక్షిణ గుజరాత్; సౌరాష్ట్ర, కచ్ ప్రాంతాల్లో మొదటిదశ పోలింగ్ ముగిసింది. పోస్టల్ బ్యాలట్లు, కొన్ని చివరి ప్రాంతాల్లో ఏర్పాటుచేసిన పోలింగ్‌కేంద్రాల సమాచారాన్నికూడా జోడించాల్సి ఉందని ఎన్నికల సంఘం ప్రకటించింది. కొన్నిచోట్ల పోలింగ్ కొద్దిసేపునిలిచిపోయింది. ఇవిఎంలు మొరాయించడంతో కొన్నిచోట్ల, కొన్నిచోట్ల వివిపాట్‌లు పనిచేయకపోవడం వల్లకూడా పోలింగ్ కొంత సేపుఆగింది. తిరిగి వాటిని కొత్త వాటితోమార్చడంతో పోలింగ్‌ను పున ≫2



# చంపేస్తున్న చలి

### దట్టమైన పొగమంచు.. ముంచంగిపుట్టులో 7 డిగ్రీల కనిష్ట ఉష్ణోగ్రత నమోదు

**ముంచంగిపుట్టు, డిసెంబరు 1, ప్రభాతవార్త :** ఆంధ్రా-ఒడిశా సరిహద్దు ప్రాంతంలో చలి పులి తన ప్రతాపాన్ని చూపుతుంది. గడిచిన కొద్దిరోజులు అంతంత మాత్రంగా ఉన్న చలి గురువారం తన ప్రతాపాన్ని చూపింది. దీంతో సరిహద్దు ప్రాంతాల గిరిజనులు గజగజ వణికిపోతున్నారు. ముంచంగిపుట్టు మండలంలో రోజురోజుకూ చలి తీవ్రత పెరిగి ఉష్ణోగ్రతలు కనిష్టస్థాయికి పడిపోతున్నాయి. దీంతో గిరిజనులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పొలం పనులు, ఇతర పనులు ≫2

# 7న 'జయహో బిసి' మహాసభ

## రాష్ట్రవ్యాప్తంగా 84వేల మంది కీలక బిసి నేతలకు ఆహ్వానం

## ముఖ్యఅతిథిగా సిఎం వైఎస్ జగన్

## పార్టీ పార్లమెంటరీ నేత ఎంపి విజయసాయిరెడ్డి



**అమరావతి, డిసెంబర్ 1, ప్రభాతవార్త ప్రతినిధి:** వైఎస్సార్సీ ఆధ్వర్యంలో డిసెంబరు 8న చేపట్టాలనకున్న బిసిల ఆత్మీయ సదస్సును ఒక రోజు ముందుగానే నిర్వహించాలని నిర్ణయం తీసుకున్నామని పార్టీ పార్లమెంటరీ నేత , ఎంపి విజయసాయిరెడ్డి తెలిపారు. గురువారం విజయవాడలో ఇందిరాగాంధీ స్టేడియంలో ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం జరిగిన సమావేశంలో జయహో బిసి మహా సభ పోస్టర్‌ను విడుదల చేశారు. ఈసందర్భంగా బిసినేతలు పెద్దఎత్తున పాల్గొన్నారు. ఎంపి విజయసాయిరెడ్డి 7వ తేదీ ఉదయం 8 గంటలకు మొదలయ్యే ఈ సమావేశం సాయంత్రం వరకు కొనసాగుతుందన్నారు. మధ్యాహ్నం 12 గంటలకు సిఎం జగన్‌మోహన్‌రెడ్డి కీలక ప్రసంగం చేయనున్నారని తెలిపారు. రాబోయే రోజుల్లో జోనల్ వారీగా బిసి సమావేశాలు నిర్వహించనున్నట్టు తెలిపారు.

**బిసి కులాలకు అత్యున్నత ప్రాధాన్యం ఇచ్చిన ఏకైక సిఎం జగన్: జంగా కృష్ణమూర్తి**

డిక్లరేషన్‌లో పొందుపరిచిన అంశాలతోపాటు చెప్పని కొత్త అంశాలను కూడ చేర్చి సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్నారని ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తి అన్నారు. ఎన్నికల ముందే బిసి డిక్లరేషన్‌ను ప్రకటించారన్నారు. అధికారంలోకి వచ్చాక బిసి డిక్లరేషన్‌లో చెప్పిన ప్రతిఅంశాన్ని ఈ ప్రభుత్వం అమలు చేయటం జరిగిందన్నారు.

**బిసిలను వెన్నుముక కులాలుగా వర్ణించిన గొప్పనేత జగన్: మంత్రి 'చెల్లుబోయిన'**

గ్రామస్థాయంలో సర్పంచ్‌నుంచి ఎంపిటిసిలు, జడ్పీటిసిలు, కార్పొరేషన్ల ఛైర్మన్లు, మెంబర్లు, ఆలయ కమిటీల ఛైర్మన్లు, డైరెక్టర్లు, బిసి కార్పొరేషన్లు, డైరెక్టర్లు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల, పార్లమెంట్ సభ్యులవరకు అందరూ ఈ సమ్మేళనానికి హాజరవుతారని మంత్రి చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ అన్నారు. బిసిలనువెన్నుముక కులాలుగా వర్ణించిన గొప్పనాయకుడు సిఎం జగన్ అనిఅన్నారు. ఈ సమా వేశంలో మంత్రులు బొత్స సత్యనారాయణ, బూడి ముత్యాలనాయుడు, జోగి రమేష్, రాజ్యసభ సభ్యుడు మోపిదేవి వెంకటరమణ, మార్గాని భరత్ తదితరులు హాజరయ్యారు.

# ప్లాస్టిక్ వినియోగంపై భారీ జరిమానాలు

### ఉత్పత్తుల దిగుమతి, తయారీపై తొలి తప్పకు రూ.50వేలు, రెండో సారి చేస్తే రూ.లక్ష జరిమానా

**విజయవాడ,డిసెంబరు1, ప్రభాతవార్తప్రతినిధి:** ప్లాస్టిక్ వ్యర్థాల నిర్వహణకు సంబంధించిన నిబంధనల్లో ఎపి ప్రభుత్వం కీలక చర్యలు తీసుకొచ్చింది.ఇందుకు సంబంధించి ఒక పర్యాయం వినియోగించి పడవేసే(సింగిల్ యూజ్) ప్లాస్టిక్ ఉత్పత్తులపై భారీగా జరిమానాలు విధించేందుకు ప్రభుత్వం కార్యరంగం సిద్ధం చేసింది. సుప్రీంకోర్టు మార్గదర్శకాలకు అనుగుణంగా జరిమానాలువేసేందుకు ప్రభుత్వం ఉత్తర్వులు ≫2

## ఉజ్జయినిలో రాహుల్ జోడో యాత్ర 5లో



గురువారం సిఎం జగన్‌ను కలుసుకున్న ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కెఎస్ జవహర్‌రెడ్డి

# సిఎంను కలుసుకున్న కొత్త సిఎస్

**విజయవాడ,డిసెంబరు1,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలను చేపట్టిన డాక్టర్ కెఎస్ జవహర్‌రెడ్డి ఆ హోదాలో తొలిసారిగా సిఎం జగన్‌ను కలుసుకున్నారు. గురువారం ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి కార్యాలయంలో ఆయనను కలుసుకున్న సిఎస్ జవహర్‌రెడ్డి మర్యాదపూర్వకంగా పుష్పగుచ్ఛాన్ని సిఎంకు అందించారు. తనకు అప్పగించిన బాధ్యతను సక్రమంగా నిర్వహిస్తానని సిఎం జగన్‌కు ప్రభుత్వప్రధాన కార్యదర్శి జవహర్‌రెడ్డి తెలిపారు. ప్రభుత్వం చేపట్టిన సంక్షేమాభివృద్ధి కార్యక్రమాలను నిరంతరం పర్యవేక్షిస్తూ ప్రభుత్వాన్ని అన్ని విధాలుగా ప్రగతిపథంలో నడిపిస్తానని తెలిపారు. ఏపీ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా జవహర్‌రెడ్డి బుధవారం బాధ్యతలు స్వీకరించారు. సమీర్‌శర్మ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నిన్నటి వరకు పనిచేసారు. ఆయన పదవి విరమణ చేయడంతో ఆయనను ప్రభుత్వసేవలకు వినియోగించుకునే ఉద్దేశంతో రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి చైర్మన్‌గా, ఛీఫ్ ఎగ్జిక్యూటివ్ టూ ఛీఫ్ మినిస్టర్‌గా నియమించారు. అప్పటి వరకు సీఎం జగన్‌కు ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా ఉన్న జవహర్‌రెడ్డిని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా నియమించారు. ఆయన స్థానంలో వ్యవసాయ, పశుసంవర్ధకశాఖల ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా ఉన్న పూనం మాలకొండయ్యకు సీఎంవో ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా ఏపీ ప్రభుత్వం నియమించింది. నూతన పదవి బాధ్యతలను స్వీకరించిన డాక్టర్ సమీర్‌శర్మ, పూనం మాలకొండయ్యలు గురువారం సీఎం జగన్‌ను మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు. తమను కీలక పదవుల్లో నియమించినందుకు సీఎం జగన్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

# భారీ జరిమానాలు

≫ జారీ చేసింది. అటవీ పర్యావరణశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి నీరబ్‌కుమార్ ప్రసాద్ పేరిట ఈ ఉత్తర్వులు జారీ అయ్యాయి. పాలిథిన్ క్యారీ బ్యాగుల ఉత్పత్తి, విక్రయాలు, ఈ కామర్స్ కంపెనీలపైనా దృష్టి పెట్టాలని ఏపీ కాలుష్య నియంత్రణ మండలికి ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. నిషేధించిన ప్లాస్టిక్ ఉత్పత్తులను దిగుమతి తయారీపై తొలిసారిగా తప్పు పడితే రూ.50వేలు, రెండో సారి రూ.లక్ష జరిమానా విధించాలని ఆదేశించింది. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ఉత్పత్తులను నిల్వ చేసినా, పంపిణీ చేసినా డిస్ట్రిబ్యూటర్ స్థాయిలో రూ.25వేల నుంచి రూ.50వేల వరకు జరిమానా విధిస్తారు. దీంతో పాటు సీజ్ చేసిన ఉత్పత్తులపై కేజీకి రూ.10 చొప్పున జరిమానా వేయనున్నారు. వీధి వ్యాపారులు ప్లాస్టిక్ క్యారీ బ్యాగ్‌లను వినియోగిస్తే రూ.2500 నుంచి రూ.5వేల వరకు జరిమానా విధించాలని ప్రభుత్వం ఆదేశాల్లో స్పష్టంచేసింది. దుకాణాలు, సంస్థలు, మాల్స్ తదితర ప్రదేశాల్లో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ఉత్పత్తులను విక్రయిస్తే రూ.20వేల నుంచి రూ.40వేలు వరకు జరిమానా విధించనున్నారు.

# వైద్యం మరింత 'సాంకేతికం'

≫ లన్నారు. ఆరోగ్యశ్రీలో వైద్య చికిత్సలు మే 2019 ఆరోగ్యశ్రీ కింద వైద్యచికిత్స సంఖ్య 1059గా ఉండి. జనవరి 2020లో 2059కి పెంచుతూ సీఎం జగన్ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. వైద్యం ఖర్చు రూ.1000లకు మించితే ఆ బిల్లులను ఆరోగ్యశ్రీ పరిధిలో చెల్లింపుకు నిర్ణయించారు. జులై2020లో 2200లకు పెంచుతూ నిర్ణయం తీసుకున్నారు. ఈ సందర్భంగా 54 క్యాన్సర్ చికిత్స ప్రొసీజర్లను చేర్చారు. నవంబర్ 2020లో 2436కి వైద్యసేవలు పెంచారు. బోన్ మ్యారోతో పాటు 235 ప్రొసీజర్లు చేర్చారు. మే-జూన్ 2021లో 2446కు ఆరోగ్యశ్రీ చికిత్సలకు పెంచారు. వీటిల్లో 10 కోవిడ్ ప్రొసీజర్లు చేర్చారు. 2022లో 3255కు పెంచుతూ సీఎం జగన్ నిర్ణయం తీసుకున్నారు. తాజాగా 809 వైద్యసేవలను అదనంగాలలో తీసుకుని వచ్చారు. కొత్త ప్రొసీజరులతో కలిపి 3,255 ఆరోగ్యశ్రీ వైద్యసేవలు వెంటనే అందుబాటులోకి వస్తాయన్నారు. ఆరోగ్యశ్రీ సేవలు అందిస్తున్న ఆసుపత్రుల ఆవరణలో అక్కడ అందే ఆరోగ్యశ్రీ వైద్య సేవల వివరాలను అందరికి కనిపించేలా ఏర్పాట్లు చేయాలని చెప్పారు. ఇవే బోర్డుల ఆ ఆసుపత్రి పరిధిలోని సచివాలయంలో కూడా కనిపించేలా ఏర్పాట్లు చేయాలన్నారు. అన్ని ప్రభుత్వ ఆసుపత్రులను ఆరోగ్యశ్రీ పరిధిలోకి తీసుకొచ్చేందుకు కావాల్సిన ఏర్పాట్లు చేయాలని చెప్పారు. సహజ కాన్పులను తమ ప్రభుత్వం ప్రోత్సహిస్తోందని, కాన్పులకు కూడా ఆరోగ్యశ్రీ వర్తిస్తోంది. కాబట్టి ప్రభుత్వ వైద్యశాలలు ఇవి ఎంతగానో దోహదం అవుతుందని తెలిపారు. కొత్తగా 809 వైద్యచికిత్సలను ఆరోగ్యశ్రీలో చేర్చామన్నారు. ఆరోగ్యశ్రీ నెట్‌వర్క్ ఆస్పత్రుల్లో ఎటువంటి బకాయిలు లేకుండా చూస్తున్నామన్నారు. ఎంపానెల్ ఆస్పత్రుల్లో ప్రభుత్వం పట్ల నమ్మకం, విశ్వాసం కలిగించడానికి మెరుగైన వైద్య సేవలను అందిస్తున్నారు. ఆరోగ్యశ్రీ కింద చికిత్స పొందిన రికవరీ పీరియడ్ లోపే మళ్లీ అనారోగ్య సమస్య వస్తే ఆ రోగికి ఆరోగ్యశ్రీ కిందే మళ్లీ వైద్యం అందాలని చెప్పారు. సిబ్బంది మొత్తం చిత్తశుద్ధితో పనిచేస్తేనే ప్రభుత్వ ఆశయాలు నెరవేరతాయని పేర్కొన్నారు.

ప్రభుత్వ ఆస్పత్రుల్లో జీఎంపీ, డబ్ల్యూహెచ్ఓ ప్రమాణాలున్న మందులు ఇస్తున్నామన్నారు. భారీ మార్పులను తెచ్చాం, దానికి అనుగుణంగా లక్ష్యాలు పెట్టుకున్నామన్నారు. అందుకే విద్య, వైద్య సహా కీలకరంగాలను అత్యంత సీరియస్‌గా తీసుకుంటున్నామన్నారు. అనుభవం, సమర్థత ఉన్న అధికారులకు ఆయా శాఖలను అప్పగించామన్నారు. ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్ పైలెట్‌ప్రాజెక్టు అమలు చేస్తున్నామన్నారు. వచ్చే ఉగాది నాటికి రాష్ట్రమంతటా విస్తరిస్తామన్నారు. విలేజ్ క్లినిక్‌లో మందులకు కొరత లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. కొత్తగా ఏర్పాటు చేస్తున్న 16 వైద్యకళాశాలలకూ 8 కళాశాలలు భూసేకరణ పూర్తయిందని అధికారులు సీఎం జగన్‌కు ఈసమావేశంలో వివరించారు. రాష్ట్రంలో విలేజ్ క్లినిక్కులన్ని నిర్మాణం పూర్తి చేసుకుని అందుబాటులోకి రావాలన్నారు. ఆరోగ్యశ్రీ పథకం కోసం దరఖాస్తు చేసుకున్న ఆసుపత్రులకు అనుమతులు ఇచ్చే విషయంలో చాలా జాగ్రత్తగా వుండాలని సూచించారు. ఆరోగ్యశ్రీ సేవలకు చెల్లింపులు సక్రమంగా జరుగుతున్నాయా లేదో చూసే ఆడిట్ కూడా ఎప్పటికప్పుడు జరగాలని చెప్పారు. ఆరోగ్యశ్రీ పథకంలో ఇబ్బందులు ఎదురయితే ప్రభుత్వం దృష్టికి రోగులు తీసుకొచ్చేలా మనం టోల్ ఫ్రీ నంబరును అందుబాటులోకి తీసుకొచ్చామని, ఈ వ్యవస్థ సమర్థవంతంగా పనిచేయాల్సిన అవసరం ఉందని తెలిపారు. జగనన్న మాతో ఉన్నాడు, ఆరోగ్యశ్రీ, ఆరోగ్య ఆసరాలో సాయం అందుతుందనే నమ్మకం ప్రజల్లో ఏర్పడిందన్నారు.

తొమ్మిది రకాల దీర్ఘకాల వ్యాధులతో బాధపడే వారికి నెలకు రూ.మూడు నుంచి రూ.10వేలు ఆర్థిక చేయూతను అందిస్తున్నట్లు తెలిపారు. క్యాన్సర్ వ్యాధిని పూర్తి స్థాయిలో నియంత్రించే దిశలో రాష్ట్రంలో వైద్యసేవలను విస్తరిస్తున్నామని ఏపీ సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి తెలిపారు. భారత్‌సహా ప్రపంచవ్యాప్తంగా పెరుగుతున్న క్యాన్సర్ మరణాలను దృష్టిలో ఉంచుకుని రాష్ట్ర ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుందన్నారు. మన రాష్ట్రంలోను క్యాన్సర్ మరణాలు అధికంగా వున్నాయన్నారు. ఒక్క 2020లోనే 34వేలమంది క్యాన్సర్ మరణాలు సంభవించాయన్నారు. అధికారుల నివేదికను అనుసరించి ప్రాథమిక దశలో ఈ వ్యాధిని గుర్తించనందువలనే మరణాలు జరుగుతున్నాయన్నారు. విలేజ్ క్లినిక్ నుంచి క్యాన్సర్‌ను గుర్తించే చర్యలు చేపడతామన్నారు.

విశాఖ, తిరుపతి, గుంటూరులో క్యాన్సర్ నివారణపై సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్స్ పెట్టాలన్నారు. రాష్ట్రంలో ప్రతి ఒక్కరు ఆరోగ్యంగా ఉండాలని తమ ప్రభుత్వ లక్ష్యమని ఆంధ్రప్రదేశ్ సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి పునరుద్ఘాటించారు. అందులో భాగంగానే దేశంలోనే ఎక్కడా లేని రీతిలో వైద్యఆరోగ్యంలో విప్లవాత్మక మార్పులను తీసుకుని వచ్చామన్నాం. ఈ సమీక్షా సమావేశానికి వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడుదల రజనీ, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ జవహర్‌రెడ్డి, ఆరోగ్యశాఖ ముఖ్యకార్యదర్శి ఎంటీ కృష్ణబాబు, ఆరోగ్యకుటుంబ సంక్షేమశాఖ సంచాలకులు జె.నివాస్, ఏపీ వైద్యవిధాన పరిషత్ కమిషనర్ డాక్టర్ వి.వినోద్‌కుమార్, ఏపీఎంఎస్ఐడీసీ అండ్ ఎండీ డి.మురళీధర్‌రెడ్డి, ఆరోగ్యశ్రీ సీఈవో ఎంఎన్ హరీంద్ర ప్రసాద్, వైద్యఆరోగ్య శాఖ డీజీ డ్రగ్స్ రవిశంకర్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.




ప్రపంచ ఎయిడ్స్‌డే సందర్భంగా జరిగిన కార్యక్రమంలో కేంద్ర కుటుంబ సంక్షేమ కార్యదర్శి గోపాలకృష్ణన్ తదితరులు

# రహదారి

≫ టెండర్లు పిలిచారు. ఇప్పటికి 3 సార్లు టెండరు గడువును పొడిగించారు. తాజాగా కూడ ఈనెల 28 నాటికి చివరి గడువుగా నిర్ణయించారు. మొదటి ప్యాకేజీ 1200 కోట్ల వ్యయంతో టెండర్లు పిలిచారు. తాజాగా కేంద్ర మంత్రి ప్రకటనను పరిశీలిస్తే అంచనా వ్యయం 532 కోట్లు పెరిగినట్లు తెలుస్తోంది. మొదటి ప్యాకేజీలోనే చెయ్యేరునదిపై భారీ వంతెనను సుమారు కిలోమీటరు దూరం నిర్మించనున్నారు. అలాగే సిద్ధవటం మండలంలో ఓ ప్లైఓవర్‌ను కూడ నిర్మించనున్నారు. మొదటి ప్యాకేజీ 532 కోట్లు పెరిగిన నేపథ్యంలో రెండో ప్యాకేజీ 57.7 కిలోమీటర్ల దూరం మరింత పెరుగుతుందో వేచి చూడాల్సి ఉంది. ఈ గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ హైవే నిర్మాణంతో ప్రస్తుతం ఆయా మండలాల మీదుగా జరుగుతున్న రహదారి దాదాపు 80 శాతం శేషాచల అటవీ ప్రాంతంలోనే వెళ్లనుంది. దీనివల్ల ప్రధాన ట్రాఫిక్ గ్రీన్‌ఫీల్డ్ హైవేమీదుగా సాగనుంది. సాధారణ ట్రాఫిక్ ప్రస్తుతం ఉన్న రోడ్డుమీదుగా జరగనుంది.

# ఆ 180 ఎకరాలెక్కడివి?

≫మంత్రి కుటుంబ సభ్యులు సైతం ఎండి మంజునాథ్‌పై ఆస్పరి పోలీస్‌స్టేషన్‌లో అప్పట్లో కంప్లైంట్ ఇచ్చారు. ఎండిపై తమ్ముడు పెట్టిన ఫోర్జరీ సంతకాల కేసు మంత్రి కుటుంబీకులు పెట్టిన చీటింగ్ కేసు రెండు నడుస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఐటి నోటీసుల వ్యవహారం రచ్చరచ్చగా మారింది. అదేమోగాని మొదటి నుండి మంత్రి జయరాంపై ఆరోపణలు దుమారం రేపుతున్నాయి. గతంలో కొడుకుపై బెంజ్‌కారు భాగోతం తమ్ముళ్లమూలంగా గతంలో పేకాట వ్యవహారం రాష్ట్రనలుమూలల మారుమోగిన సంగతి విధితమే. ఇతినా కంపెనీ ఎండి డైరెక్టర్ ఇద్దరు కూడా అన్నదమ్ములు కావడం, వీరి సొంత గ్రామం కూడా ఆలూరు నియోజకవర్గం చిన్నహోతూరు కావడం గమనార్హం.

# చంపేస్తున్న చలి

≫ చేసుకునేందుకు ఉదయం, సాయంత్రం బయటకు వచ్చేందుకు సహసించలేకపోతున్నారు. ముంచంగిపుట్టులో గురువారం ఉదయం 7 డిగ్రీల కనిష్ట ఉష్ణోగ్రత నమోదు అయింది. మంచు దట్టంగా కురుస్తుండటంతో రోజువారీ పనులకు వెళ్లే కూలీలు, ఉద్యోగులు, ఉపాధ్యాయులు, వ్యాపారులు, బడికి వెళ్లే చిన్నారులు నానా ఇబ్బందులు పడుతున్నారు. సాయంత్రం నాలుగు గంటల నుంచే చలిపులి తన ప్రతాపాన్ని చూపిస్తుంది.

## వారం - వర్జ్యం

2-12-2022 శుక్రవారం

శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం,
మార్గశిర మాసం, శుక్ల పక్షం, కార్తి అనూరాధ
నవమి ఉ.09-30; పూర్వాభాద్ర ఉ.09-29
వర్జ్యం సా.06-46 ల 08-18
రా.కా.ఉ.10-30-12.00
యమగండం మ.3-00 ల 4-30 వ
దుర్ముహూర్తం ఉ.8-24 ల 9-12 వ
మ.12-24 ల 1-12 వ

## SINGAM KUIL VIOLET THURSDAY
DrawDate on:01/12/22

DAY - SINGAM SERIES Dr No:163
1st Prize Rs.100000/- 432573
2nd Prize Rs.7000/- 33545
3rd Prize Rs.3500/-
04506 13770 13968 14782 52058
62800 68406 89609 93717 99462
4th Prize Rs.200/-
0785 1139 2698 3420 3560 4612 5781
6212 6449 9022
5th Prize Rs.100/-
0186 0660 4462 4853 5023 6035 6107
6229 6448 8880
6th Prize Rs.50/-
0068 2393 3882 6130 6998 8155 9397
0264 2411 3919 6155 7029 8183 9437
0288 2866 3940 6236 7037 8311 9443
0464 2867 4058 6265 7191 8498 9673
0690 2878 4384 6301 7277 8559 9717
0966 2939 4458 6347 7595 8564 9785
1065 3036 4489 6381 7626 8580 9831
1166 3075 5004 6526 7684 8588 9877
1439 3190 5140 6538 7768 8646 9989
1802 3229 5161 6600 7862 8671 9993
1950 3247 5490 6646 7981 8903
2110 3345 5506 6674 8003 8946
2119 3431 5706 6754 8115 9010
2198 3505 5876 6819 8118 9135
2293 3679 5934 6841 8140 9137

DAY - KUIL SERIES Dr No:163
1st Prize Rs.100000/- 746184
2nd Prize Rs.7000/- 53352
3rd Prize Rs.3500/-
08764 45244 54185 54965 59854
67845 72082 87146 94047 99563
4th Prize Rs.200/-
1612 1726 4827 5227 5229 5463 6100
6585 7220 8725
5th Prize Rs.100/-
0052 0283 0373 2154 2928 4030 7694
8914 9798 9932
6th Prize Rs.50/-
0076 1421 3304 4835 5731 7303 9176
0130 1466 3389 4870 5822 7487 9271
0137 1719 3449 4878 5849 7524 9334
0234 1782 3878 5046 5936 7530 9448
0288 2004 3956 5074 5940 7574 9472
0344 2117 4031 5189 5951 7629 9475
0526 2471 4044 5192 6125 7645 9485
0604 2547 4162 5279 6312 7870 9627
0611 2627 4205 5286 6361 8209 9674
0836 2675 4335 5293 6486 8256 9840
1018 2804 4359 5367 6677 8267
1104 2863 4451 5416 6758 8405
1235 2922 4626 5422 6812 8686
1241 3047 4692 5498 7033 8951
1357 3079 4784 5700 7073 9086

## ROSA DEER PLATINUM THURSDAY
DrawDate on:01/12/22

DAY - ROSA SERIES Dr No:163
1st Prize Rs.100000/- 998461
2nd Prize Rs.7000/- 92258
3rd Prize Rs.3500/-
03304 03634 17529 31410 41887
48085 69870 83522 88861 92377
4th Prize Rs.200/-
4029 4915 5890 6115 6435 6529 6757
6761 9778 9822
5th Prize Rs.100/-
1472 3345 4206 4506 6096 7238 7360
7565 9568 9751
6th Prize Rs.50/-
0145 1708 3390 4720 5988 7419 8742
0196 1754 3397 4853 6104 7432 8936
0202 2004 3445 4905 6192 7454 8997
0224 2138 3619 4961 6242 7519 9182
0665 2162 3762 5099 6347 7534 9291
0734 2539 3770 5200 6402 7578 9430
0746 2637 3854 5202 6457 7612 9474
0938 2976 4055 5236 6622 7930 9678
0959 2994 4068 5265 6747 7944 9802
1167 3034 4130 5269 6775 8067 9996
1171 3039 4156 5293 6906 8192
1224 3097 4249 5547 7045 8208
1345 3130 4622 5584 7089 8351
1359 3183 4629 5761 7213 8540
1562 3341 4695 5936 7222 8560

DAY - DEER SERIES Dr No:163
1st Prize Rs.100000/- 292958
2nd Prize Rs.7000/- 42636
3rd Prize Rs.3500/-
00405 25438 34219 38729 39507
73047 76505 83167 90509 98650
4th Prize Rs.200/-
0236 0879 4600 5903 6298 6879 8639
8790 9319 9779
5th Prize Rs.100/-
0804 0813 1373 4531 5655 5938 6036
7061 7781 9933
6th Prize Rs.50/-
0004 1508 2906 4080 5210 6673 8409
0196 1543 2986 4164 5273 6765 8598
0238 1553 3060 4269 5335 6910 8634
0256 1624 3246 4307 5496 7096 8842
0285 1627 3309 4329 5552 7306 9047
0304 1650 3312 4348 5605 7389 9186
0430 1770 3344 4358 5707 7469 9267
0434 1923 3402 4541 6068 7488 9324
0817 2023 3588 4555 6083 7650 9572
0902 2141 3654 4620 6102 7779 9966
1012 2225 3756 4665 6182 7823
1019 2457 3782 4721 6209 8176
1287 2500 3802 4788 6226 8196
1289 2550 3918 4989 6296 8201
1507 2672 4057 5196 6559 8336

## THANGAM VAIRAM GAME THURSDAY
DrawDate on:01/12/22

DAY - THANGAM SERIES Dr No:163
1st Prize Rs.100000/- 618429
2nd Prize Rs.7000/- 25501
3rd Prize Rs.3500/-
01827 08092 18984 24838 26039
45833 66504 70873 95009 96542
4th Prize Rs.200/-
0656 1822 3545 4810 5312 5547 5946
6420 7644 9933
5th Prize Rs.100/-
0098 2759 3036 3480 4143 5980 6457
7081 7411 8578
6th Prize Rs.50/-
0017 1403 3423 4401 6205 7820 9175
0019 1517 3454 4529 6223 7840 9238
0027 2065 3473 4609 6345 7909 9346
0573 2079 3583 4614 6412 7944 9367
0801 2121 3711 5205 6662 8122 9371
0833 2148 3780 5282 6785 8242 9615
0869 2223 3806 5288 6801 8393 9700
0890 2557 3807 5346 7038 8544 9750
0956 2581 3887 5511 7265 8555 9824
0978 2613 3919 5525 7363 8738 9973
1007 2752 3948 5542 7526 8743
1016 2762 3957 5754 7629 8884
1086 2881 4021 6030 7646 9005
1231 3198 4134 6137 7682 9054
1389 3415 4228 6139 7710 9158

DAY - VAIRAM SERIES Dr No:22
1st Prize Rs.50000/- 153247
2nd Prize Rs.7000/- 86599
3rd Prize Rs.3500/-
04075 11592 27472 47322 59609
63080 68623 96577 97151 99886
4th Prize Rs.200/-
0953 2251 2457 2547 3355 5336 5696
6044 6888 9391
5th Prize Rs.100/-
0253 2669 2836 3145 3658 6023 6482
7804 9551 9811
6th Prize Rs.50/-
0039 1224 2462 3859 5276 6843 9440
0152 1528 2508 3918 5387 6885 9534
0283 1571 2689 4243 5426 7155 9583
0361 1681 2789 4356 5436 7263 9636
0369 1824 2814 4612 5532 7553 9647
0472 1902 2864 4757 5556 7561 9705
0497 1932 2871 4781 5647 7688 9782
0512 1996 3025 4815 6027 7727 9785
0564 2060 3103 4895 6046 7809 9885
0577 2064 3237 4927 6098 7891 9903
0789 2117 3376 4959 6173 8132
0830 2123 3475 4963 6389 8698
0989 2296 3550 5003 6394 8786
1063 2350 3742 5047 6623 9088
1192 2362 3794 5167 6810 9339

## NALLANERAM MANI GAME THURSDAY
DrawDate on:01/12/22

DAY - NALLANERAM SERIES Dr No:163
1st Prize Rs.50000/- 562819
2nd Prize Rs.7000/- 58264
3rd Prize Rs.3500/-
03330 03412 08797 27340 34942
45425 53486 68043 71157 85327
4th Prize Rs.200/-
0500 1459 4926 5538 6858 7138 7838
8113 8603 9118
5th Prize Rs.100/-
0861 1611 3736 3944 3948 4650 7716
8827 9438 9529
6th Prize Rs.50/-
0037 1641 2968 4709 6190 7864 8858
0100 1656 3273 4959 6272 7899 9041
0184 1910 3354 4984 6331 7929 9100
0242 2096 3426 5144 6395 8025 9145
0283 2145 3509 5186 6659 8196 9182
0325 2154 3551 5194 6708 8209 9287
0398 2241 3747 5397 6763 8255 9396
0463 2254 3918 5444 7080 8386 9627
0891 2315 4046 5448 7512 8395 9924
0916 2446 4082 5458 7594 8513 9969
1371 2472 4124 5610 7695 8546
1409 2516 4392 5625 7702 8697
1452 2870 4471 5720 7757 8715
1519 2898 4576 5926 7759 8805
1572 2940 4691 6055 7775 8824

DAY - MANI SERIES Dr No:22
1st Prize Rs.50000/- 723997
2nd Prize Rs.7000/- 59132
3rd Prize Rs.3500/-
06334 09679 31131 33261 42168
42965 52787 57200 73056 79230
4th Prize Rs.200/-
0123 3182 3209 3851 4043 4151 4845
6155 6682 7756
5th Prize Rs.100/-
0207 1086 2240 2267 2972 3648 6150
7211 8114 8302
6th Prize Rs.50/-
0248 1812 2831 4282 5811 6830 8667
0402 1876 2832 4395 5960 6921 8714
0547 2023 3254 4402 6010 7079 8863
0633 2095 3328 4453 6048 7220 8896
0684 2151 3331 4634 6057 7786 8923
0962 2241 3386 4684 6072 7913 8957
0971 2442 3459 4751 6135 7927 8973
1222 2501 3582 4841 6172 7933 9062
1232 2519 3610 4937 6358 7969 9307
1333 2533 3708 5060 6461 8220 9950
1557 2562 3844 5071 6529 8325
1606 2637 3885 5331 6532 8369
1746 2788 3924 5594 6552 8436
1747 2795 4004 5741 6556 8488
1775 2819 4170 5807 6818 8545

## KUMARAN VISHNU FIRE THURSDAY
DrawDate on:01/12/22

DAY - KUMARAN SERIES Dr No:163
1st Prize Rs.50000/- 928724
2nd Prize Rs.7000/- 25782
3rd Prize Rs.3500/-
05886 14398 17220 40181 46615
49820 53131 72031 74005 89004
4th Prize Rs.200/-
0187 1273 2583 3489 4025 5454 6229
7065 8710 9997
5th Prize Rs.100/-
0323 1055 1840 4041 6677 7677 8223
8249 9228 9493
6th Prize Rs.50/-
0117 1649 3975 5425 6823 7974 9289
0194 1931 4014 5485 6857 8003 9508
0217 2081 4044 5513 6953 8046 9616
0362 2215 4182 5530 7015 8092 9708
0464 2371 4219 5739 7063 8179 9717
0507 2378 4257 5920 7064 8194 9836
0898 2617 4380 5946 7254 8390 9841
0906 2805 4389 6103 7312 8578 9890
1005 2978 5009 6134 7404 8800 9935
1093 3186 5075 6183 7462 8818 9995
1108 3278 5159 6332 7557 8909
1181 3287 5160 6334 7590 8921
1266 3610 5169 6384 7689 9006
1576 3616 5180 6735 7693 9050
1647 3637 5272 6766 7856 9096

DAY - VISHNU SERIES Dr No:163
1st Prize Rs.50000/- 236658
2nd Prize Rs.7000/- 52830
3rd Prize Rs.3500/-
05261 10153 13607 16447 25229
25687 33632 43120 53862 75293
4th Prize Rs.200/-
1534 1598 3759 3776 3837 4199 5415
6637 8607 8668
5th Prize Rs.100/-
1533 2848 3878 6701 7088 7187 7699
8170 8248 9780
6th Prize Rs.50/-
0103 1371 2619 4556 5889 7156 8973
0119 1623 2705 4645 5949 7254 8996
0191 1725 3022 4695 5950 7387 9009
0346 1845 3033 4752 6104 7475 9074
0641 1905 3124 4910 6238 7569 9094
0645 1997 3274 5039 6284 7580 9111
0743 2034 3400 5114 6345 7855 9126
0818 2148 3406 5119 6494 7967 9282
0890 2185 3465 5159 6512 8047 9396
0988 2260 3505 5301 6762 8124 9984
1015 2274 3640 5445 6787 8154
1114 2372 3876 5529 6819 8345
1280 2382 4376 5538 6835 8571
1304 2460 4419 5642 6929 8888
1356 2476 4482 5860 7089 8930

## SWARNALAXMI LION SILVER THURSDAY
DrawDate on:01/12/22

SWARNALAXMI SERIES Dr No:163
1st Prize Rs.50000/- 237937
2nd Prize Rs.7000/- 48703
3rd Prize Rs.3500/-
15730 26236 26932 37134 48317
59460 61612 72525 83417 94327
4th Prize Rs.200/-
1754 2281 3685 4371 4452 6967 7521
9087 9268 9650
5th Prize Rs.100/-
0436 0512 2243 2554 3387 3599 5928
7823 8629 9915
6th Prize Rs.50/-
0008 1472 2918 5116 6258 7613 9051
0028 1518 2933 5192 6284 7645 9084
0188 1587 3254 5200 6295 7665 9103
0200 1597 3317 5258 6334 7687 9182
0206 1601 3322 5305 6335 7990 9325
0296 1695 3380 5412 6355 7997 9444
0396 1753 3969 5462 6506 8025 9489
0573 1959 4291 5527 6674 8065 9824
0583 2071 4502 5683 6773 8115 9964
0761 2079 4524 5802 6966 8136 9982
0785 2393 4719 5917 6986 8462
0868 2427 4793 6031 6996 8734
1000 2498 4846 6129 7049 8770
1211 2526 4922 6185 7067 8921
1231 2862 5031 6193 7300 8964

DAY - LION SERIES Dr No:22
1st Prize Rs.50000/- 558974
2nd Prize Rs.7000/- 69231
3rd Prize Rs.3500/-
14245 14780 25297 36769 47619
58411 69900 71912 82456 93186
4th Prize Rs.200/-
2307 2548 3535 6743 6796 6836 7616
8427 9526 9627
5th Prize Rs.100/-
0661 1394 2385 3066 4162 6837 7221
8495 8986 9136
6th Prize Rs.50/-
0128 1385 3118 4114 5140 6213 9004
0140 1411 3134 4147 5273 6230 9068
0149 1441 3158 4171 5337 6366 9120
0389 1446 3178 4302 5434 6568 9168
0400 1679 3393 4345 5477 6925 9236
0471 1698 3408 4405 5609 6996 9261
0524 1871 3501 4423 5620 7256 9299
0541 2060 3553 4569 5662 7366 9415
0574 2151 3672 4633 5806 7432 9655
0666 2247 3683 4839 5887 7687 9868
0768 2319 3806 4840 5900 8047
0870 2501 3859 4865 6052 8075
0948 2846 3969 4886 6141 8421
0971 3096 3998 5061 6182 8484
1044 3103 4095 5062 6194 8729

## ఒడిశా రోడ్డు ప్రమాదంలో

# విశాఖ వాసుల మృతి

### ఆగివున్న లారీని ఢీకొట్టిన కారు, అక్కడికక్కడే నలుగురు మృతి

**విశాఖ క్రైమ్, ప్రభాతవార్త:** ఒడిశా రాష్ట్రం ఖుర్దా రోడ్డు జాతీయ రహదారిపై ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. ఆగివున్న లారీని వెనుక నుంచి కారు ఢీకొన్న సంఘటనలో నలుగురు వ్యక్తులు అక్కడికక్కడే మృతి చెందారు. గురువారం తెల్లవారుజామున ఐదు గంటల ప్రాంతంలో చోటు చేసుకున్న ఈ విషాద సంఘటనలో విశాఖకు చెందిన నలుగురు వ్యక్తులు సంఘటన స్థలంలోనే మృతి చెందారు. అందులో నగరంలోని బీచ్ రోడ్డు ప్రాంతానికి చెందిన బ్యూటీషియన్ మారియా ఖాన్ (24), విశాలాక్షినగర్ ప్రాంతానికి చెందిన రాఖీ (45), ఫొటోగ్రాఫర్ కబీర్‌తో పాటు మరో వ్యక్తి చనిపోయినట్టు ప్రాథమిక సమాచారం. ఈ నలుగురు భువనేశ్వర్‌లోని ఓ వివాహానికి వెళ్తుండగా ఈ దుర్ఘటన చోటు చేసుకున్నట్టుగా తెలుస్తోంది. సంఘటన గురించి తెలిసిన వెంటనే మృతుల బంధువులు స్నేహితులు హుటాహుటిన ఖుర్దాకు బయలుదేరి వెళ్లారు.

# చేపట్టిన భారత్

≫ఆహారం, ఎరువులపరంగా ఎదురవుతున్న సమస్యలను ఈ వేదికపై చర్చించే అవకాశం లభించిందన్నారు. సుస్థిర అభివృద్ధి, వాతావరణ కార్యాచరణ, పర్యావరణ పరిస్థితుల ఈవేదికపై చర్చకు రాకపోవచ్చని అంచనా. అందకుమించిన కీలక అంశాలు ఈ వేదికపై చర్చించేందుకు నిర్ణయించారు. ఢిల్లీలోజరిగిన ఒక వర్సిటీ కనెక్ట్ కార్యక్రమంలో జైశంకర్ మాట్లాడుతూ జి20 అధ్యక్షబాధ్యతలుచేపట్టడం ఒక సంక్లిష్టసమయంలో అంతర్జాతీయ వ్యవహారాలను పర్యవేక్షించే అరుదైన అనుభవం దక్కిందన్నారు. పర్యావరణ జీవనశైలిపై ఎక్కువ ఫోకస్ ఉంటుందని, వాతావరణ సహిత అభివృద్ధితోపాటు వ్యక్తిగత జీవన శైలి, జాతీయ స్థాయిలో సుస్థిర అభివృద్ధి వంటివి ఉంటాయని ఆయన అన్నారు. భారత్ జి20 అధ్యక్షస్థానం ఆసాంతం సంప్రదింపులు, సమిష్టితత్వం, నిర్ణయాత్మకంగాను ఉంటుందని జైశంకర్ వివరించారు. భారత్ జి20 సంచాలకులు సమన్వయకులు హర్ష్‌వర్ధన్ ష్రింగ్లామాట్లాడుతూ భారతీయులకు జి20 అధ్యక్షత లభించే అరుదైన అవకాశం లభించిందన్నారు. భారత్ సుసంపన్నమైన సాంస్కృతిక వారసత్వం, విభిన్న జాతుల జీవనశైలి, పర్యాటకరంగం, అభివృద్ధి చెందుతున్న తీరును ప్రపంచదేశాలకు చాటిచెప్పే అవకాశం కలిగిందన్నారు. జి20 షేర్పా అమితాబ్‌కాంత్‌మాట్లాడుతూ జి20 సదస్సుపరంగా ప్రధాన ఇనరేంద్రమోడీ ప్రపంచ సదస్సుకు అజెండాను నిర్ణయిస్తారన్నారు. ప్రపంచజిడిపిలో 85శాతం జి20 దేశాల్లోనే ఉందని, ప్రపంచజనాభాలో మూడింట రెండొంతులమంది జి20 దేశాల్లోనే ఉన్నందున ఎంతో అరైదన అవకాశం భారత్‌కు దక్కిందన్నారు. ప్రధాని నాయకత్వంలో జి20 కార్యాచరణ హితమైన సమ్మిళిత, సంస్కరణల వేదికగాను, భవిష్యత్తుకు దిక్సూచిగాను మారుతుందన్నారు.

# 59.24% పోలింగ్

≫రుద్ధరించారు. తాపిజిల్లాలోనే అత్యధికంగా ఓటింగ్ జరిగింది. 72.32శాతంగా ఉంది. గిరిజనజనాభా అధికంగా ఉన్న ఈ జిల్లాలో రెండు అసెంబ్లీస్థానాలున్నాయి. వ్యారా, నిజార్‌స్థానాల్లో ఉన్నాయి. నర్మదాజిల్లాల్లో 68.09శాతంతో రెండోస్థానంలో నిలిచింది. సౌరాష్ట్రప్రాంతంలోని భావ్‌నగర్‌లో అతితక్కువగా అంటే 51.34శాతంనమోదు అయింది. నర్మదజిల్లాతోపాటు మరో నాలుగుజిల్లాల్లో 60శాతానికిపైగా పోలింగ్ నమోదయినట్లు ఎన్నికల సంఘం ప్రకటించింది. నవ్‌సారిలో 65.91శాతం, దంగ్‌లో 64.84, వల్సాద్‌లో 62.46, గిర్‌సోమ్‌నాథ్‌లో 60.46శాతంచొప్పున నమోదయ్యాయి. ప్రధాన పార్టీల కార్యకర్తలమధ్య స్వల్పఘర్షణలుమినహా మొదటిదశ పోలింగ్‌ప్రశాంతంగాముగిసిందని చెప్పింది. జామ్‌నగర్‌జిల్లాలోని జంజోద్‌పూర్ తాలూకా ధ్రాఫా గ్రామంలో స్థానికులు నిరసన వ్యక్తంచేసారు. మహిళలకు పురుషులకు వేరువేరు పోలింగ్‌కేంద్రాలు ఎందుకు ఏర్పాటుచేయలేదని నిలదీసారు. బాయ్‌కాట్‌చేస్తామనిప్రకటించారు. గతంలో వేరువేరు కేంద్రాలున్నాయని గుర్తుచేసారు. ఇక జునాగఢ్‌లో కాంగ్రెస్‌నేత ఒకరు పోలింగ్‌కేంద్రంలోకి వెళ్లేందుకు పోలీసులు అనుమతించకపోవడంతో ఘర్షణ జరిగింది. తనభుజాలపై గ్యాస్‌సిలిండర్‌ను పెట్టుకుని ద్రవ్యోల్బణానికి నిరసన ప్రకటిస్తూ పోలింగ్‌కేంద్రానికి వచ్చారు. ఇలాంటి నిరసనలు మరికొన్నిప్రాంతాల్లోనుజరిగాయి. 104 ఏళ్ల రమిజాభాయి అనేవృద్ధురాలు పోస్టల్ బ్యాలట్‌కాకుండా నేరుగా పోలింగ్‌కేంద్రానికి వచ్చి ఓటువేసిందని ఎన్నికలసంఘం ప్రకటించింది. మొదటి మూడు గంటలపోలింగ్‌లో వివిధ కేంద్రాల్లో 33 బ్యాలట్‌మెషిన్లు, 29 కంట్రోల్ యూనిట్లు, 69 వివిపాట్‌లను మార్చినట్లు తెలిపింది. అన్నిజిల్లాల్లోను రిజర్వులో ఇవిఎంలు, కంట్రోల్‌యూనిట్లు, వివిపాట్‌లను ఉంచామన్నారు. ఎక్కడ సమస్య వచ్చినా వెంటనే మార్చామన్నారు. మాజీ సిఎం విజయ్‌రూపాని, రాష్ట్ర బిజెపిచీఫ్ సిఆర్‌పాటిల్, రాజ్యసభ సభ్యుడుపరిమల్ నత్వాని, బిజెపి అభ్యర్థిజామ్‌నగర్‌నార్త్ రవిబాజడేజా, మాజీ విపక్షనేత పరేష్ ధనాని, రాష్ట్ర ఆమ్‌ఆద్మీపార్టీ అధ్యక్షుడు గోపాల్ ఇటాలియాలు పోలింగ్ ప్రారంభంలోనే తమ ఓటుహక్కు వినియోగించుకున్నారు. రెండోదశ పోలింగ్ డిసెంబరు ఐదోతేదీ జరుగుతుంది.

## వార్తాఫలం

**మేషం:** కుటుంబంలో మనస్పర్థలకు ఆస్కారం. శుభ కార్యాల్లో పాల్గొంటారు.

**వృషభం:** శ్రమకు తగిన ప్రతిఫలం లభించకపోవచ్చు, ఓర్పుతో ఉండండి.

**మిథునం:** ధార్మిక కార్యక్రమాలు నిర్వహిస్తారు. దూర ప్రాంత ప్రయాణ సూచన.

**కర్కాటకం:** ముఖ్యమైన నిర్ణయాలు తీసుకుంటారు. దేవాలయాలు సందర్శిస్తారు.

**సింహం:** పోటీ పరీక్షల్లో విజయం. అకారణంగా మానసిక సంఘర్షణకు లోనవుతారు.

**కన్య:** ప్రభుత్వ సంబంధమైన పనులు వాయిదా. కుటుంబ వివాదాలు తీరుతాయి.

**తుల:** శత్రువులు మిత్రులవుతారు. ఉద్యోగులకు పనివత్తిడి అధికం.

**వృశ్చికం:** దేవాలయాలు సందర్శిస్తారు. కీర్తి ప్రతిష్ఠలు లభిస్తాయి. చర్చలు వాయిదా.

**ధనుస్సు:** ఉద్యోగ ప్రయత్నం ఫలిస్తుంది. చోర భయం పొంచి వుంది, జాగ్రత్త.

**మకరం:** వివాదాలకు దూరంగా వుండండి. స్త్రీలకు శుభ యోగం. ప్రయాణ సూచన.

**కుంభం:** కళాకారులకు ప్రోత్సాహం లభిస్తుంది. ప్రముఖులతో పరిచయం.

**మీనం:** శ్రమకు తగిన ప్రతిఫలం లభిస్తుంది. ఆకస్మిక ప్రయాణం చేస్తారు.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

## కరోనా సమాచారం

**ప్రపంచంలో**

మొత్తం బాధితులు
64.81 కోట్లు
మరణాలు-66.41 లక్షలు

**దేశంలో**

తాజా కేసులు - 289
మరణాలు - 0

**తెలంగాణలో**

తాజా కేసులు- 16
మృతులు -0

# 'తిరుమల లడ్డూలకు కొరత రానివ్వం'

## అధునాతన పరికరాలతో 6లక్షల లడ్డూల తయారీకి ప్రణాళికలు





**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** 'ఏడుకొండల వాడా... వేంకటరమణా గోవిందా... గోవింద' అంటూ భక్తితో తిరుమలకు చేరుకుని ఆ దేవ దేవుడ్ని దర్శించుకున్న భక్తులు ఎంతో ప్రియంగా స్వీకరించే 'లడ్డూ' ప్రసాదాల కొరత రానీయకుండా తిరుమల తిరుపతి దేవస్థానం అధికారులు ప్రత్యా మ్నాయ చర్యలు చేపడుతున్నారు. ఇందుకు బూందీ పోటులో అధునాతనపరికరాలు ఏర్పాటు చేసి వాటి ద్వారా అధిక ఉత్పత్తి చేసేవిధంగా కార్యాచరణ రూపొందించారు. ఇప్పటికే శ్రీవారి బూందీపోటులో 24గంటలూ పనిచేస్తున్న కార్మికులతో సరాసరి 4.50లక్షల వరకు లడ్డూలు తయారుచేస్తున్నారు. రోజువారీగా 80వేలమంది పైగా భక్తులు తిరుమలకు చేరుకుని ఇష్టదైవాన్ని దర్శించుకొంటున్నారు. స్వామివారి దివ్యమంగళ రూపాన్ని దర్శించుకున్న అనంతరం అంతే ప్రియంగా ప్రతి భక్తుడు కనీసం ఐదు,పది లడ్డూ లను కొనుగోలు చేస్తున్నారు. ఎవరైనా ప్రముఖులు వచ్చిన సందర్భాల్లో మరిన్ని అదనంగా లడ్డూలు కొనుగోలు జరుగుతుంటాయనేది టిటిడివర్గాల సమాచారం. ఈ నేపథ్యంలో రోజువారీగా 6లక్షల వరకు లడ్డూలు తయారుచేస్తే భక్తులకు లడ్డూ ప్రసాదంకొరత రాదు. ఏకంగా భక్తుల రద్దీ పెరిగితే ఒక్కో భక్తునికి 2నుంచి 4లడ్డూలకే పరిమితం చేస్తారు. దీనిపై సామాన్యభక్తులు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్న సందర్భాలు అనేకం.

ఇప్పటికే తిరుమలలోని లడ్డూవితరణశాలలోని కౌంటర్లలో ఉద్యోగులను డిప్యూటేషన్‌పై నియ మించి శ్రీవారి సేవకులను సహాయకులుగా లడ్డూలు విక్రయిస్తున్నారు. భక్తుల రద్దీకి తగ్గట్లు సేవలు సత్వరం అందడంలేదు. ఐదు లడ్డూలు కావాలన్నా ఇరవైనిమిషాలు నిరీక్షించాల్సి వస్తోంది. ఈ పరిస్థి తుల్లో టిటిడి అధికారులు భక్తులకు లడ్డూల కొరత రానీయకుండా చర్యలు చేపట్టేందుకు సిద్ధమ య్యారు. శ్రీవారిభక్తులు ఎంతో ప్రియంగా భావించే లడ్డూప్రసాదాల తయారీలో కీలకమైన బూందీ తయారీకి అధునాతన యంత్రపరికరాలు వినియో గించే దిశగా తిరుమల తిరుపతి దేవస్థానం సిద్ధ మైంది. భక్తుల సంఖ్య లక్షవరకు పెరిగినా కోరినన్ని లడ్డూలు ఇచ్చే దిశగా కార్యాచరణ రూపొందించింది. 50రూపాయలు ప్రోక్తం లడ్డూలు(చిన్నలడ్డూలు) నాలుగు లక్షలవరకు ,200 రూపాయలు కల్యాణోత్సవం లడ్డూలు(పెద్దవి) 2వేల వరకు ,వడలు 1500వరకు తయారుచేస్తున్నారు. ఈ ప్రసాదాల తయారీలో బూందీపోటులో సామర్థ్యం పెంచాలని యోచిస్తున్నారు. బూందీ పోటులో అధునాతన సాంకేతికతను వినియోగించుకునేందుకు అస్ట్రే లియా, స్విట్జర్లాండ్‌కు చెందిన పరిజ్ఞానంపై అధ్య యనం చేశారు.

లడ్డూప్రసాదం తయారీలో మంచిశెనగపప్పు, జీడి పప్పు, చక్కెర(ప్రస్తుతం గోఆధారిత పంటల ఉత్ప త్తులైన బెల్లం), ఎండుద్రాక్ష, యాలకులు, కలకండ, పచ్చకర్పూరం తదితర మిశ్రమాలను వినియోగి స్తున్నారు. దానికంటే ముందే ఆలయానికి సమీ పంలో ఉన్న బూందీపోటులో కిలోల కొద్దీ బూందీ తయారీకి పోటు కార్మికులు నిరంతరం శ్రమిస్తు న్నారు. కొంతకాలం క్రిందట వరకు 2లక్షల లడ్డూల వరకు తయారుచేసేవారు. ఇప్పుడు ఆ సంఖ్య రెట్టింపయి 4.50లక్షల వరకు లడ్డూలు ఉత్పత్తి చేస్తున్నారు. అయినా భక్తుల రద్దీ పెరిగే ప్రత్యేక రోజుల్లో, వారాంతపుసెలవు రోజుల్లో లడ్డూలు భక్తులకు కోరినన్ని విక్రయించడంలో టిటిడి విఫలమవుతోంది. ఇప్పుడు రానున్న రోజుల్లో పోటులో అధునాతన యంత్రాలు వినియోగించడం వల్ల బూందీ తయారీ పెరిగి, 6లక్షల వరకు లడ్డూలు తయారుచేసే సామర్థ్యంకు సిద్ధమవుతు న్నారు. ఇదేవిషయమై పాలకమండలి సమావేశం లోనూ ఇఓ ధర్మారెడ్డి మీడియాకు వివరించారు.

# టైంస్కేల్ సిబ్బంది సర్వీసుల క్రమబద్ధీకరణకు కృషి

## విద్యాశాఖామంత్రి బొత్స సత్యనారాయణ హామీ



**వీరఘట్టం (శ్రీకాకుళం జిల్లా), డిసెంబరు 1 ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం విధాన నిర్ణయం చేపట్టం ద్వారా మినిమమ్ టైంస్కేల్ సిబ్బంది సర్వీసులను క్రమబద్ధీకరించేందుకు కృషి చేస్తున్నా మని విద్యాశాఖామంత్రి బొత్స సత్యన్నారాయణ హామీ ఇచ్చినట్లు మినిమం టైంస్కేల్ ఎంప్లాయిస్ రాష్ట్ర జెఎసి ప్రధాన కార్యదర్శి కె.శ్రీనివాస్, రాష్ట్ర మున్సిపల్ టైంస్కేల్ ఎంప్లాయిస్ అసోసియేషన్ కార్యదర్శి బొజ్జ సుబ్బారావులు తెలిపారు. గురు వారం రాష్ట్ర క్యాంపు కార్యాలయంలో కలిసినట్లు వారు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వంలోని వివిధ విభాగాల్లో 25 నవంబర్ 1993వ తేదీ ముందు నుంచి టైంస్కేల్, ఎంఎంఆర్ ఫుల్‌టైం, పార్ట్‌టైం కంటింజెంట్ ఉద్యోగులుగా విధులు నిర్వహిస్తున్న సిబ్బంది సర్వీసులను క్రమబద్ధీకరిం చేందుకు రాష్ట్ర ప్రభుత్వం తీసుకునే రాజకీయ నిర్ణయం ద్వారా మాత్రమే సాధ్యపడుతుందని ఆ దిశగా ప్రభుత్వం ప్రయత్నాలు ప్రారంభించినట్లు మంత్రి చెప్పారన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సమస్యల పరి ష్కారానికి నియమించబడిన రాష్ట్ర మంత్రివర్గ ఉప సంఘ సభ్యులు మరియు రాష్ట్ర ప్రభుత్వ విద్యా శాఖా మంత్రి బొత్స సత్యనానారాయణ హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు. తమ సమస్యలను వివరిస్తూ మంత్రికి ఈసందర్భంగా వినతిపత్రాన్ని అందజేశామన్నారు. రాష్ట్రంలో వివిధ విభాగాల్లో పని చేస్తున్న మినిమమ్ టైంస్కేల్ మరియు ఇతరులు సుమారు పది వేల మంది సిబ్బంది సర్వీసులను క్రమబద్ధీకరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం రాజకీయ నిర్ణయం ద్వారా కృషి ప్రారంభించదని మంత్రి చెప్పారని అన్నారు. ప్రభుత్వం నియ మించిన మంత్రి వర్గ ఉపసంఘం (జిఓఎం) సమా వేశంలో ఈ అంశంపై చర్చించి తగు నిర్ణయం చేపట్టి సర్వీసు క్రమబద్ధీకరణకు రాష్ట్ర ప్రభుత్వం సానుకూలంగా కృషిచేస్తున్నట్లు మంత్రి హామీ ఇచ్చారన్నారు.

## రేపు డయల్ యువర్ ఇఒ



**తిరుమల,డిసెంబర్ 1ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలకు వచ్చిన భక్తులు స్వామివారి దర్శనం, వసతి, ఇతరత్రా సదుపాయాలపై, ఇబ్బందులుపై తమ సూచనలు, సలహాలు తెలియజేసేందుకు శనివారం (3వతేదీ, రేపు)ఉదయం తిరుమలలో "డయల్ యువర్ ఇఒ"కార్యక్రమం జరుగుతుంది. ఉదయం 9గంటల నుంచి 10గంటల వరకు 0877-2263261 నంబర్‌కు ఫోన్‌చేసి ఇఓ ఏవి ధర్మారెడ్డితో నేరుగా మాట్లాడే అవకాశం కలుగుతుంది.

# బిసిల సంక్షేమానికి కృషిచేస్తా

## టిడిపి జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు



**జంగారెడ్డిగూడెం-ప్రభాతవార్త:** తెలుగుదేశం ప్రభుత్వం తిరిగి అధికారంలోకి వచ్చిన వెంటనే రాష్ట్రంలో బిసిల అభ్యున్నతికి కృషి చేస్తుందని టిడిపి జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు అన్నారు. గురువారం ఏలూరుజిల్లా జంగారెడ్డిగూడెంలో బిసిల ఆత్మీయ సమేమ్మళనం నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సభకు మాజీ మంత్రి కొల్లు రవీంద్ర అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్న సమయంలో బీసీలకు అందించిన సంక్షేమ పథకాలనువివరించారు. ఒకే సామాజికవర్గానికి యూనివర్సిటీ వైస్‌చైర్మన్లు పదవులిచ్చారని, అందులో ఒక్క బిసి కూడా ఉన్నారా?అని ప్రశ్నించారు. నామినేటెడ్‌పదవుల్లో కూడా బిసిలకు అన్యాయం చేశారన్నారు. టిడిపిదేవస్థానంలో 37మంది డైరెక్టర్లు ఉండగా, అందులో 50 శాతం మంది బిసిలు ఉంతలని, బిసిలు ఒక్కరూ లేరన్నారు. సామాజిక న్యాయం కోసం పోరాడేది తెలుగుదేశం పార్టీ ఒక్కటేనని స్పష్టంచేశారు. జగన్ సభలకు ప్రజలు రాకపోతే వారు పొందే సౌకర్యాలన్నీ కట్‌చేయడం దారుణమన్నారు. ఆయన ఎవరైనా నల్ల దుస్తులు వేసుకొస్తే భయపెడుతున్నారని విమర్శించిరు. ఇదేం ఖర్మరా మన రాష్ట్రం అని అన్నివర్గాల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. బిసిలు ఆర్థికంగా, రాజకీయంగా ఎదిగననాడేవారికి సమాజంలో గుర్తింపు లభిస్తుందన్నారు. సీఎం జగన్ ఒకపక్క బటన్ నొక్కి పథకాలు అందిస్తున్నానని చెబుతూ మరోపక్క మరో బటన్‌నొక్కి ఆయన పొట్ట నింపుకుంటున్నారని ఎద్దేవా చేశారు. దేశంలోనే రూ.2వేలు పింఛన్‌ను మంజూరు చేసింది టిడిపిఇ ఒక్కటేనని పేర్కొన్నారు. బిసిలకు తాను సీఎంగా ఉన్న సమయంలో మంజూరు చేసిన పథకాలు, గ్రాంట్లు గురించి వివరించారు. సమాజంలో పలువురు బిసి నాయకులు మాట్లాడుతూ ఏలూరు జిల్లాలో రెండు అసెంబ్లీ నియోజకవర్గాలను బీసీలకు టిడిపి కేటాయించాలని కోరారు. రజకులకు వారి చెరువులన్నింటిని పూర్తి అధికారాలతో కేటాయించాలన్నారు. తూర్పు కాపులకు న్యాయం చేయాలని, శాలివాహనులు తమ వృత్తి కోసం మట్టి కొనుగోలు చేసే దుస్థితిలో ఉన్నారన్నారు. స్వర్ణకారులను రికవరీ పేరుతో వేధిస్తున్నారని, కలపను అందజేయాలని కోరారు. కల్లు గీత కార్మికులకు 25 ఎకరాలు చొప్పున భూమిని కేటాయించాలని తదితర వినతులతో పలువురు బీసీ నాయకులు చంద్రబాబుకు వినతి పత్రాలు అందజేశారు. చంద్రబాబుకు వినతి పత్రాలు సమర్పించిన వారిలో చిట్రోజు తాతాజీ, రాజాన సత్యనారాయణ తదితరులు ఉన్నారు.

## సామాన్యభక్తుల కోసమే

# విఐపి బ్రేక్‌దర్శనం సమయం మార్పు

## టిటిడి ఛైర్మన్ సుబ్బారెడ్డి

**తిరుమల, డిసెంబరు 1 ప్రభాతవార్త ప్రతినిధి:** శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనానికి విచ్చేస్తున్న సామాన్యభక్తుల సంఖ్య అనూహ్యంగా పెరగడం, దర్శన సమయం మరింత సులభతరం చేయడంలో భాగంగానే ఉదయం వేళ విఐపి బ్రేక్ దర్శనాల సమయం మార్పుచేసినట్లు టిటిడి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి తెలిపారు.

వైకుంఠమ్ క్యూకాంప్లెక్స్ కంపార్టుమెంట్లలో రాత్రివేళ వేచివుండే సామాన్య భక్తులకు ఉదయం మరింతత్వరగా దర్శనం చేయిం చాలనే యోచనతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. ఉదయంవేళ సుమారుగా 3గంటల (బ్రేక్ దర్శనం వేళ) సమయంలో 15వేలమంది సామాన్య భక్తులకు స్వామివారి దర్శనం చేయించగలమన్నారు. బ్రేక్ దర్శన సమయంలో మార్పుతో తొలి రోజు గురువారం ఉదయం 6గంటల నుంచి 7.30 గంటల మధ్య 8వేలమంది సామాన్యభక్తు లకు వెంకన్న దర్శనం కల్పించారు.

# స్వామి అమ్మవార్లకు నిత్యకల్యాణం

## శ్రీకాళహస్తీశ్వరాలయంలో భక్తుల వెల్లువ



శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహిస్తున్న నిత్యకళ్యాణోత్సవం దృశ్యం

**శ్రీకాళహస్తి, డిసెంబరు1 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిత్యం ధార్మిక కార్యక్ర మాలతో పునీతమౌతుంది. ఏ రోజు కారోజు నిత్యసేవలతో స్వామి అమ్మవార్లు భక్తుల కొంగు బంగారంగా వరాలిస్తున్నారు. ఇక్కడ నిర్వహిస్తున్న కాలసర్పదోష నివారణ పూజలకు వేలాది మంది భక్తులు తరలి వస్తుండగా పలు సేవలు భక్తులను ఆధ్మాత్మిక చింతనలో విలీనం చేస్తున్నాయి.ఈ నేపథ్యంలో గురువారం ఆలయంలో స్వామి అమ్మవార్లకు నిర్వహించే నిత్యకళ్యాణోత్సవానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.ఆలయంలోని పాతాళ గంగ పక్కన ఏర్పాటు చేసిన వేదిక మీద స్వామి అమ్మవార్లను వధూవరులుగా ముస్తాబు చేసారు.పలు రకాల సుగంధ పరిమళ పుష్పాలతో ముస్తాబు చేసారు. కళ్యాణోత్సవం సందర్భంగా వేదపండితులు వేద మంత్రాలను పఠిస్తుండగా అర్చకులు గణపతి పూజలు జరిపారు. తరువాత నవగ్రహ పూజలు, యజ్ఞోపవీత పూజలు, మాంగళ్యపూజలు నిర్వహించారు. భక్తుల ఓంకార స్మరణ మధ్య స్వామి అమ్మవార్ల కళ్యాణోత్సవం కన్నుల పండువగా నిర్వహించారు.ఈ సేవలను ప్రతి రోజూ నిర్వహిస్తారు.ఈ సేవలకు రోజు రోజుకు భక్తుల సంఖ్య పెరుగుతుంది.

**గురుదక్షిణామూర్తికి విశేష పూజలు:**

శ్రీకాళహస్తీశ్వరాలయంలో కంచుగడప నుంచి ప్రవేశిస్తూనే మొట్టమొదట దర్శనమిచ్చేది. గురు దక్షిణామూర్తి. ఇక్కడ దక్షిణామూర్తి క్షేత్రపాలకుడుగా విరాలజిల్లుతున్నారు.ఈ ఆలయం వద్ద ప్రతి గురు వారం విశేష పూజలు అభిషేకాలు నిర్వహించటం ఆనవాయితి. ఇక్కడ గురుసంక్రమణ సందర్భంగా నిర్వహించే పూజలకు ఎంతో ఆదరణ ఉంది.ఇక్కడి ఆలయాన్ని భక్తుల భాగస్వామ్యంతో బంగారు తాపటం జరిపించారు. అంతేకాక గురువారం షోడ షాభిషేకాలు నిర్వహించారు. ఉదయంనుంచి గురు దక్షిణామూర్తి ఆలయంవద్ద భక్తులు వరుస కట్టారు.

ఉదయం ఆలయ ఉప ప్రధానార్చకులు కరుణాకర్ గురుకుల్ పర్యవేక్షణలో పాలు, పెరుగు, పంచా మృతం, చందనం, పసుపు, తేనె, నారికేళ జలంతో అభిషేకాలు జరిపారు. తరువాత సుగంధ పరిమళ పుష్పాలతో, స్వర్ణాభర ణాలతో శోభాయ మానంగా అలంకరించారు. వేదపండితుల వేద మంత్రాల మధ్య స్వామి వారికి 108 దీపాల పర్వతహారతి, చక్రహారతి, కుంభహారతి మహా మంగళ హారతులిచ్చారు.ఈ కార్యక్రమాల్లో ధర్మ కర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు, టెంపుల్ ఇన్స్పెక్టర్ హరియాదవ్, స్థానిక భక్తులు విశేష సంఖ్య హాజరైనారు.

# ఈతకువెళ్లి ఇరువురు మృతి

## ప్రకాశం జిల్లాలో విషాదం

**బేస్తవారిపేట, ప్రభాతవార్త:** సెలవుల్లో సరదాగా సొంతూరికి వచ్చిన ఇద్దరు యువసైనికులు ఊరి బయటున్న నీటికుంటలో ఈతకు వెళ్లి మృత్యువాత పడినఘటన ప్రకాశం జిల్లా బేస్తవారిపేట మండలం పూసలపాడు గ్రామంలో గురువారం చోటుచేసుకుంది. పూసలపాడు గ్రామానికి చెందిన కర్నాటి రామచంద్రారెడ్డి(26), అస్సాంలో పనిచేస్తున్న మార్తాల శివకోటేశ్వరరెడ్డి(27) అస్సాంలో పనిచేస్తూ సెలవుల్లో ఇరువురు గ్రామానికి వచ్చారు. ఇటీవల కాలంలో పూసలపాడు గ్రామ శివారులో రోడ్డు పనుల కోసం గ్రావెల్ కోసం కుంటలు తవ్వారు. ఆ కుంటల్లో వర్షపునీరు నిలిచింది. సెలవుల్లో సొంతూరుకు వచ్చిన ఇరువురు జవానులు స్నేహితులు కావడంతో సరదాగా ఈత కొట్టేందుకు కుంటల వద్దకు వెళ్ళారు. అయితే ఈతకు వెళ్ళినవారు రెండవరోజు మృత్యువాత పడ్డారు. కర్నాటి రామచంద్రారెడ్డికి అమ్మ పదేళ్ల కిందట చనిపోయింది. నాన్న వెంకటరెడ్డి సంతానంలో చివరివాడిగా ఉన్నాడు. మార్తల శివకోటేశ్వరరెడ్డి అనే సైనికుడికి చిన్న పుల్లారెడ్డి, రాములమ్మ దంపతులకు రెండవసంతానంగా ఉన్నాడు. ఇరువురు సైనికులు అవివాహితులు. సెలవుల్లో ఇంటికి వచ్చి సరదాగా ఈతకు వెళ్లి విగతజీవులుగా మారడంతో తల్లిదండ్రులు, బంధువులు గుండెలు అవిశేలా రోధిస్తున్నారు. తమ గ్రామానికి చెందిన ఇరువురు సైనికులు ఒకేసారి చనిపోవడంతో గ్రామమంతా శోకసంద్రంలో మునిగిపోయింది. ప్రాణస్నేహితులుగా ఉన్న వీరిని మృత్యులోకూడా వీడని బంధంగా మిగిలారు. బేస్తవారిపేట ఎస్సై కేసునమోదుచేసుకుని దర్యాప్తుచేస్తున్నారు.

# రాష్ట్రంలో పారిశ్రామిక పెట్టుబడులకు సహకరించండి

## ఇన్వెస్ట్ ఇండియా సిఇఒ దీపక్ బగ్లాను కోరిన మంత్రి అమర్‌నాథ్



**విశాఖపట్నం (అల్లిపురం), డిసెంబరు 1, ప్రభాతవార్త :** రాష్ట్రాన్ని పారిశ్రామి కంగా అభివృద్ధి చేయాలని ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి గట్టి పట్టుదలతో ఉన్నారు. గడచిన మూడు సంవత్సరాలలో పలు కొత్త కంపెనీలు రాష్ట్రంలో ఉత్పత్తిని ప్రారంభించిన సంగతి తెలిసిందే. మరికొన్ని కంపెనీలు ఉత్పత్తికి సిద్ధంగా ఉండగారానున్నరోజుల్లో మరిన్ని పరిశ్రమలను రాష్ట్రానికి తీసుకువచ్చేందుకు ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఆయన ఆదేశాలతో రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్‌నాథ్ వేగంగా అడుగులు వేస్తున్నారు. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు మంత్రి అమర్‌నాథ్ గురువారం ఢిల్లీ వెళ్ళారు. అక్కడ ఆయన ఇన్వెస్ట్ ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ అండ్ సీఈవో దీపక్ బగ్లాతో భేటీ అయ్యారు. భారతదేశంలో పారిశ్రామిక రంగంలో పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తి కనబరిచే యాజమాన్యాలకు ఇన్వెస్ట్ ఇండియా సంస్థ మార్గదర్శకంగా నిలుస్తుంది. ఏపీ పరిశ్రమలు ఏపీ రాష్ట్రాల్లో నెలకొల్పడానికి అనువైన పరిస్థితులు ఉంటాయన్న సమాచారాన్ని ఈ ఇన్వెస్ట్ ఇండియా సంస్థ తెలియజేస్తుంది. ఈ నేపథ్యంలో మంత్రి అమర్‌నాథ్ దీపక్ బగ్లా తో భేటీ అయ్యారు. ఆంధ్రప్రదేశ్ గ్రీన్‌ఎనర్జీ, ఫుడ్ ప్రొసెసింగ్ తదితరు రంగాలకు చెందిన పరిశ్రమలు నెలకొల్పడానికి అనువైన పరిస్థితుల ఉన్నాయని అమర్‌నాథ్ ఆయనకు తెలియజేశారు.

భారతదేశంలో పెట్టుబడులు పెట్టడానికి వచ్చే యాజమాన్యాలను తొలుత ఆంధ్రప్రదేశ్‌కు పంపించాలని అమర్‌నాథ్ విజ్ఞప్తి చేశారు. ఆంధ్రప్రదేశ్‌లో సరళమైన పారిశ్రామిక విధానం అమల్లో ఉందని మౌలిక సదుపాయాలతో కూడి భూమి అందుబాటులో ఉందని, దీంతోపాటు నైపుణ్యం కలిగిన సిబ్బందికూడా ఏపీలో పుష్కలంగా ఉన్నారని మంత్రి అమర్‌నాథ్, దీపక్ బగ్లాకు చెప్పారు. మంత్రి అభ్యర్థనపై దీపక్ సానుకూలంగా స్పందించారు. ఇదిలా ఉండగా వచ్చే ఏడాది మార్చి నెలలో విశాఖలో నిర్వహించనున్న గ్లోబల్ ఇన్వె స్టర్స్ సమిట్-2023 నిర్వహణపై కూడా మంత్రి అమర్‌నాథ్, దీపక్ బగ్లాతో చర్చించారు. ఈ సదస్సుకు ఏపీ దేశాల నుంచి పారిశ్రామిక వేత్తలను ఆహ్వానిం చాలన్నటువంటి అంశాలపై చర్చించారు. మంత్రి అమర్‌నాథ్ వెంట ప్రభుత్వ విప్ ధర్మశ్రీ, పరిశ్రమలశాఖ కమిషనర్ అండ్ డైరెక్టర్ సృజన తదితరులు పాల్గొన్నారు.


BAJAJ FINSERV

## బంగారు ఆభరణాల వేలం కోసం దిన పత్రిక ప్రకటన

**బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్**

**రిజిస్టర్డ్ కార్యాలయం: ముంబయి-పూణె రోడ్డు, అకుర్డి, పూణె - 411035**

గోల్డ్ లోన్ పొందే సమయంలో, ఆయా రుణ ఖాతాలలో మరియు రుణ మొత్తాన్ని చెల్లించలేకపోయిన డీఫాల్టర్స్ లేదా కావలసిన లాభాన్ని కేటాయించడంలో విఫలమైనవారు, నోటీసులను పునరావృతంచేసినా కూడా రుణగ్రహీతలుచే సెక్యూరిటీగా ఉంచబడిన గోల్డ్ జ్యువెలరీ "యథాతథంగా మరియు ఎక్కడైతే మరియు ఎలా ఉందో దాని ఆధారంగా" వేలం వేయబడుతుందని ఇందుమూలముగా బీఎఫ్ఎల్ సంబంధిత రుణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకానికి తెలియచేస్తోంది. బిడ్డర్స్ ఈ క్రింది నియమాలను అనుసరించాలని అభ్యర్థిస్తున్నాము:

(a) ప్రకటన గురించి పూర్తి వివరాలు తెలుసుకోవడానికి (లోన్, జ్యూవెలరీ, స్థూల బరువు, ప్రదేశం మరియు వేలం వేసే తేదీ) ప్రక్కన ఉన్న QR కోడ్ స్కాన్ చేయాలి;

(b) ఈ ప్రకటనకు సంబంధించిన బిడ్డర్ నియమాలు, షరతులు గురించి పూర్తిగా చదవడానికి ("మియమాలు & షరతులు") వెబ్‌లింక్ https://cms-assets.bajajfinserv.in/is/content/bajajfinance/bidder-tcpdf?scl=1&fmt=pdf పై క్లిక్ చేయాలి;

(c) మియమాలు & షరతులు అర్థం చేసుకోవడానికి, తదుపరి ధరావతు సొమ్ము రూ.25,000/- ను వేలం వేసే తేదీ నాడు లేదా అంతకు ముందు ఫండ్ ట్రాన్స్‌ఫర్ (ఎన్ఈఎఫ్‌టీ/ఆర్‌టీజీఎస్) ద్వారా డిపాజిట్ చేయడానికి;

(d) ఉదయం 10 గంటలకు వేలం వేసే వేదిక వద్దకు వ్యక్తిగతంగా హాజరవ్వాలి; మరియు

(e) వేలం వేసే వేదిక వద్దకు తమ చెల్లుబాటయ్యే ఐడీ కార్డ్/పాన్ (PAN) కార్డ్‌ను తీసుకురావాలి.

నన్ను స్కాన్ చేయండి

వేదికలో మరియు వేలం వేసే తేదీలో ఏవైనా మార్పులు ఉంటే, వేలం వేసే వేదిక వద్ద ప్రదర్శించబడతాయి. మీరు బిడ్ సమర్పించడం పైన చెప్పిన నియమాలను మీరు ఆమోదించినట్లుగా భావించబడుతుంది. ప్రజా వేలం సేల్‌ను రద్దు చేయడం/ఆపు చేయడం చేసినట్లయితే బీఎఫ్ఎల్ రుణగ్రహీత (లు) యొక్క విషయంలో కూడా ప్రైవేట్ సేల్ ద్వారా జ్యువెలరీని విక్రయించే హక్కు బీఎఫ్ఎల్ కు ఉంది. మీకు ఏవైనా సందేహాలు ఉంటే మీరు మమ్మల్ని ఈ మెయిల్ ఐడీ పై సంప్రదించవచ్చు - gold.auction@bajajfinserv.in

**అదోని (13-12-22): P4J4GOL3265666, 3288179; అక్కయ్యపాలెం జిఎల్ (13-12-22): PI90GOL3173554, 3278770, 3278104, 3279440; అమలాపురం (13-12-22): P5T2GOL3254572, 3270631, 3254313, 3310464, 3279213, 3179483, 3178859; అనకపల్లి (13-12-22): P570GOL3285395, 3234298, 3223031; అనంతపూర్ (13-12-22): P567GOL3180705, 3303452, 3189170, 3265332, 3265283, 3307930; భీమవరం (13-12-22): P519GOL3221739, 3194367; చీరాల (13-12-22): P6R9GOL3196010, 3266690, 3196002, 3184735, 3296855, 3302613, 3184643, 3204800, 3179499; ధర్మవరం (14-12-22): P6Z7GOL3252690; ద్వారకానగర్ జీఎల్ (14-12-22): PI52GOL3183890, 3210401, 3179356, 3190999, 3178950, 3179352, 3281226, 3310606, 3241118, 3270362; ఏలూరు (14-12-22): P566GOL3287579, 3184315, 3255180, 3255109, 3272807, 3260911, 3260093, 3245589; గిద్దలూరు (14-12-22): PU35GOL3180795, 3180698, 3227784, 3260555, 3185536, 3280639; గూడూర్ (14-12-22): P5N7GOL3190839, 3210042; గుంతకల్ (14-12-22): P6Q1GOL3287461, 3279154; గుంటూర్ (14-12-22): P443GOL3266510, 3266324, 3266350, 3270851; హెచ్‌బి కాలోని జిఎల్ (14-12-22): PI58GOL3195918, 3210951, 3184842; హిందూపూర్ (14-12-22): P4J6GOL3307978, 3173795, 3278864, 3278944; జంగారెడ్డిగూడెం (15-12-22): PU29GOL3223163, 3185906, 3242905, 3193810, 3296690, 3210299, 3243017, 3308106, 3305058, 3269820; కాకినాడ (15-12-22): P469GOL3254595, 3254559; కంచర పాలెం జిఎల్ (15-12-22): PI54GOL3285657, 3231845, 3284304, 3228434, 3186513, 3193006, 3309133, 3172894, 3228449, 3298668; కాసీబుగ్గ (15-12-22): P6X9GOL3193362; కొత్తపేట గుంటూర్ (16-12-22): P73FGOL3302488, 3271172, 3209104, 3173217, 3298680, 3302443, 3173608, 3290406, 3190109; కూర్మన్నపాలెం జిఎల్ (16-12-22): PI57GOL3308784, 3221309, 3270118, 3272518, 3188650, 3251879, 3177393, 3220815, 3212976, 3213086, 3279496, 3179114; కర్నూల్ (16-12-22): P482GOL3253842, 3195260, 3210679, 3210540; మదనపల్లె (16-12-22): P6Q8GOL3183456, 3253785; మధురవాడ జీఎల్ (16-12-22): PI93GOL3220571, 3198068, 3181081, 3180202, 3307668, 3260938, 3223432; మార్కాపూర్ (16-12-22): PW03GOL3184118, 3209428, 3233750, 3258380, 3215859, 3215839; మర్రిపాలెం జీఎల్ (16-12-22): PI94GOL3191226, 3240223, 3222325, 3191165, 3191316; నంద్యాల్ (17-12-22): P4J5GOL3241856, 3198255, 3177386, 3190883, 3199136, 3222947, 3222835, 3200603; నరసారావుపేట (17-12-22): P6W7GOL3277503, 3270409, 3277709; నెల్లూర్ (17-12-22): P468GOL3240237, 3194794, 3247846, 3226748, 3200071, 3260870, 3309055, 3259644, 3188463, 3261036, 3223449, 3259619, 3259543, 3203908, 3221831, 3259633, 3242250, 3247868, 3309624, 3188474, 3228174; నెల్లూరు జిఎల్ (17-12-22): P19IGOL3309003, 3217907, 3225384, 3292113, 3179170, 3309290, 3247171, 3217991, 3309173, 3232540, 3309248; పాత గాజువాక జిఎల్ (17-12-22): PB47GOL3289987, 3209610, 3285755, 3266480, 3266596, 3222497, 3217675, 3259888, 3285626, 3183745; ఒంగోల్ (19-12-22): P564GOL3212499, 3302472, 3309815; పెద్దవాల్టైర్ జిఎల్ (19-12-22): PI56GOL3226724, 3181872, 3189786, 3217429, 3217531, 3226488, 3178246, 3226834, 3183435, 3183364, 3221711, 3308335; పెందుర్తి జిఎల్ (19-12-22): PI92GOL3259653, 3258112, 3194419, 3232287, 3311513, 3265633, 3203737, 3184919, 3184830, 3216897, 3220434, 3310560, 3177851, 3179268, 3242094, 3311206, 3216513, 3220353, 3305305, 3193922, 3284365, 3277853, 3215195, 3278592, 3203253, 3308138, 3228074, 3304986, 3191403, 3270150, 3301930, 3242436; పిలేరు (19-12-22): P6U9GOL3183788, 3291389, 3257484; రైల్వే కోడూరు (19-12-22): PW04GOL3297757, 3310658, 3266659, 3173707, 3278746, 3266821, 3270936, 3173765, 3302615; రాజమండ్రి (19-12-22): P467GOL3210898, 3199484, 3271099, 3308347, 3239734; రాజం(19-12-22): PU36GOL3228693, 3240553, 3241075, 3204619, 3241152; రవీంద్ర నగర్ జీఎల్ (19-12-22): PI95GOL3212109, 3308116, 3204120, 3285441, 3260024, 3270230; రాయచోటి (19-12-22): P6Y3GOL3270680, 3245676, 3258959, 3172620, 3196117, 3178290, 3270743, 3270655, 3220105, 3270722, 3231747; శ్రీకాకుళం (20-12-22): P525GOL3260456, 3178392; శ్రీకాళహస్తి (20-12-22): PX96GOL3287959, 3266356, 3287486, 3190794, 3287409, 3177739; శృంగవరపు కోట (20-12-22): P25WGOL3248624, 3225258, 3284522, 3203437; సూళ్లూరుపేట (20-12-22): PT47GOL3286186, 3313825, 3293037; తాడిపత్రి (20-12-22): P6F5GOL3302148, 3232532, 3266619, 3277880, 3270907, 3232460, 3291640, 3245652, 3245618; తణుకు (20-12-22): P6I4GOL3279678, 3310077, 3258790, 3188132, 3232074, 3280958, 3265246; తెనాలి (20-12-22): P5L0GOL3302835; తిరుపతి (20-12-22): P442GOL3272574, 3286452, 3305237, 3241672, 3221744, 3289993, 3243255; తుని (20-12-22): P6I3GOL3225514, 3290372, 3184264; విజయవాడ (20-12-22): P409GOL3284839, 3200427, 3252656, 3292066, 3177750, 3285089, 3292183; విజయవాడ అడిషనల్ (21-12-22): PA76GOL3247709, 3247786, 3307555, 3211366, 3211276, 3242433, 3304393, 3297439, 3251596; వైజాగ్ (21-12-22): P408GOL3225843, 3211241, 3286648, 3198200, 3261487, 3287372, 3172456, 3225900, 3179522, 3302715, 3227065, 3211184, 3178331, 3172494, 3199612, 3227261, 3178235, 3198340, 3232470, 3302936, 3228565, 3240235, 3281444; వైజాగ్ గోపాలపట్నం జిఎల్ (21-12-22): PB91GOL3252674, 3252868, 3218542, 3246911, 3222545, 3264716, 3172445, 3261883, 3261819; విరిఖయనగరం (21-12-22): P470GOL3309282, 3253751, 3293656, 3293605, 3220773, 3302722, 3179027, 3215206, 3183781, 3266359, 3220670, 3309411, 3184009, 3284664, 3284816**

బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్

వార్త


మౌనంగా భరించడం కంటే పోరాడి ఓడటం మేలు.

-ఆర్థర్ హ్రోక్లో

# మాటలతో ధరలు తగ్గవు!

అదుపు ఆజ్ఞాలేకుండా పెరిగిపోతున్న ధరలను నియంత్రిస్తాం, నల్లబజారులపై ఉక్కుపాదం మోపుతామంటూ ఎవరు అధికారంలోకి వచ్చినా చెప్పే మాటలే చెబుతున్నారు తప్ప ఆచరణలో మాత్రం చేయలేకపోతున్నారు. స్వరం మారుతున్నదే తప్పపాట మాత్రం పాతదే అన్నట్టుగా ఉంది ధరల నియంత్రణలో పాలకుల ధోరణి. ఏ పార్టీ అధికారంలో ఉన్నాధరల నియంత్రణలో మెతకవైఖరి అవలంబిస్తున్నారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ధరల విషయంలో ఆవేదన, ఆందోళన వ్యక్తం చేసి రోడ్లపైకి వచ్చి ఉద్యమాలు చేపట్టిన నాయకులే అధికారంలోకి రావడంతోనే మారిపోతున్నారేమోననిపిస్తున్నది. ఇటీవల అదుపులేకుండా పెరిగిపోతున్న నిత్యావసర వస్తువుల ధరలతో సామాన్యులు విలవిల్లాడిపోతున్నారు. ఒకరోజు ఉన్న ధర మరో రోజుఉండడం లేదు. ఒక పట్టణంలో ఉన్న ధర మరో నగరంలో ఉండడం లేదు.ఈ ధరలు కొండెక్కడానికి గల కారణాలు,కారకులు ఎవరో? ఎవరితో చెప్పుకోవాలో? చర్యలు ఎవరు తీసుకుంటారో దిక్కుతోచక సన్నజనంతో పాటు మధ్యతరగతి ప్రజలు కొట్టుమిట్టాడుతున్నారు. ఉత్పత్తి చేస్తున్న రైతులకు గిట్టుబాటు ధర వస్తున్నదంటే అదీ లేదు. అక్కడ పెట్టుబడులు పెరుగుతున్నాయి. రైతుల వద్ద పంట ఉన్నప్పుడు ధరలు విపరీతంగా పడిపోతున్నాయి. వారి వద్ద నుంచి ప్రైవేట్ వ్యక్తుల గోదాముల్లోకి చేరుకోగానే ఒక వ్యూహం ప్రకారం కృత్రిమ కొరతను సృష్టించి ధరలు పెంచుకుంటున్నారు. నిన్నమొన్నటివరకు టమోట ధరలు ఆకాశాన్నంటాయి. పంటలు వచ్చే సరికి ఇప్పుడుకిలో రెండురూపాయలకు పడిపోవడంతో కర్నూలు జిల్లాలో రైతులు క్వింటాళ్ల కొద్దీ టమోటాలను రోడ్లపై పోసి నిరసనలు తెలుపుతున్నారు. అలాగే ఉల్లి ధరలు కూడా అదే స్థాయిలో పడిపోతున్నాయి. ఇదేదో ఇప్పుడు కొత్తగా వచ్చిందని చెప్పడం లేదు.ఎప్పటి నుంచో జరుగుతున్నది. రానురాను పెరిగిపోతున్నది. ఇందులో కొందరు దళారులు వ్యాపారులు కీలకపాత్ర వహిస్తున్నారన్న విషయం అధికారులతోసహా పాలకులందరికీ తెలిసిన విషయమే. రైతులకు గిట్టుబాటు ధర ఇప్పించి, వినియోగదారులకు సరైన ధరలకు నిత్యావసర వస్తువులను అందించడంలో కీలకపాత్ర వహించాల్సిన మార్కెట్ కమిటీలు అటు రైతులు, ఇటు వినియోగదారులకు భక్షక కంపెనీ లుగా తయారయ్యాయి. దళారులను అదుపు చేయలేక పోగా కొన్ని సందర్భాల్లో వారితోనే కుమ్మకై పోతున్నారు. ఈ విషయం ఎన్నోసార్లు బయటపడింది. రైతులు ధర్నా లు నిర్వహించారు. అయినా ఏమాత్రం ఫలితం ఉండడం లేదు. ఇందుకు ప్రధాన కారణం ప్రజాస్వామ్యం, ప్రజా స్వామ్యం అంటూ వేదికలు ఎక్కి అరిచే పెద్దలే మార్కెట్ కమిటీల విషయంలో అదే ప్రజాస్వామ్యాన్ని భూస్థాపితం చేయడమే. నామినేషన్ పద్ధతి ఎప్పుడు, ఎవరు ప్రవేశపెట్టారో కానీ ఈ మార్కెట్ కమిటీలు రైతుల పాలిట శాపాలుగా పరిణమించాయి. ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నిక కావాల్సిన రైతుల ప్రతినిధుల బదులు బంధుమిత్రులనో, లేక వారి తోకలుగా, బాకాలుగా ఉన్న రాజకీయ కార్య కర్తలను ఈ కమిటీల్లో నేతలు నియమిం చుకుంటున్నారు. ఇలా మార్కెట్ కమిటీలు రాజకీయ పునరావాస కేంద్రాలుగా రూపాంతరం చెందాయి. పాలకుల దయాదాక్షిణ్యాలపై ఎన్నికైన పాలక మండళ్ల ఉనికి నామమాత్రమే కాదు దళారుల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్నాయనే ఆరోపణలను కొట్టివేయలేం. దీంతో రైతుల వద్ద నుంచి సరుకులు వచ్చినప్పుడు ధరలను నియంత్రిస్తున్నారు.అవసరం అనుకుంటే పోటీగా ఇతర ప్రాంతాల నుంచి సరుకులను తెప్పించి మార్కెట్లోకి చొప్పించి రైతుల ఉత్పత్తులను దెబ్బతీస్తు న్నారు. రైతుల పేరుతోనే గ్రామాల్లో సరు కును నిల్వ చేసుకొని కృత్రిమ కొరతను సృష్టించి ధరలను పెంచుకొని మార్కెట్లోకి దించుతున్నారు. ఈ భాగోతం అంతా బహిరంగంగా జరుగుతున్నా లక్షలాదిమంది రైతులు అల్లాడుతున్నా పాలకులు హెచ్చరికలు, ప్రకటనలతో సమీక్షలు, సమావేశాలతో కాలం గడుపుతున్నారే తప్ప పటిష్టమైన చర్యలు తీసుకోలేకపోతున్నారు. వ్యాపారులు లాభాల కోసమే వ్యాపారం చేస్తున్నారనేది వాస్తవం. అలాగే కమిషన్ల కోసమే దళారుల వ్యవస్థ ఉన్నదనేది కూడా నిజం. అలా వారు వ్యవహరించడాన్ని తప్పుపట్టలేం.కానీ నెలనెలా వేలాది రూపాయలు జీతభత్యాల రూపేణ ప్రజాధనాన్ని తీసుకుంటున్న అధికారులను ఏమనాలి? కేవలం అధికార యంత్రాంగం, అవినీతి, నిర్లక్ష్యం, అసమర్థత, ఆశ్రిత పక్షపాతం కారణంగానే ఈ పరిస్థితి దాపురిస్తుందనే వాదనలను కొట్టివేయలేం.గతంలో ఇలాంటి పరిస్థితే వస్తే అప్పటి ముఖ్యమంత్రి జోక్యం చేసుకొని విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులతో ఒక్కసారి రాష్ట్రవ్యాప్తంగా దాడులు నిర్వహించారు. కోట్లాది రూపాయల విలువైన అక్రమ నిల్వలను స్వాధీనం చేసు కున్నారు.అవన్నీ మార్కె ట్లోకి రావడంతో ధరలు ఒక్క సారిగా దిగివచ్చాయి. ఏది ఏమైనా అదుపులేకుండా పెరి గిపోతున్న ధరలు జనజీవ నాన్ని అతలాకుతలం చేస్తు న్నాయి. బడుగు, పేద వర్గాలే కాదు మధ్యతరగతి ప్రజలు కూడా అల్లాడిపోతున్నారు. పరిమితిలేని ఆదాయం గలవారి గురించి చింతలేదు కానీ రెక్కాడితేకానీ డొక్కాడని ప్రజలు, నెలసరి జీతగాళ్లు, పరిమితి ఆదాయ వర్గాల పరిస్థితి అయోమయంగా తయారైంది. ఇతర మార్గాల్లో ఆదాయం ఉంటే తప్ప సంసారం నడపలేని పరిస్థితులు దాపురించాయి. రానురాను ఆ వర్గాల్లో అసంతృప్తి పెరుగుతున్నది. పాలకులు ఇప్పటికైనా కళ్లుతెరవాలి. ధరల నియంత్రణ విషయంలో పటిష్టమైన చర్యలు చేపట్టాలి. ఇలాగే నిర్లక్ష్యం చేస్తే ఎన్ని సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టినా ఉద్యోగులకు జీతభత్యాలు ఏ రీతిలో పెంచినా ఆశించిన ఫలితాలు రాకపోగా పేదరికం మరింత పెరుగుతుంది.

యుద్ధంలో విజయలక్ష్మి ఒక పక్షాన్నే వరిస్తుంది. కాని శాంతిమాత ఇరుపక్షాల వారిని గెలిపిస్తుంది.



ఎమర్సన్

కొన్ని సందర్భాల్లో మౌనమే భయంకరమయిన విమర్శ అవుతుంది.



చార్లెస్ బక్స్‌టన్

# ప్రజావాక్కు



## పెరుగుతున్న కాలుష్యనగరాలు

ప్రపంచవ్యాప్తంగా అత్యంత కాలుష్యనగరాలుగా పేరుపడిన మొదటి వందనగరాల్లో ఢిల్లీ,పూణె, అహ్మదాబాద్‌తోసహా అయిదు నగరాలుస్థానం సంపాదించుకొని బోలెడంత అప్రతిష్ట మూట గట్టుకున్నాయి. ఒకప్పుడు పచ్చని పంట పొలాలతో కళకళలాడుతుండే గ్రామాలకు నేడు పరిశ్రమలే ప్రధాన కాలుష్య కారకాలుగా మారాయి.ఏళ్లతరబడిగా పరిశ్రమలు వెదజల్లే వాయు,రసాయనిక కాలుష్యంతో ప్రజలకు అంతు చిక్కని వ్యాధులు పుట్టుకొస్తున్నాయి.అభివృద్ధి అనే ముసుగులో జరుగుతున్న పర్యావరణ విధ్వంసం దీనికి తోడవుతున్నది. ప్రాణాంతకమైన రసాయనవ్యర్థాలు భూమి మీద పచ్చటి పంట పొలాలను,చెరువులను,కుంటలను,గాలిని కలుషితం చేస్తున్నా, ప్రజల ఉసురు తీస్తున్నా పరిశ్రమల యాజమాన్యాలపై చర్యలు తీసుకోవడంలో నియంత్రణా వ్యవస్థలు విఫలమవుతున్నాయి. పరిశ్రమలు కాలుష్యాన్ని బయటికి వదలకుండా ఈటిపిలను ఏర్పాటుచేసుకోవాలన్న నిబంధనలున్నా ఎక్కడా అమలు కావడంలేదు. రసాయన పరిశ్రమలను ఎక్కడ పెట్టాలనే నిబంధనలు గాలికి వదిలేయడంతో ప్రాణాంతకమైన పరిశ్రమలు ఎక్కడపడితేఅక్కడమనుషులప్రాణాలతో చెలగాటమాడుతున్నాయి.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

## రైతులకు న్యాయం జరగాలి!

కోర్టుకు తప్పుడు సమాచారం ఇచ్చిన ఇప్పటం రైతులకు కోర్టు జరిమానా విధించిన నేపథ్యంలో సామాన్యుని ధర్మ సందేహాలు నివృతి కావాలి! అసలు ఆ గ్రామానికి 120 అడుగుల వెడల్పుగల రోడ్డు అవసరమా?అది ఎవరు నిర్ధారించారు? ఆ ప్రతిపాదిత రోడ్డుకు ఎంత ఖర్చు అవుతుంది? ఆ నిధులకు బడ్జెట్ ఉందా? ఎప్పటిలోగా పూర్తి చేస్తారు? అలాగే మరి ఇళ్లస్థలాలు కోల్పోయిన రైతులకు పరిహారం మాటేమిటి? కోర్టుసుమోటోగా ఈ అంశాలపై విచారణ చేసి పేద రైతులకు న్యాయం జరిగేలా చూడాలి.

-జి.రామకృష్ణ, ముస్తాబాద, కృష్ణాజిల్లా

## సైబర్ వల

ఈమధ్య కొందరు మోసగాళ్లు కేవైసి (నో యువర్ కస్టమర్) డిటేయిల్స్ అప్‌డేట్ చేసుకోవాలని లింకులు పంపిస్తూ, లేదంటే బ్యాంక్ అకౌంట్ బ్లాక్ అవుతుందని భయపెడుతూ బురిడి కొట్టిస్తున్నారు. పొరపాటున ఎవరైనా ఆ లింకులు తెరచి తమ వివరాలు పొందుపరిచిన వెంటనే వారి ఖాతాలోని డబ్బులు కాజేస్తున్నారు. కాబట్టి ప్రజలందరూ అప్రమత్తంగా ఉండి. ఆ మాయగాళ్ల వలలో పడకుండా జాగ్రత్తగా ఉండాలి.

-ఎన్. కృష్ణ, హైదరాబాద్

## ఆత్మవిమర్శ చేసుకోవాలి

సుప్రీంకోర్టు ఆదేశాలకు అందరూ కట్టుబడి ఉండాలని మంత్రి ఆదిమూలపు సురేష్ సెలవిచ్చారు. నిజమే. మన ప్రజాస్వామ్య వ్యవస్థలో కోర్టు ఆదేశాలను ధిక్కరించే హక్కు ఎవరికీ లేదు. మరి ఈ రోజు రాష్ట్రహైకోర్టు ఇచ్చినఆదేశాలను అమలు చేయక పోవడంతో రాష్ట్రప్రభుత్వంపై కోర్టుధిక్కరణ కేసులు నాలుగు వేలకు పైగా నమోదు అయ్యాయి. అలాగే పలు సందర్భాల్లో రాష్ట్ర పోలీసులు, ఇతర శాఖల అధికారులు సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశాలకు వ్యతిరేకంగా తప్పుడు సెక్షన్లతో కేసులు నమోదు చేస్తూఅధికార దుర్వినియోగానికి పాల్పడుతున్న వైనాలు రోజూ పత్రికల్లో చూస్తున్నాం. తాజాగా సుప్రీంకోర్టు వివేకానందరెడ్డి హత్యకేసువిచారణ రాష్ట్రంలో సవ్యంగాజరగని పరిస్థితి ఉందని తెలంగాణ సి.బి.ఐకోర్టుకుబదిలీచేసింది.అంటే రాష్ట్రంలో పాలన నిష్పక్షపాతంగా జరగడంలేదన్నది సుప్రీంకోర్టుఆదేశాలతో మరోసారి స్పష్టమైనది. దీనిపై మంత్రి ఏమి వివరణ ఇవ్వగలరు?

-గరిమెళ్ల రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

## కళకళలాడనున్న కల్యాణ మండపాలు

మూడు నెలల విరామం తర్వాత వివాహాలు, గృహప్రవేశాలు వంటి శుభకార్యాలకు ముహూర్తాలు రావడంతో ఊరూవాడసందడి మొదలైంది. కార్తీకమాసంలో మూఢాలు రావడంతో శుభ కార్యాలు నిలిచిపోయాయి.డిసెంబర్‌లో మార్గశిరమాసం ప్రారంభం కావడంతో అన్నిప్రాంతాల్లో వివాహశోభ సంతరించుకుంది.దీంతో రెండు తెలుగురాష్ట్రాల్లో లక్షలాదివివాహాలు జరగనున్నాయి.డిసెంబరు 12నుంచి 18 వరకు కళ్యాణాలకు మంచి ముహూర్తాలు ఉన్నాయి. దివ్యమైన ముహూర్తాలు ఉండడంతో ఇప్పటికే ఊపందుకున్న వస్త్ర, బంగారు వ్యాపారానికి తోడు కళ్యాణ మండపాలు, పూజారులు, క్యాటరింగ్‌లు అద్దె వాహనాలు, ఫొటోగ్రాఫర్లు వీడియో గ్రాఫర్లకు డిమాండ్ పెరిగింది. దుకాణాలు కొనుగోలుదారులతో కిటకిటలాడుతున్నాయి.

-చల్లా చంద్రశేఖర్‌రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

## అతిథిగృహాలు నిర్మించాలి

ప్రతి మండల కేంద్రంలో అతిథిగృహాలు ఏర్పాటు చేయడానికి ప్రభుత్వ యంత్రాంగం కృషిచేయాలి. జిల్లాస్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులు, మంత్రులు మండల కేంద్రాలకు వస్తే వారు కాసేపు సేదతీరడానికి, విశ్రాంతితీసుకోవడానికి, అలాగే ప్రజలు అధికారులను ప్రజాప్రతినిధులను కలవడానికి తమ సమస్యలు విన్నవించుకోవడానికి ఈ అతిథిగృహాలు ఉపయోగపడతాయి. ప్రజలకు ఉపయోగపడే అతిథి గృహాల నిర్మాణం కోసం అధిక నిధులు విడుదల చేయాలి.

-షేక్ అస్లాం షరీఫ్, శాంతినగర్

# కాలుష్యాన్ని అరికట్టడం సాధ్యమయ్యేనా?

**పర్యావరణ పరిరక్షణ ఒక మహోన్నతమైన బాధ్యతగా స్వీకరించాలి. ప్రజలకు అవగాహన కలిగించడం, నినాదాలతో హోరెత్తించడం వంటి ప్రచారాలకు స్వస్తి చెప్పి, ప్రభుత్వాలే కాలుష్యానికి కారణభూతమవుతున్న పరిశ్రమల విషయంలో తగిన చర్యలు తీసుకోవాలి. ప్లాస్టిక్ వాడకంపై ప్రజలపై ఆంక్షలు విధించడం వలన ప్రయోజనం శూన్యం. ప్రభుత్వాలే ప్లాస్టిక్ తయారీ యూనిట్ల మూసివేతకు నడుంబిగించాలి. ఆచరణ లేని ఆర్భాటాలు, పొంతనలేని ప్రకటనల వలన ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా ఫలితం మాత్రం ఏమీ ఉండదు. ప్రభుత్వాల సంకల్పంతోనే కాలుష్య భూతాన్ని తరిమికొట్టడం సుసాధ్యం కాగలదు.**



సుంకవల్లి సత్తిరాజు

మనం తినే తిండి, పీల్చే గాలి, తాగేనీరు, ఇలా ఒకటేమిటి సర్వత్రా కాలుష్యమే తాండవిస్తున్నది. కాలుష్య కారకాల మధ్య జీవిస్తూ తెలిసి తెలిసి అనారోగ్యాన్ని మన శరీరంలోకి ఆహ్వానిస్తున్నాం. కావలసిన వస్తువులను అంగడిలో కొనుక్కుని, తనవితీరా తిని ఆస్వాదించే రోజులు గతించాయి. అంగట్లో కాలుష్యాన్ని ఖరీదుపెట్టి మన ముంగిట్లో పెట్టుకుని ఆనందించే రోజులను ఆస్వాదించడం చూస్తున్నాం. మన చుట్టూ ఉన్న పరిసరాలు,నివసిస్తున్న వాతావరణం, మనం అనుభవిస్తున్న సుఖసౌఖ్యాల వెనుక కాలుష్య భూతం కోరలు చాపి మనల్ని మృత్యువు ఒడిలో చేర్చడానికి సంసిద్ధంగా ఉన్న విషయాన్ని గ్రహించలేకపోతున్నాం. సహజమైన జీవన పద్ధతులను త్యజించి, కృత్రిమ జీవన విధానంలో స్వర్గాన్ని అన్వేషిస్తున్నాం.భవిష్య తరాలను ప్రమాదంలోకి నెట్టేస్తున్నాం. కాలుష్యాన్ని భరిస్తూనే కాలుష్యాన్ని, దాని వలన కలిగే దుష్పరిణామాలను నిరోధించడానికి, కనీసం కాలుష్య ప్రభావాన్ని కనీస స్థాయికి తగ్గించడానికి ప్రయత్నించకపోవడం కేవలం మానవ వైఫల్యమే. ప్రమాదాన్ని తెలిసి తెలిసి ఆహ్వానించడం దిగజారిన మానవ ఆలోచనలకు నిదర్శనం. 'ధరణికి గిరి భారమా, గిరికి తరువు భారమా?'అనే పాత సినిమా పాట నేటికీ జనం నోళ్లలో నానుతూనే ఉంది. ధరణిపై ఉన్న సకల జీవరాశులను, నిర్జీవ పదార్థాలను భూమి తన ఒడికి చేర్చుకుని ఈ అనంతమైన కాలవాహినిలో మనుగడ కొనసాగిస్తున్నది. అయితే ప్రకృతిలో పెరిగేకాలుష్యాన్ని మాత్రం భరించేశక్తి మాత్రం ఇక భూమికి లేదు. ఎన్నో జీవరాశులు కాలుష్యానికి బలైపోతూనే ఉన్నాయి. పెరిగిన జనాభా భూతలానికి బరువు కారాదు. మానవ అవసరాలు పర్యావరణానికి చేటు కారాదు. పెరుగుతున్న శాస్త్ర విజ్ఞానంమానవ మనుగడకు సోపానం కావాలి తప్ప కొండనాలుకకు మందువేస్తే ఉన్న నాలుక ఊడిన చందంగా మారకూడదు. ప్రస్తుతం నాగరికత పెరిగింది. విజ్ఞానం వెల్లివిరిసింది. విజ్ఞానంతో పాటు స్వార్థచింతన పెరిగింది. స్వలాభాపేక్షతో స్వయం కృతాపరాధానికి పాల్పడి, ప్రకృతిని వికృతంగా మార్చే ప్రక్రియకు నాంది పలికిన ఫలితమే పెరిగిన కాలుష్యం. ప్రకృతి ప్రకోపం. కాలుష్యం మితిమీరి, జనజీవనాన్ని అధోగతిపాలు చేస్తున్నది.హాని కారకమైన పదార్థాలు పరిమితికి మించి పర్యావరణంలోకి ప్రవేశించే ప్రక్రియను స్థూలంగా కాలుష్యం అని నిర్వచించవచ్చు. కాలుష్యం అనేక రూపాల్లో మానవాళిని కబళిస్తున్నది. కాలుష్యం లేని చోటంటూ ధరాతలంలో మచ్చుకైనా కానరాదు. మనమంతా కాలుష్యానికి ఖరీదుకట్టి కొని తెచ్చుకుంటున్నాం.జలకాలుష్యం, వాయు కాలుష్యం, శబ్దకాలుష్యం, కాంతి కాలుష్యం ఇత్యాది కాలుష్యాలన్నీ మానవ ఆయుఃప్రమాణాన్ని అమాంతం తగ్గించేస్తున్నాయి. ప్రకృతిని పరిహసించి, పర్యావరణాన్ని హరించి భూతలంపై జీవ సమతుల్యాన్ని దెబ్బతీసిన మానవుడు తన వినాశనాన్ని తానే కొని తెచ్చుకోవడం విడ్డూరం. పారిశ్రామీకరణ ఫలాలు ఉపాధికి మార్గాలు. అదే సందర్భంలో పారిశ్రామిక కాలుష్యం పెరగడం అవాంఛనీయ పరిణామాలకు మూలం కావడం అవాంఛనీయం. ప్రపంచంతోపాటు భారతదేశం కూడా ప్రగతి పథంలో దూసుకుపోతున్నది. దేశంలో జనాభా విపరీతంగా పెరిగింది.కాలుష్యం కూడా అదే నిష్పత్తిలో పెరుగుతున్నది. కాలుష్యాన్ని అరికట్టకపోతే సంభవించే పరిణామాలు ఊహాతీతం.పూర్వకాలంలో ఇప్పుడున్నజనాభా లేదు. జనసాంద్రత తక్కువగా ఉండేది. శాస్త్ర విజ్ఞానం పెరిగింది. వైద్య సదుపాయాలు అందుబాటులోకి వచ్చాయి.మరణాల సంఖ్య తగ్గింది. జనాభా విపరీతంగా పెరిగింది. పెరిగిన జనాభాకు సరిపడా ఆహారోత్పత్తి జరగాలంటే వ్యవసాయంలో విప్లవాత్మక మార్పులు రావాలని శాస్త్రవేత్తలు, ప్రభుత్వాలు ఆలోచించాయి.



అందుకు తగ్గట్టుగానే అధిక దిగుబడుల కోసం ఎరువులు, రసాయనాలు కనిపెట్టబడ్డాయి. వ్యవసాయం, పాడి పరిశ్రమలతోపాటుగా ప్రజలకుఉపాధి కల్పన కోసం అత్యంత వేగవంతంగా పారిశ్రామీకరణ జరిగింది. పారిశ్రామీకరణ వలన ఉపాధి అవకాశాలు పెరిగాయి. ఇదే సందర్భంలో పరిశ్రమల వలన కాలుష్యం పెరిగింది. పరిశ్రమల్లో భద్రతా ప్రమాణాలు గాలికి వదిలేయడం వలన అనేక ప్రమాదాలు జరుగుతున్నాయి. ఎంతోమంది ప్రజలు మృత్యువాత పడుతున్నారు.1984వ సంవత్సరం డిసెంబరు 2వ తేదీన భోపాల్‌లోని యూనియన్ కార్బైడ్ ఇండియా లిమిటెడ్ రసాయనిక సంస్థలో సంభవించిన ప్రమాదకరమైన 'మిక్' గ్యాస్ లీకేజీ వలన వేలాదిమంది ప్రాణాలు కోల్పోయారు. లక్షలాదిమంది బాధితులుగా మిగిలిపోయారు. 'భోపాల్ ట్రాజెడీ, లేదా భోపాల్ ఇండస్ట్రియల్ డిజాస్టర్'గా పిలవబడే ఈ మానవ తప్పిద పారిశ్రామిక విపత్తును గుర్తుచేస్తూ భవిష్యత్తులో ఇలాంటి దుర్ఘటనలు సంభవించకుండా ముందు జాగ్రత్తలు తీసుకోవడంలో ముందుండాలనే సంకల్పంతో భారత ప్రభుత్వం ప్రతీ యేటా జాతీయ కాలుష్య దినోత్సవం జరపాలని నిర్ణయించింది. కేవలం గ్యాస్ దుర్ఘటన మాత్రమే కాదు హానికారక పదార్థాలవలన కాలుష్యం పెరిగి ప్రజలకు ప్రాణసంకటంగా మారుతున్ననేపథ్యంలో కాలుష్యాన్ని అరికట్టవలసిన బాధ్యతను గుర్తుచేయడమే జాతీయ కాలుష్య దినోత్సవ ప్రధానోద్దేశ్యం. వాతావరణంలో పెరుగుతున్న కాలుష్యానికి గ్రీన్‌హౌస్ వాయువుల శాతాన్ని తగ్గించాలి. క్లోరో ఫ్లోరో కార్బన్లు, హైడ్రో ఫ్లోరో కార్బన్లు కాలుష్యానికి కారకాలవుతున్నాయి. వాయుకాలుష్యం వలన వాతావరణ సమతుల్యం దెబ్బతింటున్నది.బొగ్గు,సహజవాయువు, పెట్రోలియం మొదలైనవి హైడ్రోజన్, కార్బన్‌లతో కూడిన శిలాజ ఇంధనాలు. ఇవి తరిగిపోయే ఇంధన వనరులు. వీటివలన ఏర్పడే కాలుష్యాన్ని నివారించాలి.సౌరశక్తి వినియోగాన్ని పెంచాలి. అలాగే అణువ్యర్థాలను, రేడియో ధార్మికతను తగ్గించాలి. రేడియేషన్ అనేక జీవరాశుల అంతానికి నాందిపలికింది. జీవవైవిధ్య పరిరక్షణలో విఫలం కావడం, మానవ స్వార్థం వలన ఇతర జీవరాశులు అంతం కావడం, అడవులను నరకడం వలన వన్యప్రాణులు నశించడం, పచ్చదనాన్ని చంపేసి, ప్రకృతిని విచ్ఛిన్నం చేసి, పర్యావరణాన్ని కాలుష్యభరితం చేయడం క్షమార్హం కాదు.సమస్యలు ఎదురైనప్పుడల్లా ప్రపంచస్థాయి సంస్థలు,ప్రభుత్వాలు ఆయా సమస్యలపై ప్రజలను చైతన్యం చేయడానికి ప్రయత్నించడం చూస్తున్నాం. సమస్యలను సృష్టించింది ప్రజలు కాదు.ముందూ వెనుకా ఆలోచించకుండా, రాబోయే పరిణామాలను లెక్క చేయకుండా నూతన ఆవిష్కరణల పేరుతో వ్యాపార దృక్పథంతో ప్రజలను ఆకర్షింపచేయడం,ఆధునికత్వం పేరుతో అడ్డమైన రసాయనిక ఉత్పత్తులను తయారు చేయడం, ఆహారపదార్థాలను,పాల ఉత్పత్తులను, పండ్లను ఆధునిక పద్ధతుల్లో హానికారక పదార్థాలతో మిళితం చేసి, ప్రజల ముంగిట్లోకి తీసుకురావడం వలన జరిగే అనర్థాలను ప్రభుత్వాలు ముందేగ్రహించి వాటికి అనుమతులు నిరాకరించాలి. ప్రజల్లో అవగాహన కలిగించడం కన్నా ప్రభుత్వాలే శీఘ్రగతిన స్పందించి అనర్థాలకు అడ్డుకట్ట వేయాలి. కాలుష్యాన్ని వెదజల్లే పరిశ్రమలను నిలువరించాలి. వ్యర్థ పదార్థాలను రీసైక్లింగ్ చేసి, పునర్వినియోగం దిశగా చర్యలు చేపట్టాలి. వాయు, జల,శబ్దకాలుష్యాలతోపాటు ఇతర కాలుష్యాలను అరికట్టాలి. పచ్చదనం వైపు ప్రజలను ఆకర్షింపచేయాలి. మొక్కల పెంపకాన్ని నిత్యజీవితంలో ఒక భాగం చేయాలి. అప్పుడే కాలుష్యం అరికట్టడం సులభతరం అవుతుంది. అభివృద్ధి అంటే ఆకాశహర్మ్యాలు కాదు. ఆధునిక జీవనశైలి అసలే కాదు. ప్రజల పరిపూర్ణఆరోగ్యంతో, రసాయనాలు లేని ఆహారాన్ని తింటూ, పరిశుభ్రమైన తాగునీటితో, కాలుష్యం లేని వాతావరణంలో జీవించడమే నిజమైన అభివృద్ధి. కాలుష్యం ఏ రూపంలో ఉన్నా ప్రమాదమే. అందుచేత కాలుష్యరహితమైన భారతానికి నాంది పలకాలి. స్వచ్ఛభారత నిర్మాణానికి పునాదులు వేయాలి. ఈ ఆధునిక యుగంలో కూడా పెరిగిన కాలుష్యాన్ని అరికట్టలేకపోవడం మానవ తప్పిదం. ఇకనైనా ప్రజలు, ప్రభుత్వాలు యంత్రాంగాలు మేల్కొని భావితరాలకు కాలుష్యరహిత వాతావరణాన్ని కానుకగా అందివ్వాలి. పర్యావరణ పరిరక్షణ ఒక మహోన్నతమైన బాధ్యతగా స్వీకరించాలి. ప్రజలకు అవగాహన కలిగించడం, నినాదాలతో హోరెత్తించడం వంటి ప్రచారాలకు స్వస్తి చెప్పి, ప్రభుత్వాలే కాలుష్యానికి కారణభూతమవుతున్న పరిశ్రమల విషయంలో తగిన చర్యలు తీసుకోవాలి. ప్లాస్టిక్ వాడకంపై ప్రజలపై ఆంక్షలు విధించడం వలన ప్రయోజనం శూన్యం. ప్రభుత్వాలే ప్లాస్టిక్ తయారీ యూనిట్ల మూసివేతకు నడుంబిగించాలి. ఆచరణ లేని ఆర్భాటాలు, పొంతనలేని ప్రకటనల వలన ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా ఫలితం మాత్రం ఏమీ ఉండదు. ప్రభుత్వాల సంకల్పంతోనే కాలుష్య భూతాన్ని తరిమికొట్టడం సుసాధ్యం కాగలదు. ●

# సామాజిక మాధ్యమాలకు బానిసలవుతున్న యువత

కామిడి సతీష్‌రెడ్డి

నేడుయువత సామాజిక మాధ్యమాల బారిన పడి విలువైన భవిష్యత్‌ని సర్వనాశనం చేసుకుంటూ ఉన్నారు. కొంత మందికి క్రికెట్ పిచ్చి. స్నేహితులతో కలిసి ఐపిఎల్‌లో ప్రతి క్రికెట్ మ్యాచ్ తిలకించిన తర్వాత సెల్‌ఫోన్లో ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్‌లోకి ప్రవేశించి పందేలు కట్టడం ప్రారంభించడం జరుగుతుందని ఆరోపణలు వినవస్తూఉన్నాయి. ఆరంభంలో నగదురావడంతో మరింత ఉత్సాహం చూపిస్తారు. తరువాత పందేల్లో రూ.వేలనగదు పోగొట్టుకున్న సందర్భాలున్నాయి.తొలుత బంధువులు, తెలిసినవారి వద్ద అప్పులు చేయడం, నగదు కోసం ప్రైవేట్ వ్యాపారుల వద్ద అధిక వడ్డీకి రుణాలు తీసుకున్న తర్వాత బకాయిలు పెరిగిపోవడంతో చోరీలకు దిగి పోలీసులకు చిక్కిపోతూ ఉన్నారు. అరచేతిలో ఇమిడే సెల్‌ఫోన్‌తో సమస్త ప్రపంచాన్ని వీక్షించే అవకాశం వచ్చింది. తాము చదివే కోర్సులకు సంబంధించి సమాచారాన్ని సేకరించి,జ్ఞానాన్ని విస్తృతం చేసుకుంటున్నారు.కొందరు మాత్రం సామాజిక మాధ్యమాలు, క్రికెట్ బెట్టింగులు, ఓటీటీల్లో సినిమాల వీక్షణతో కాలక్షేపం చేస్తూ జీవితాన్ని బలిచేసుకుంటున్నారు.డిగ్రీ, ఇంజినీరింగ్ విద్యార్థులు సెల్‌ఫోన్‌లను ఎక్కువగా వాడతారు. నిద్రపోకుండా తెల్లవారుజామున రెండు, మూడు గంటల వరకు సెల్‌ఫోన్ చూస్తూ గడిపేస్తున్నారు. రాత్రి నిద్రకపోకపోవడం వల్ల ఉదయం తరగతి గదిలో మత్తుగాఉండి అధ్యాపకులు చెప్పేపాఠాలు వారికి అర్థం కావడం లేదు. ఏకాగ్రత దెబ్బతిని చదువుపై దృష్టి కేంద్రీకరించలేకపోతున్నారు. అనారోగ్య సమస్యలు తలెత్తుతున్నాయి. కరోనా లాక్‌డౌన్ కారణంగా ఇంట్లోనే ఉండాల్సి రావడం, ఖాళీ సమయం ఎక్కువగా లభించడంతో యువత ఓటీటీలు, యాప్‌లు చూడటానికి అలవాటుపడ్డారు. ఓటీటీలో కొత్త సినిమాలు, వెబ్ సిరీస్‌ల్లో అశ్లీల సన్నివేశాలు, సంభాషణలు



నేరుగా ప్రసారమవుతున్నాయి. ప్రస్తుతం ఎలాంటి సెన్సార్‌షిప్ లేకపోవడంతో వీటిని చూసి పిల్లలు, యువత పాడైపోతున్నారని సామాజికవేత్తలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. హింసాత్మక, లైంగిక కార్యకలాపాల దృశ్యాలు నేరుగా ప్రసారం అవుతుండడంతో యువత తీవ్రంగా ప్రభావితమై చెడిపోతున్నారు. విద్యార్థులు ఏకాగ్రత దెబ్బతిని సరిగాచదువుపై దృష్టిసారించలేకపోతున్నారు. తలనొప్పి,కంటిచూపు ఇతర అనారోగ్య సమస్యలు చుట్టుముడుతున్నాయి. యాంత్రిక జీవనంలో సంస్కృతి, సంప్రదాయాలు మరిచిపోతున్నారు. నైతిక విలువలు, ప్రమాణాలు దిగజారిపోయి అడ్డదారులు తొక్కుతున్నారు.గంజాయి,మత్తుపదార్థాలు, మద్యం అక్రమ రవాణా చేస్తూ పోలీసులకు చిక్కుతున్నారు. జల్సాలకు అలవాటుపడి ఈ దందాలోకి దిగినట్లు పోలీసుల విచారణలో తేలింది. ఎనిమిది నుంచి పది గంటలు స్మార్ట్‌ఫోన్లు, ల్యాప్‌టాప్‌లు,ట్యాబ్‌లలో సినిమాలు, వీడియోలు చూడడంవల్ల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం పడుతోంది. పిల్లలు, యువతలో అనారోగ్య సమస్యలు తలెత్తుతున్నాయి.తలనొప్పి, కంటి చూపు సమస్యలు వస్తున్నాయి. మానసిక కుంగుబాటుకు లోనవుతున్నారు. మత్తు పదార్థాల సేవనానికి అలవాటుపడి బానిసలై నగదు కోసం నేరాలకు దిగడం చాలా ఆందోళనకరం. ఆన్‌లైన్ బెట్టింగ్‌లు వచ్చిన తర్వాత పోలీసులు నిఘాపెట్టి పట్టుకోవడం కష్టసాధ్యంగా మారింది.ఐపిఎల్ సమయంలో పెద్దఎత్తున బెట్టింగ్‌లలోయువత భారీఎత్తున నగదు పోగొట్టుకున్నారు. రూ.లక్షల అప్పుచేసి తీర్చలేక బలవన్మరణాలకు పాల్పడుతూ తల్లిదండ్రులకు పుత్రశోకాన్ని మిగుల్చుతున్నారు.సెల్‌ఫోన్‌ను సద్వినియోగం చేసుకుంటే ఎన్నో కొత్త విషయాలు తెలుసుకోవచ్చు.విద్యార్థులు,యువత పలురకాల ఆటలుఆడేలా తల్లిదండ్రులు ప్రోత్సహించాలని నిపుణులు సూచిస్తున్నారు.యోగ,ధ్యానం సాధన చేయించడం ద్వారా ఏకాగ్రత సాధిస్తారు.పిల్లల నడవడికపై ప్రత్యేకదృష్టిపెట్టి దారితప్పకముందే వారు సన్మార్గంలో నడిచేలాచూడాలి. తల్లిదండ్రులు పిల్లలకు మాత్రం తగిన సమయం కేటాయించాలి. ●

# ఒక్క చాన్స్, ఆఖరిచాన్స్ జనం ఎటువైపు?

కైలసాని శివప్రసాద్

ఆంధ్రప్రదేశ్ శాసనసభ సాధారణ ఎన్నికలకు పదహారు నెలల సమయం ఉండగానే అధికార,ప్రతిపక్ష పార్టీల ప్రచారం ఎన్నికల సంగ్రామాన్ని తలదన్నే విధంగా ఉంది. తమ మేనిఫెస్టోలో పొందుపరిచిన అంశాలలో 98 శాతం ఇప్పటికే నెరవేర్చామని, అలాగే హామీ ఇవ్వని అనేక పథకాలు ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చాను కనుక తనకు మరో అవకాశం కల్పించమని అధికార వై.యస్.ఆర్ కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి ప్రజలను కోరుతున్నారు. తనకు ఇవే చివరి ఎన్నికలు కనుక 'లాస్ట్ చాన్స్' ఇవ్వమని, ప్రధాన ప్రతిపక్షమైన తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు,జగన్ మోహన్ రెడ్డి పాలనలో రాష్ట్రం అన్ని రంగాలలో వైఫల్యం చెందింది కనుక తనకు 'ఒక్క చాన్స్' ఇస్తే రాష్ట్రాన్ని బాగుచేస్తానని, జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్‌లు ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నారు. జగన్‌మోహన్ రెడ్డి, నారా చంద్రబాబు నాయుడుల విజ్ఞప్తిలపై ఎప్పుడు, ఎలా స్పందించాలో ప్రజలకు సుస్పష్టంగా తెలుసు. జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ విజ్ఞప్తి చేస్తున్న 'ఒక్క చాన్స్'పైనే ప్రజలలో అనేక సందేహాలు ఉన్నాయి. జనసేనాని తీసుకుంటున్న స్థిరత్వం లేని నిర్ణయాలు, అనుసరిస్తున్న పరిణితి చూపని వ్యూహాలు ప్రధాన కారణంగా తెలుస్తుంది. ఒంటరిగా పోటీ చేసి అధికారంలోకి వచ్చే శక్తి జనసేనానికి లేకపోవచ్చు. కానీ ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజకీయాల్లో పవన్ కళ్యాణ్ కేంద్ర బిందువుగా మారారు. అదే సమయంలో అధికార, ప్రతిపక్ష పార్టీల భవిష్యత్తు పవన్ కళ్యాణ్ రాజకీయంగా తీసుకునే నిర్ణయంపై ఆధారపడి ఉన్నట్లు రాష్ట్ర రాజకీయాలు తేటతెల్లం చేస్తున్నాయి.అధికార వై.ఎస్.ఆర్ కాంగ్రెస్ పార్టీతో జనసేనాని పొత్తు పెట్టుకునే ప్రసక్తి లేదు. కానీ పవన్ కళ్యాణ్ తెలుగుదేశం పార్టీతో పొత్తుపెట్టుకుంటే అధికార వై.యస్.ఆర్ కాంగ్రెస్‌పార్టీ 2024 ఎన్నికల్లో ఇబ్బందులు ఎదుర్కోవడం తథ్యం అని, అదేవిధంగా జనసేన పార్టీ ఒంటరిగా కానీ, లేక బిజెపితో కలిసి పోటీచేసినా ముక్కోణపు పోటీలో తిరిగి జగన్‌మోహన్ రెడ్డికి లబ్ధి చేకూరే అవకాశం ఎక్కువగా ఉంటుంది అని ప్రజలలో రకరకాలుగా వార్తలు షికార్లు చేస్తున్నాయి.పవన్ కళ్యాణ్ వలన ఎవరు అధికారంలోకి వస్తారు? ఎవరు అధికారంలోకిరారు? అని ప్రజల్లో విస్తృతంగా చర్చలు జరుగుతున్నాయి. కానీ జనసేనాని అధికారంలోకి వస్తారు అని ప్రజలలో చర్చలు జరుగుతున్న దాఖలాలు మచ్చుకైనా లేవు. ఇది ఒక విధంగా జనసేనాని స్వయంకృతార్థంగానే భావించవచ్చు. పవన్ కళ్యాణ్ జనసేన పార్టీ స్వయంగా స్థాపించిన నాటి నుంచి పరిపూర్ణ రాజకీయ నేతగా పరిణతి ప్రదర్శించి ఉంటే 2024లో జరగబోయే ఎన్నికల్లో కచ్చితంగా అతనే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలకు ప్రత్యామ్నాయంగా కనిపించేవారు.2014 ఎన్నికల నుంచి నేటివరకు తాను ముఖ్యమంత్రి అయి ప్రజలకు సేవచేయాలి అనేదానికన్నా జగన్మోహన్ రెడ్డిని రాజకీయంగా దెబ్బతీయాలి అనే విధంగా జనసేనాని రాజకీయాలు చేస్తున్నారు. ఈ పరిణామం చంద్రబాబు నాయుడుకు లబ్ధి చేకూరే విధంగా తయారయింది.దీనితో చంద్రబాబునాయుడు బినామీగా పవన్ కళ్యాణ్ విమర్శలు ఎదుర్కోవాల్సి వస్తుంది. పవన్ కళ్యాణ్ రాజకీయ ఎదుగుదలకు ఇదే శరాఘాతంగా మారింది అని కచ్చితంగా చెప్పవచ్చు. ఒక్క చాన్స్ అడిగే ముందు జనసేనాని ప్రజలకు అనేక విషయాలలో సుస్పష్టత ఇవ్వాల్సి ఉంది. 2024 ఎన్నికలో జనసేనాని ఒంటరిగా పోటీ చేస్తారా? లేక ఇతర పార్టీలతో కలిసి పోటీ చేస్తారా? ఇతర పార్టీలతోకలిసి పోటీచేస్తే ఏ పార్టీతో కలిసి పోటీ చేస్తారు? ఆ పార్టీ జనసేనాని ముఖ్యమంత్రి అభ్యర్థిగా ఒప్పుకుంటారా? బిజెపితో కలిసి పోటీ చేస్తే ఆంధ్రప్రదేశ్‌లో ఆ పార్టీ పరిస్థితి దృష్ట్యా పవన్‌కళ్యాణ్‌ను ముఖ్యమంత్రి అభ్యర్థిగా ఒప్పుకునే అవకాశం ఉంటుంది. గత నాలుగు దశాబ్దాలుగా గ్రామ గ్రామానా విస్తరించి భారతదేశంలోనే అత్యధిక కార్యకర్తల బలం కలిగిన ప్రాంతీయ పార్టీ తెలుగుదేశం పార్టీ. అదే విధంగా భారతదేశంలో సుప్రసిద్ధ నేతగా పేరుగాంచి 14 సంవత్సరాలు ముఖ్యమంత్రి, 13 సంవత్సరాలు ప్రతిపక్ష నేతగా,మంత్రిగా వెరసి నాలుగు దశాబ్దాలకుపైగా సుదీర్ఘరాజకీయ, పాలనా అనుభవం కలిగిన నారా చంద్రబాబునాయుడు తెలుగుదేశం పార్టీకి అధ్యక్షునిగా వ్యవహరిస్తున్నారు. తెలుగుదేశం పార్టీ పవన్ కళ్యాణ్‌కు ఏ ప్రాతిపదికన కొద్దికాలమైనా ముఖ్యమంత్రి పదవి ఇచ్చేందుకు ఒప్పుకుంటుంది. తనకు ముఖ్యమంత్రి పదవి రాకున్నా పర్వాలేదు జగన్ మోహన్ రెడ్డిని తిరిగి అధికారంలోకి రానీయకుండా తెలుగుదేశం పార్టీతో చేతులుకలపాలి అని పవన్ కళ్యాణ్ భావించవచ్చు. దానికి పవన్‌కళ్యాణ్‌ను ఆరాధ్యదైవంగా భావిస్తూ ముఖ్యమంత్రిగా చూడాలని భావిస్తున్న అభిమానులు, పవన్‌ను బలపరిచే స్వీయసామాజికవర్గం ఒప్పుకుంటుందా?2019 ఎన్నికల సమయంలో చంద్రబాబు నాయుడు పాలనపై పవన్ కళ్యాణ్ ఘోరంగా విమర్శనాస్త్రాలు సంధించారు. ఒకవేళ చంద్రబాబుతో పొత్తుపెట్టుకుంటే ఇంతలోనే చంద్రబాబునాయుడు ఎలా సచ్ఛీలుడు అయ్యారో ప్రజలకు చెప్పవలసిన బాధ్యత కూడా జనసేనానిపై ఉంటుంది. ప్రజల్లో ఉన్న ఇటువంటి అనేక సందేహాలపై సుస్పష్టత ఇచ్చిన తరువాత'ఒక్క చాన్స్' అడిగినప్పుడే పవన్ కళ్యాణ్ రాజకీయ పరిపక్వత ప్రజలకు తెలుస్తుంది. అదే సమయంలో ప్రజలను ఒక్క చాన్స్ అడగాలంటే కచ్చితంగా రాష్ట్రంలో ఉన్న 175నియోజకవర్గాల్లో పార్టీని గ్రామస్థాయి వరకు విస్తరింపచేయవలసిన అవశ్యకత ప్రతి రాజకీయ పార్టీపై ఉంటుంది అనే విషయం జనసేనాని గ్రహించాలి. అదేవిధంగా భారతీయ జనతా పార్టీ లాంటి బలమైన జాతీయ పార్టీ నామమాత్రం బలం కలిగిన జనసేన లాంటిప్రాంతీయ పార్టీలకు రోడ్‌మ్యాప్ ఇచ్చి ప్రోత్సహిస్తుందనుకోవడం కచ్చితంగా భ్రమే. కనుక ఇటువంటి విషయాలను గ్రహించి, ప్రజలకుసేవ చేయాలని తలంపు తగ్గట్టు ప్రణాళికాబద్ధంగా ప్రజామోదం పొందే రాజకీయాలు చేసినప్పుడే ఈ రాష్ట్రానికి తద్వారా జనసేనానికి మేలు జరిగే అవకాశం ఉంటుంది.●


ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# ఎన్నికల వేళ గుజరాత్‌లో అందరినీ ఆకర్షిస్తున్న జంబో ఫ్యామిలీ

**గాంధీనగర్, డిసెంబరు 1:** దేశంలో గతంతో పోల్చితే ఇప్పుడు ఉమ్మడి కుటుంబాల సంఖ్య చాలా తగ్గిపోయింది. అన్నదమ్ముల మధ్య గొడవలు, తండ్రికొడుకుల మధ్య గొడవలు, ఇతర కుటుంబ సభ్యుల మధ్య గొడవలతో ఉమ్మడి కుటుంబాలు విచ్ఛిన్నమవుతున్నాయి. కానీ గుజరాత్‌లోని సోలంకి మహా కుటుంబం వాటన్నింటికి అతీతంగా నిలిచింది. ఈ ఉమ్మడి కుటుంబంలో 81 మంది ఉన్నారంటే నమ్మశక్యం కాదు. క్రమేజ్ ప్రాంతానికి చెందిన ఈ జంబో ఫ్యామిలీ ఐకమత్యానికి, అప్యాయతానురాగాలకు నిదర్శంగా నిలుస్తోంది. అంతేకాదు గుజరాత్ అసెంబ్లీ ఎన్నికల్లో ఈ అతి భారీ కుటుంబం అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. ఈ కుటుంబంలో 60 మంది ఓటర్లు ఉండటం విశేషం. అతిపెద్ద వయసు కలిగిన ఓటరు 82 ఏళ్ల శ్యామ్ జీ భాయ్ కాగా అందరిలో చిన్న వయసున్న ఓటరు 18 ఏళ్ల పార్థ్, వేదాంత్‌లే. నేడు గుజరాత్‌లో ఎన్నికల పోలింగ్ కావడంతో సోలంకి కుటుం సభ్యులు అనే వాహనాల్లో నవగ్రామ్‌లోని పోలింగ్ బూత్‌కు



వెళ్లారు. దీనిపై ఈ కుటుంబ సభ్యుల్లో ఒకరైన ఘనశ్యామ్ స్పందిస్తూ, తమ కుటుంబంలో పెళ్లికి అందరం ఎలా హాజరవుతామో, ఓటింగ్ ప్రక్రియలోనూ అంతే ఉత్సాహంతో పాల్గొంటామని చెప్పారు. ఈ కుటుంబం కమ్మరి పని చేస్తుంటుంది. వీరి స్వస్థలం బొటాద్ ప్రాంతంలోని లఃయాని గ్రామం కాగా 1985లో వీరు సూరత్‌లోని క్రమేజ్‌కు వలస వచ్చారు. ఇప్పటికీ ఈ కుటుంబంలోని వారి సంఖ్య 96 అని చెప్పుకోవాలి. ఈ జంబో ఫ్యామిలీ జ్యోతి బ్రాండ్ పేరిట వ్యవసాయ పనిముట్లు తయారు చేస్తుంటుంది. ఇక ఈ కుటుంబంలో ఆరు పదుల ఓట్లు ఉండటంతో రాజకీయ పార్టీలు ప్రత్యేక దృష్టి పెట్టాయని వేరే చెప్పనక్కరలేదు. అయితే తాము ఎలాంటి ప్రలోభాలకు లొంగబోమని, బలమైన దేశ నిర్మాణం కోసం తాము ఓటు వేస్తామని, అందరం కలసి చర్చించుకుని ఒకే పార్టీకి ఓటు వేస్తామని ఆ కుటుంబానికి చెందిన భవేశ్ తెలిపారు. కాగా ఈ కుటుంబంలోని వారు అత్యధికులు ఒకే ఇంట్లో ఉంటారు. కొందరు కుర్రాళ్లు మాత్రం పెళ్లిళ్లు అయ్యాక ఇంట్లో స్థలం చాలకపోవడంతో వేరే ఇళ్లలో నివసిస్తున్నారట.



## బిల్ క్లింటన్‌కు కరోనా పాజిటివ్


**వాషింగ్టన్, డిసెంబరు 1:** కరోనా మహమ్మారి ప్రభావం తగ్గుముఖం పట్టినప్పటికీ పలు దేశాల్లో కొవిడ్ కేసులు నమోదవుతూనే ఉన్నాయి. తాజాగా అమెరికా మాజీ అధ్యక్షుడు బిల్ క్లింటన్ కరోనా బారిన పడ్డారు. ఈ విషయాన్ని ఆయనే స్వయంగా వెల్లడించారు. తనకు కరోనా పాజిటివ్ నిర్ధారణ అయిందని ఆయన ట్వీట్ చేశారు. అయితే కరోనా లక్షణాలు స్వల్పంగా ఉన్నాయని ప్రస్తుతం తాను బాగానే ఉన్నానని, ఇంటివద్ద తన పనులతో బిజీగానే ఉన్నానని చెప్పారు. వ్యాక్సిన్, బూస్టర్ డోస్ వేయించుకోవడం వల్ల కరోనా తీవ్రత తక్కువగా ఉందని అన్నారు. ప్రతి ఒక్కరూ వ్యాక్సిన్, బూస్టర్ డోసులు వేయించుకోవాలని కోరారు. మనం శీతాకాలంలోకి ప్రవేశించిన నేపథ్యంలో ఇది చాలా ముఖ్యమని చెప్పారు.

## భార్య పేరుపై రూ.1.90 కోట్ల బీమా కారుతో తొక్కి చంపించిన భర్త

**జైపూర్, డిసెంబరు 1:** భార్య పేరున ఉన్న రూ.1.90 కోట్లను కొట్టేయాలని భావించిన భర్త, ఆమెను దారుణంగా హత్యచేయించాడు. రాజస్థాన్‌లో జరిగిన ఈ దారుణ ఘటన తాజాగా వెలుగులోకి వచ్చింది. భార్యను హత్య చేయించేందుకు ఓ రౌడీషీటర్‌తో నిందితుడు ఒప్పందం కుదుర్చుకున్నాడు. అతడు మరో ఇద్దరు స్నేహితులతో కలిసి బైక్‌పై వెళ్తున్న బాధితురాలిని కారుతో ఢీకొట్టి హత్య చేశాడు. భర్త మహేశ్ చంద్ ప్రోద్బలంతో అతని భార్య షాలు, ఆమె కజిన్ కలిసి ద్విచక్ర వాహనంపై సమీపంలోని ఆలయానికి బయలుదేరారు. ఈ క్రమంలో ఓ ఎస్‌యువి వారిని ఢీకొట్టింది. షాలు ఘటనా స్థలంలోనే ప్రాణాలు కోల్పోగా తీవ్రంగా గాయపడిన ఆమె కజిన్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరణించినట్లు పోలీసులు తెలిపారు. చూడ్డానికి ఇది రోడ్డు ప్రమాదంలా కనిపించినా ఆమె కుటుంబసభ్యులు మాత్రం అనుమానించారు. దీంతో వారు పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు ప్రారంభించగా అసలు విషయం వెలుగులోకి వచ్చింది. ఇన్సూరెన్స్ సొమ్ము కోసం భర్తే ఈ కుట్రకు ప్లాన్ చేసినట్లు తేలింది. భార్యది సహజ మరణం అయితే కోటి రూపాయలు మాత్రమే వస్తాయని, అదే ప్రమాదంలో మరణిస్తే రూ.1.90 కోట్లు వస్తాయన్న దుర్బుద్ధితోనే భర్త ఈ కిరాతకానికి పాల్పడినట్లు డిసిపి వందితా రాణా తెలిపారు. భార్యను హత్య చేసేందుకు హిస్టరీ షీటర్ అయిన ముఖేష్ సింగ్ రాథోడ్‌తో రూ.10 లక్షలకు ఒప్పందం కుదుర్చుకుని అడ్వాన్స్‌గా రూ.5.5లక్షలు చెల్లించినట్లు పేర్కొన్నారు. షాలును చంద్ 2015లో వివాహం చేసుకున్నాడు. వీరికి ఒక కుమార్తె కూడా ఉంది. రెండేళ్ల తర్వాత వారి మధ్య ముఖస్పర్థలు వచ్చాయి. దీంతో షాలు తన పుట్టింటికి వెళ్లిపోయి అక్కడే ఉంటోంది. 2019లో భర్తపై గృహహింస కేసు కూడా పెట్టింది. ఇటీవల షాలు పేరుపై ఇన్సూరెన్స్ చేయించిన చందు, తానో కోరిక కోరుకున్నానని, అది నెలవేరాలంటే 11 రోజులు పాటు ప్రతిరోజూ బైక్‌పై హనుమంతుడి గుడికి వెళ్లాలని భార్యకు చెప్పాడు. ఈ విషయాన్ని ఎవరికీ చెప్పొద్దని కూడా హెచ్చరించాడు. తన కోరిక నెరవేరిన వెంటనే ఇంటికి తీసుకొస్తానని భార్యకు చెప్పాడు. భర్త మాటలు నమ్మిన ఆమె ప్రతి రోజూ బైక్‌పై ఆంజనేయుడి గుడికి వెళ్లి రావడం మొదలుపెట్టింది. ఈ క్రమంలోనే ఆమె తన కజిన్‌తో కలిసి బైక్‌పై ఆలయానికి వెళ్తుండగా అప్పటికే మరో ముగ్గురితో కలిసి సిద్ధంగా ఉన్న రాథోడ్ ఎస్‌యువితో ఆమెను చేజ్ చేసి ఢీకొట్టాడు. ప్రమాద సమయంలో చంద్ బైక్‌పై ఎస్‌యువిని అనుసరించినట్లు పోలీసులు తెలిపారు. ఈ ఘటనకు సంబంధించి రాథోడ్‌తో ఎస్‌యువి యజమాని, సోనులను అరెస్ట్ చేసినట్లు పోలీసులు తెలిపారు. పరారీలో ఉన్న ఇద్దరి కోసం గాలిస్తున్నట్లు చెప్పారు.

## సుప్రీంకోర్టులో మహిళా న్యాయమూర్తులతో ప్రత్యేక బెంచ్

**న్యూఢిల్లీ, డిసెంబరు 1:** భారత ప్రధాన న్యాయమూర్తి డివై చంద్రచూడ్ మహిళా న్యాయమూర్తులకు అరుదైన అవకాశం



కల్పించారు. జస్టిస్ హిమా కోహ్లి, జస్టిస్ బేల ఎం.త్రివేదిలతో కూడిన ఇద్దరు మహిళా న్యాయమూర్తుల ధర్మాసనాన్ని ఏర్పాటు చేశారు. ఇలా కేవలం మహిళా న్యాయమూర్తులతో ధర్మాసనం ఏర్పాటు చేయడం సుప్రీంకోర్టు చరిత్రలో ఇది మూడోసారి మాత్రమే. న్యాయమూర్తులు హిమాకోహ్లి, బేల త్రివేదీల ధర్మాసనం కేసుల బదిలీకి సంబంధించిన కేసులతో పాటు మ్యాట్రిమోనియల్ కేసులను కూడా విచారిస్తుంది. ఇందులో వివాహ వివాదాలకు సంబంధించిన 10 బదిలీ పిటిషన్లు, 10 బెయిల్ అంశాలు ఉన్నాయి. చివరగా 2013లో న్యాయమూర్తులు జ్ఞాన్ సుధా మిశ్రా, రంజనా ప్రకాష్ దేశాయ్‌లతో సర్వోన్నత న్యాయస్థానం మహిళా ధర్మాసనాన్ని ఏర్పాటు చేసింది. కాగా ప్రస్తుతం సుప్రీంకోర్టులో ముగ్గురు మహిళా న్యాయమూర్తులు మాత్రమే ఉన్నారు. జస్టిస్ హిమాకోహ్లి, బేల త్రివేది, బివి నాగరత్న ఉన్నారు. జస్టిస్ బివి నాగరత్న 2027లో 36 రోజుల పాటు భారత ప్రధాన న్యాయమూర్తిగా పని చేయనున్నారు. ఇక సుప్రీంకోర్టులో 34 మంది న్యాయమూర్తులు అవసరం ఉండగా ప్రస్తుతం 27 మంది న్యాయమూర్తులు పని చేస్తున్నారు. కాగా 2020లో మద్రాసు హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి అమరేశ్వర్ ప్రతాప్ సాహి డివిజన్ బెంచ్ చేసిన సూచనకు సమాధానం ఇవ్వటానికి మొట్టమొదటిసారిగా పూర్తిస్థాయి మహిళా బెంచ్‌ను ఏర్పాటు చేశారు.

## ఒక్కరోజులో కరోనా కేసులు 289, దేశంలో కరోనా బాధితులు 4,46,72,638

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, డిసెంబర్1:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది. గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 289 కేసులు నమోదయ్యాయి. మృతి నమోదు కాలేదు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,46,72,638కి చేరిందని కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది. మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,41,37,249 మంది కోలుకోగా 4767మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,30,622కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.80 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతంగా ఉంది.

## ఉజ్జయినిలో రాహుల్ గాంధీ జోడోయాత్ర ప్రముఖులతోపాల్గొన్న నటి స్వరభాస్కర్

**ఉజ్జయిని, డిసెంబరు 1:** ఎఐసిసి మాజీ అధ్యక్షుడు కాంగ్రెస్ ఎంపి రాహుల్‌గాంధీ నిర్వహిస్తున్న భారత్‌జోడోయాత్ర మధ్యప్రదేశ్‌లో తన చివరిజిల్లాలో పర్యటిస్తోంది. అగర్‌మాల్వా జిల్లాలో ఈ యాత్ర ప్రవేశించింది. భారత్‌జోటో యాత్రలో చలనచిత్రనటి స్వరభాస్కర్‌కూడా పాల్గొన్నారు. ఉత్తరాఖండ్ మాజీ సిఎం హరీష్ రావత్, రాజ్యసభ సభ్యుడు దిగ్విజయ్‌సింగ్; మాజీ ఎంపి ప్రేమ్‌చంద్ గుడ్డు, అఃలభారత మహిళా కాంగ్రెస్ మాజీ



అధ్యక్షురాలు శోభా ఓఝా ఇతర ప్రముఖులు రాహుల్ వెంట జోడోయాత్రలోపాల్గొన్నారు. ఉజ్జయినిలోని ఆర్‌డి గర్డి వైద్యకళాశాలవద్దనుంచి ఈ పాదయాత్ర ఉదయం ఆరుగంటలకే ప్రారంభం అయింది. ఉజ్జయిని సరిహద్దుల్లోనుంచి ప్రారంభం అయిన ఈ యాత్ర తదనంతరం రాజస్థాన్ చేరుతుంది. మాల్వా నిమార్ ప్రాంతంలో సుమారు 380 కిలోమీటర్లమేర పాదయాత్ర కొనసాగుతుంది. 12రోజులపాటు మధ్యప్రదేశ్‌లో ఈ యాత్రను నిర్వహించారు. వచ్చే ఏడాది అసెంబ్లీకి జరగనున్న ఎన్నికలపరంగాచూస్తే ఈ యాత్ర మధ్యప్రదేశ్‌కు కీలకంగా మారింది. మధ్యప్రదేశ్‌నుంచి ఈ యాత్ర రాజస్థాన్‌లోకి ఈనెల 4వ తేదీ ప్రవేశిస్తుందని కాంగ్రెస్ పథకనిర్వహణ విభాగం ప్రకటించింది. ఉజ్జయినిలో తన యాత్ర సందర్భంగా రాహుల్‌గాంధీ మహంకాళి దేవాలయాన్ని సందర్శించారు. దేశంలోని 12 జ్యోతిర్లింగాల్లో ఒకటిగా ఉజ్జయిని కూడా కొనసాగుతున్న సంగతి తెలిసిందే. అంతకుముందు ఓంకారేశ్వర్ దేవాలయంలోప్రార్థనలుచేసారు. ఖాండ్వాజిల్లాలో ఈ జ్యోతిర్లింగప్రదేశం ఉంది.



## సునందా పుష్కర్ కేసుపై శశిథరూర్‌కు నోటీసులు


**న్యూఢిల్లీ, డిసెంబర్ 1:** కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, తిరువనంతపురం లోక్ సభ సభ్యుడు శశిథరూర్ చిక్కుల్లో పడ్డాడు. తన భార్య సునందా పుష్కర్ మృతి కేసు నుంచి కాంగ్రెస్ ఎంపీ, కేంద్ర మాజీ మంత్రి శశిథరూర్‌కు ఊరట కల్పించడంపై ఢిల్లీ పోలీసులు హైకోర్టుకు వెళ్లారు. ఈ కేసులో థరూర్‌పై ఉన్న అభియోగాలను కొట్టివేస్తూ గతేడాది పాటియాలా హౌస్ కోర్టు ఇచ్చిన తీర్పును ఢిల్లీ పోలీసులు సవాల్ చేశారు. ఈ పిటిషన్‌ను స్వీకరించిన ఢిల్లీ హైకోర్టు, కాంగ్రెస్ ఎంపి థరూర్‌కు నోటీసులు జారీచేసింది. ఈ కేసు విచారణను 2023, ఫిబ్రవరి 7వ తేదీకి వాయిదా వేస్తున్నట్లు హైకోర్టు తెలిపింది. 2014, జనవరి 17న ఢిల్లీలోని ఓ లగ్జరీ హోటల్‌లో సునందా పుష్కర్ అనుమానాస్పద పరిస్థితుల్లో మృతి చెందిన విషయం విదితమే. అప్పట్లో ఈ ఘటన దేశవ్యాప్తంగా కలకలం సృష్టించింది. తొలుత ఇది హత్య అన్న కోణంలో విస్తృతంగా దర్యాప్తు జరిగింది. ఈ ఉదంతంలో ఆయనను ప్రధాన నిందితుడిగా చేర్చారు. శశిథరూర్‌ను ప్రధాన నిందితుడిగా నిర్ధారించేలా ఢిల్లీ పోలీసులు ఎలాంటి సాక్ష్యాధారాలను ప్రవేశపెట్టలేకపోయారు. దీంతో ఢిల్లీ పటియాలా చివరకు ఆమె ఆత్మహత్య చేసుకున్నట్లు పోలీసులు ఛార్జ్‌షీట్ దాఖలు చేశారు. అయితే సునందా ఆత్మహత్య చేసుకునేలా థరూర్ ప్రేపేపించాలన్నవి ఆయనపై అభియోగాలు. ఆయనను ప్రధాన నిందితుడిగా పేర్కొన్నారు.

## నినాదానికే పరిమితమైన గరీబీ హఠావో



### కాంగ్రెస్ హయాంలో పెరిగిన పేదరికం: ప్రధాని మోడీ

**బొడెలి (గుజరాత్), డిసెంబరు 1:** కాంగ్రెస్ పార్టీ నినాదమైన గరీబీ హఠావో వల్ల ఆ పార్టీ పాలనలో దేశంలోని పేదరికం తగ్గకపోగా మరింతగా పెరిగిందని ప్రధానమంత్రి నరేంద్రమోడీ గురువారం ధ్వజమెత్తారు. కాంగ్రెస్ పార్టీ వట్టి నినాదాలతోనే పొద్దుపుచ్చింది తప్పితే ఆ పార్టీ పాలనలో ప్రజల బాగుకోసం స్థిరంగా చేసిందేమీ లేదని, పైగా ప్రజల్లో పేదరికం పెరిగిందని ఆయన అన్నారు. గుజరాత్‌లో ఛోటౌదేపూర్ జిల్లాలోని బొడేలీ పట్టణంలో నిర్వహించిన ఎన్నికల ర్యాలీలో ప్రధాని మోడీ ప్రసంగిస్తూ పైవిధంగా అన్నారు.
ఈ జిల్లాలోని అసెంబ్లీ నియోజకవర్గాల్లో రెండో విడతలో ఈ నెల 5న పోలింగ్ నిర్వహిస్తారు. దేశంలో పేదరికాన్ని నిర్మూలిస్తామని కాంగ్రెస్ పార్టీ ఎన్నో ఏళ్లుగా గరీబీ హఠావో నినాదాన్ని చెబుతూనే వస్తున్నదని ప్రధాని మోడీ ఆరోపించారు. పేదరికం నిర్మూలిస్తారని ప్రజలు మీకు అధికారం ఇస్తే మీరేమో ప్రజలనే పేదరికం తొలగించాలని అడుగుతున్నారన్నారు. ఆ పార్టీ నాయకులు ప్రజలను తప్పుదారి పట్టించడానికి గరీబీ హఠావో నినాదాలు ఇచ్చారే తప్ప వాస్తవంగా వారు చేసిందేమీ లేదన్ని ప్రధాని దుయ్యబట్టారు. ఆ కారణంగానే వారి పాలనలో పేదరికం పెరిగిందే తప్ప తగ్గలేదని ఆయన అన్నారు. దేశంలో కాంగ్రెస్ నేతృత్వంలోని పాలనలో అనుసరించిన విధానాల వల్ల పేదలకు ఆర్థికంగా ఒనగూడినదేమీ లేదన్నారు. కాంగ్రెస్ హయాంలోనే బ్యాంకుల జాతీయీకరణ జరిగినప్పటికీ పేదలు కనీసం వారి కోసం బ్యాంకు ఖాతాలు కూడా తెరుచుకోలేక పోయారని ప్రధాని మోడీ ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో విద్య, వైద్యం, పారిశ్రామిక రంగాల్లో పేదలు, గిరిజనలు, ఒబిసి కేటగిరికి చెందిన వర్గాల వారికి ఎటువంటి ప్రాధాన్యత దక్కలేదని ప్రధాని మోడీ పేర్కొన్నారు. ఇకపోతే.. ఈ యేడాది మొదట్లో జరిగిన రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ఎన్నికను ప్రస్తావిస్తూ విపక్షాలకు ఓ గిరిజిన మహిళ దేశ అత్యున్నత రాజ్యాంగ పదవిలో ఉండటాన్ని ఇష్టం లేకపోయిందని, అందుకే వారు రాష్ట్రపతి ఎన్నికల్లో తమ అభ్యర్థిని బరిలోకి దించారని ఆయన తీవ్రంగా విమర్శించారు. దేశంలోని ప్రతి ఒక్కరికి, ముఖ్యంగా ప్రతి గిరిజన కుటుంబానికి ద్రౌపదీముర్ము ఎంతో గర్వకారణమని ప్రధాని మోడీ పేర్కొన్నారు. అయితే ఆశ్చర్యకర విషమేమంటే కాంగ్రెస్ పార్టీ మాత్రం ఆమె అభ్యర్థిత్వాన్ని వ్యతిరేకించిందన్నారు. ఓ గిరిజన మహిళ దేశ అధ్యక్షురాలు కావడాన్ని వారు ఎంతమాత్రం ఇష్టపడలేదని, అందుకోసమే వారు విపక్షాల తరఫున రాష్ట్రపతి ఎన్నికల్లో అభ్యర్థిని బరిలోకి దించారని ఆయన అన్నారు. లేకుంటే ద్రౌపదీముర్ము రాష్ట్రపతి ఏకగ్రీవంగా ఎన్నికయ్యేవారని ప్రధాని మోడీ అన్నారు. మొదటి విడత పోలింగ్‌లో రాష్ట్రంలోని మొత్తం 182 అసెంబ్లీ నియోజకవర్గాలకు గాను 93 స్థానాలకు గురువారం పోలింగ్ నిర్వహించారు. కలోల్ నియోజవర్గం సహా మిగతా 93 స్థానాలకు రెండో విడతగా ఈ నెల 5న పోలింగ్ జరగనున్నది.



## చైనా జిబౌతీ మిలటరీ బేస్‌తో భారత్‌కు ముప్పు : అమెరికా

**వాషింగ్టన్, డిసెంబరు 1:** జిబౌతీలో చైనా ఏర్పాటు చేసిన మిలిటరీ బేస్‌తో భారత్‌కు ముప్పు ఉందని అమెరికా రక్షణశాఖ తెలిపింది. ఈ మిలిటరీ బేస్‌లో ఎయిర్ క్రాఫ్ట్ క్యారియర్లను, భారీ యుద్ధ నౌకలను చైనా మోహరించే అవకాశం ఉందని తన వార్షిక నివేదికలో యూఎస్ రక్షణ శాఖ వెల్లడించింది. ఈ మిలిటరీ బేస్ భారత్‌కు పెను సవాలుగా మారుతుందని అంచనావేసింది. ఈ బేస్‌లో అదనపు మిలిటరీ లాజిస్టిక్స్ వసతుల ఏర్పాటును కూడా చైనా పరిశీలిస్తోందని చెప్పింది. దక్షిణ చైనా సముద్రంలో చైనా ఇప్పటికే అక్రమంగా కృత్రిమ దీవులను నిర్మిస్తోందని దీనికి తోడు ఇండియా పసిఫిక్ ప్రాంతంలో తన మిలిటరీ సామర్థ్యాన్ని మరింత విస్తరించే పనిలో ఉందని చెప్పింది. ఈ మేరకు అమెరికా కాంగ్రెస్‌కు సమర్పించిన నివేదికలో యూఎస్ రక్షణశాఖ వెల్లడించింది.

## క్యూబా ట్రేడ్ కమిషనర్‌గా తెలుగు యువతి

**న్యూఢిల్లీ, డిసెంబరు 1:** తెలుగు యువతి అరుదైన అవకాశాన్ని చేజిక్కించుకున్నారు. విదేశంలో ఉన్నతస్థాయి హోదాను దక్కించుకుని భారతదేశ గౌరవాన్ని ఎగురవేశారు. విజయవాడకు చెందిన యువతి షిరిన్ మొహమ్మద్ క్యూబా దేశానికి ట్రేడ్ కమిషనర్‌గా



నియమితులయ్యారు. ఈమె అతి పిన్న వయస్కురాలు కావడం విశేషం. షిరిన్ మొహమ్మద్ స్వగ్రామం పూర్వపు ఖమ్మం జిల్లా డోర్నకల్. ఆమె తల్లిదండ్రులు అల్మాస్ ఫాతిమా, సాదత్ మొహమ్మద్. ఈ ఫ్యామిలీ విజయవాడలో సెటిల్ కావడంతో షిరిన్ పాఠశాల విద్యను గౌతమ్ స్కూల్‌లో, ఉన్నత విద్య అన్నామలై యూనివర్సిటీలో అభ్యసించారు. షిరిన్ మొహమ్మద్ లాటిన్ అమెరికన్ కరేబియన్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా నిర్వహించిన ఇండియా, క్యూబా ట్రేడ్ కాన్ఫరెన్స్‌కు దక్షిణ భారత వ్యాపార ప్రతినిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమెను క్యూబా ట్రేడ్ కమిషనర్‌గా నియమించింది అక్కడి ప్రభుత్వం. ఆమె నియామకాన్ని భారతీయ ఆర్థిక, వ్యాపార సంస్థ ప్రెసిడెంట్ ఆసీఫ్ ఇక్బాల్, భారత్‌లో క్యూబా రాయబారి హెచ్ ఈ అలెజాండ్రో సిమాన్ కాస్, క్యూబా ఎంబసీ డిప్యూటీ చీఫ్ అబెల్ డెస్పగ్నే స్వాగతించారు. షిరిన్ చిన్న వయసులోనే ట్రేడ్ కమిషనర్‌గా నియమితులై, ఆ దేశానికి సేవలు అందించనున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ఇండియా క్యూబా దేశాల మధ్య వ్యాపార సంబంధాలను, అవకాశాలను గుర్తించి, ఇరు దేశాల మధ్య పెట్టుబడుల బలోపేతానికి కృషి చేయడమే తన లక్ష్యమని చెప్పారు. రెండు దేశాల మధ్య బలమైన మద్దతుకు నిబద్ధతతో కృషి చేస్తామని పేర్కొన్నారు. కాగా షిరిన్ అమెరికాలోని కోల్ మన్ యూనివర్సిటీలో మాస్టర్స్ చదివారు. ఐటి రంగంలో దశాబ్ద కాలంగా ఎంటర్‌ప్రెన్యూరర్‌గా సేవలందిస్తున్నారు. ఐటి రంగంలో ఐటి ప్రాజెక్ట్ మేనేజర్‌గా పనిచేస్తున్నారు. బిజినెస్ మేనేజ్‌మెంట్‌లో డబ్ల్యూయు యూనివర్సిటీలో పిహెచ్‌డి పూర్తిచేశారు. ప్రణాళికలో ప్రత్యేక శిక్షణ కింద భవిష్యత్ పనిదినాలు-నమూనాలు రూపొందించారు. టిసిఎస్ కంపెనీతో పాటు వివిధ అంతర్జాతీయ కంపెనీలకు ప్రాజెక్టు కన్సల్టెంట్‌గా బాధ్యతలు నిర్వర్తించారు. మేనేజ్‌మెంట్ నిర్వహణలో విజయవంతం పని రోజులను అమలు చేశారు. షిరన్ మిస్ బ్రెయిన్ అండ్ బ్యూటీ మిస్ కాకతీయగా సన్మానాలు పొందారు. ఆమె విద్య, మహిళలు, పిల్లల హక్కుల సమస్యలపై పోరాడడమే కాకుండా పరిరక్షణకు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తూ కృషి చేస్తున్నారు.

## సుప్రీం తీర్పు అమలులో కేంద్రం స్పష్టత ఇవ్వాలి ఇపిఎఫ్ఒ సమాఖ్య కేంద్రానికి విజ్ఞప్తి

**న్యూఢిల్లీ, డిసెంబరు 1:** ఎక్కువ మొత్తం పింఛన్ ఇవ్వాలన్న ఇటీవలిసుప్రీంకోర్టు ఉత్తర్వులను ఎలాంటి మార్గదర్శకాలు లేకుండా ఎలా అమలుచేయాలని ఇపిఎఫ్ఒలోని పలుకార్యాలయాల్లోని సిబ్బంది ఆగ్రహం వ్యక్తంచేస్తున్నారు. ఇందుకోసం కేంద్రం ఒక మార్గదర్శకాలను జారీచేస్తే వేలాదిగా ఉన్న పిఎఫ్ చందాదారులకు మేలుజరుగుతుందని అన్నారు. అంతేకాకుండా కేంద్రంనుంచి ఎలాంటి స్పష్టత లేకపోవడంవల్ల వేలాదిగా చందాదారులు నిత్యం పిఎఫ్ ఆఫీసుల్లో సిబ్బందిపై ఒత్తిడి తెస్తున్నారని అన్నారు. అఃలభారత ఇపిఎఫ్ ఫెడరేషన్ ఇందుకు సంబంధించి కేంద్ర పిఎఫ్ కమిషనర్ నీలమ్ సామిరావును వివరణ ఇవ్వాలని లేఖరాసింది. అంతేకాకుండా పనిభారం తగ్గేందుకు మరింతగా సిబ్బందిని కూడా నియమించాలనికోరారు. సుప్రీంకోర్టు ఉత్తర్వులు అమలుకు అనుగుణంగా మార్గదర్శకాలు కూడా రావాలనిసూచించారు. సమాఖ్య లేఖలో సంస్థ సెక్రటరీ జనరల్ ఆర్.కృపాకరన్ మాట్లాడుతూ రపస్తుత సిబ్బంది ఈ కొత్త విధులను అమలుచేయలేరని, ఇప్పటికే వారికి పనిభారం అధికం అయిందని అన్నారు. తీర్పుతర్వాత అనేకమంది సభ్యులు, పింఛన్‌దార్లు కార్యాలయాలకు వస్తున్నారని, ఎక్కువ పింఛన్ ఎప్పటినుంచి వస్తుందని ప్రశ్నలతో వేధిస్తున్నట్లు ఆయన చెప్పారు. తీర్పుపరంగాకూడా అనేక సందేహాలు నివృత్తిచేయాలనికోరుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఇందుకు సంబంధించి ఎక్కువ మొత్తం పింఛన్‌కేసులకు సంబంధించి సుప్రీంకోర్టు తీర్పుపై మార్గదర్శకాలు అమలుచేయాలనికోరారు. కొత్తపింఛన్ మంజూరుపరంగా ఉన్న షరతులపై అనేక సందేహాలు వ్యక్తం అవుతున్నాయని, ప్రతి అధికారి కూడా ఈ ఉత్తర్వును తనకు అర్థమయిన రీతిలో అమలుచేసేందుకు నిర్ణయిస్తున్నారన్నారు. ఈ వ్యవస్థను వెంటనే నిలిపివేసి ఏకీకృత విధానంతో అన్ని ఆఫీసులకు ఒకే విధానం అమలుచేయాలనికోరారు. సుప్రీంకోర్టు తీర్పుప్రకారం ఇపుడు పింఛన్‌చెల్లింపు ఉత్తర్వులు 60 నెలల సగటు పింఛనుపూరిత జీతంగా చెల్లించాల్సి ఉంటుందన్నారు.

## 65 కోట్లకు పెరుగుతున్న మహమ్మారి వైరస్ 66.41 లక్షలకు చేరుకున్న కరోనా మృతులు

**జెనీవా, డిసెంబరు 1:** మహమ్మారి వైరస్ ప్రపంచంలోని పలుదేశాలకు విస్తరిస్తోంది. చిన్న దేశాలను అయితే మరింతగా కలవరపెడుతోంది. ప్రపంచ వ్యాప్తంగా మొత్తం 64.81 కోట్లమందికి కరోనాసోకి వారిలో 66.41 లక్షలమంది చనిపోయారు. మరో 36,648 మందికి విషమంగా మారింది. రికవరీలు 62.60 కోట్లమందివరకూ కోలుకోగా మరో 1.55 కోట్లమంది ఇప్పటికీ వైరస్‌తో పోరాటం చేస్తున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 23.86 కోట్లమందికికరోనాసోకి వారిలో 19.61 లక్షల మంది చనిపోయారు. మరో 7624 మంది పరిస్థితి విషమంగా ఉంది.

## వారంరోజులుగా జోడోయాత్రతో చచ్చిపోతున్నాం మధ్యప్రదేశ్ మాజీ సిఎం కమల్‌నాథ్ విడియో సంచలనం

**భోపాల్, డిసెంబరు 1:** వారం రోజులుగా ఈ యాత్రతో చచ్చిపోతున్నాం. భారత్‌జోడో యాత్రపరంగామానాయకుడు రాహుల్‌గాంధీ రెండు నిబంధనలు పెట్టారు. ఉదయం ఆరుగంటలకే లేచి ఈ యాత్రలో పాల్గొనాలి. రోజూ కనీసం 24 గంటలు నడవాలి. మధ్యప్రదేశ్ యాత్రకోసం రాహుల్ మూడు ముందస్తు నిబంధనలు పెట్టారు. ఆదివాసీ వీరుడు తాంత్యబిల్ జన్మస్థలం, ఓంకారేశ్వరం, మహంకాళి ఆలయాలను దర్శించాలని చెప్పారని మాజీ సిఎం కమల్‌నాథ్‌చేసిన వ్యాఖ్యల విడియో ఇపుడు వైరల్ కావడంతో కాంగ్రెస్‌నేతల్లోనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈ విడియోప్రకారం కమల్‌నాథ్ ప్రదీప్‌మిశ్రా అనే పండితునితో మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలుచేసారని తెలుస్తోంది. 76 ఏళ్ల నాయకుడు ఈ కఠిన నిబంధనలపై తన బాధను పండితునివద్ద వాపోయారు. మధ్యప్రదేశ్‌లోని జోడోయాత్రలో రాహుల్‌తోప్రతిచోటా కమల్‌నాథ్ ఉన్నారు. ఓంకారేశ్వర్‌నుంచి ఉజ్జయిని మహంకాళి టెంపుల్‌వరకూ కూడా ఆయన పక్కనే నడిచారు. రాహుల్ శారీరక దారుఢ్యంపై అందరూ నోరెళ్లబెడుతున్నారు. జోడోయాత్రతో కొనసాగడమే కాకుండా అత్యంంత ఎత్తయిన వాటర్‌ట్యాంకులు కూడా సులువుగా ఎక్కేస్తున్నారు. రోడ్లపైనే పుషప్స్ తీస్తున్నారు. కొన్నిసమయాల్లో సీనియర్లతోకూడా పుషప్స్ తీయిస్తున్నారు. సిద్ధరామయ్యను రోడ్లపై పరుగులు తీయించారు. ఖర్గోన్ జిల్లాలో సీనియర్‌నేత మాజీ సిఎం దిగ్విజయ్‌సింగ్ అయితే స్పృహతప్పి పడిపోయారు. కమల్‌నాథ్ వ్యాఖ్యలతో ఉన్న విడియోపై బిజెపి మంత్రి నరోత్తమ్‌మిశ్రా సానుభూతి వచనాలు చెప్పారు.



కమల్‌జీ మీ బాధను అర్థంచేసుకున్నా. రాహుల్‌జీ ఈ మూడు ప్రాంతాల్లోను చురుకుగా ఉన్నారు. యాత్రలో సీనియర్లను ఒత్తిడిచేయవద్దని రాహుల్‌ను ప్రార్థిస్తున్నా. ఇలాంటి యాత్రల్లో వయోవృద్ధనేతలు పాల్గొంటే దురదృష్టవశాత్తూ చనిపోయినా చనిపోవచ్చు కదా అందుకే మీలాంటివయోవృద్ధులను ఒత్తిడిచేయవద్దనే రాహుల్‌ను కోరుతున్నానని వ్యాఖ్యానించారు.



## సర్వర్లు మొరాయించి చెకిన్‌లలో క్యూలు ముంబయి ఎయిర్‌పోర్టులో ప్రయాణికుల నిరసన

**ముంబయి, డిసెంబరు 1:** ముంబయి ఎయిర్‌పోర్టులో సిస్టమ్స్ సక్రమంగాపనిచేయక పోవడంతోప్రయాణీకులు బారులు తీరి నిలుచుండిపోయారు. చెకిన్‌లలో విపరీత జాప్యం జరిగింది. విమానాలు బయలుదేరే వ్యవధి సమీపిస్తున్నా చెకిన్‌కౌంటర్లవద్ద క్యూలు మాత్రం తగ్గలేదు. ఛత్రపతిశివాజి మహరాజ్ అంతర్జాతీయ ఎయిర్‌పోర్టు టి2లో ఎక్కువశాతం ఈ క్యూలుకనిపించాయి. కేవలం కౌంటర్లలో నిర్వహిస్తున్న సిస్టమ్స్ స్తంభించిపోవడంవల్లనే సర్వర్లు పనిచేయక మొరాయించడంతో ఈ సమస్యలు తలెత్తాయి. సుమారు గంటకుపైగా ప్రయాణీకులు తమ బ్యాగేజిని వదిలివెళ్లడంకోసం వేచి ఉండాల్సి వచ్చింది. అన్ని సిస్టమ్స్‌లోని సర్వర్లు డౌన్ కావడంతో ముంబయి ఎయిర్‌పోర్టులో ఎక్కువ జాప్యం జరిగిందని చెపుతున్నారు. రెండో టెర్మినల్‌నుంచే ఎక్కువ అంతర్జాతీయ విమానప్రయాణాలు జరుగుతాయి ఇక్కటే అంతర్జాతీయ సర్వీసులప్రయాణీకులు కూడా ఎక్కువమంది ఉంటారు. అటువంటిది ఈ టెర్మినల్:2లోనే సర్వర్లు మొరాయించాయని కౌంటర్లలోని సిబ్బంది సమాధానం ఇచ్చారు.

# గ్రాడ్యుయేట్ ఓట్ల తిరస్కరణపై సమగ్ర విచారణ జరుపుతాం

## బాధ్యులపై చర్యలు తీసుకుంటాం - అనంత కలెక్టర్ కుమారి నాగలక్ష్మి

**అనంతపురం, డిసెంబర్ 1 ప్రభాతవార్త బ్యూరో:** పశ్చిమ రాయలసీమ గ్రాడ్యుయేట్ నియోజకవర్గ ఓట్ల నమోదు అకారణంగాఓట్లను తిరస్కరించి ఉంటే సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకుంటామనిజిల్లా కలెక్టర్ కుమారి నాగలక్ష్మి టిడిపి నేతలకు హామీ ఇచ్చారు. గురువారం



కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తున్న టిడిపి నాయకులు

టీడీపీనేతలు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి భూమిరెడ్డి రామగోపాల్‌రెడ్డి, శింగనమల ద్విసభ్య కమిటీ సభ్యులు ఆలం నరసనాయుడు, జిల్లాప్రధాన కార్యదర్శి శ్రీధర్‌చౌదరి, ఎస్సీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు ఎంఎస్.రాజు, రాష్ట్ర కార్యదర్శి ఆదినారాయణలు కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. మొత్తం మూడు పాత జిల్లాల్లో కలిపి దాదాపు 70 వేల ఓట్లు తిరస్కరించారని తెలిపారు. ఒక్క అనంతపురం టౌన్‌లోనే 8351, కర్నూలు జిల్లా కల్లూరు మండలంలో 5816, కర్నూలు పట్టణంలో 2746, కడప టౌన్‌లో 3767, కూడేరు మండలంలో 494 ఇలా త్రపి చోటా వందల, వేల సంఖ్యలో తిరస్కరించారని తెలిపారు.

ఎందుకు తిరస్కరించారనే దానిపై ఓటర్లకు బీఎల్‌ఓలు ఎలాంటి సమాధానం చెప్పడం లేదని, తహాశీల్దార్లు తిరస్కరించారని చెబుతున్నారని ఆమెకు వివరిచారు. బిఎల్‌ఓలు ఎందుకు ఓటర్లను తిరస్కరించారో తెలియజేయాలని, అలాగే తిరస్కరించిన వారిపై ప్రత్యేక అధికారులను నియమించి పున:పరిశీలన చేయించాలని వారు విజ్ఞప్తి చేశారు. నిర్లక్ష్యంగా వ్యవహరించి అకారణంగా ఓట్లను తిరస్కరించిన వారిపై చర్యలు తీసుకోవాలని అలాగే అనంతపురం, కల్లూరు మండలాల్లో చేసిన ఓట్ల తిరస్కరణపై సమగ్ర విచారణ జరిపి అర్హులైన వారందరి ఓట్లు ఎక్కించాలని వారు కోరారు. అన్ని విషయాలను వన్ని కలెక్టర్ మాట్లాడుతూ.. తిరస్కరణపై సమగ్ర విచారణ జరుపుతామన్నారు.

ఇప్పటికే అధికారులను ఆదేశించామని సమగ్రంగా తిరస్కరణకు కారణాలు తెలపాలని కోరామన్నారు.

అకారణంగా తిరస్కరించి ఉంటే అలాంటి వారు ఫిర్యాదు చేయాలని ఆమె చెప్పారు. టిడిపి నేత ఆదినారాయణ మాట్లాడుతూ.. మా ఇంట్లో నాలుగు ఓట్లు ఉంటే మూడు ఎక్కించి ఒక ఓటు తిరస్కరించారని సాక్ష్యాధారాలతో సహా చూపించారు.

# రాష్ట్రంలో తెల్లవారుజాము నుండే పింఛన్ల పంపిణీ



ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేటలో ఫింఛన్ల పంపిణీలో పాల్గొన్న ప్రభుత్వవిప్, జగ్గయ్యపేట ఎంఎల్‌ఏ సామినేని ఉదయభాను.

**జగ్గయ్యపేట, డిసెంబర్ 1, ప్రభాతవార్త :** చారిత్రాత్మక, విప్లవాత్మక పథకాలకు, సంక్షేమ కార్యక్రమాలకు ఆంధ్రప్రదేశ్‌లో శ్రీకారం చుడుతున్న సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి ప్రతినెలా 1వ తేదీన తెల్లవారుఝాము నుండే పింఛన్ల పంపిణీ పండుగ నిర్వహిస్తున్నారని ప్రభుత్వవిప్, జగ్గయ్యపేట ఎంఎల్‌ఏ సామినేని ఉదయభాను అన్నారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంలో గురువారం 11వ సచివాలయంలో 23, 24 వార్డుల్లో నిర్వహించిన పింఛన్ల పంపిణీలో పాల్గొని అవ్వ, తాతలకు, వికలాంగులకు పింఛన్లు అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ, వార్డు సచివాలయాల ప్రజలకు నేరుగా పలు రకాల సేవలు అందుతున్నాయన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 62.31 లక్షల మందికి రూ.1,584.87 కోట్లు పంపిణీ జరుగుతుందన్నారు. దేశంలో ఏరాష్ట్రంలో లేనివిధంగా లబ్ధిదారుల ఇండ్ల వద్దనే పింఛన్ల పంపిణీ కొనసాగుతుందన్నారు. జగ్గయ్యపేట మండలం కౌతావారి అగ్రహారం గ్రామానికి చెందిన డ్రిల్లింగ్ ఖాజా బిల్డింగ్ వర్కర్స్ యూనియన్‌కు చెందిన కార్మికులకు ఉచితంగా సేవలందిం చేందుకు ఏర్పాటుచేసిన అంబులెన్స్‌ను గురువారం ప్రభుత్వవిప్ ఉదయభాను ప్రారంభించారు. భవననిర్మాణరంగ కార్మికులకు ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. నేడు కార్మికుల ఉపాధికి ఉపయోగపడే ఇసుక కూడా అందుబాటులో తక్కువ ధరలనకు లభిస్తుందన్నారు. జగ్గయ్యపేట నియోజకవర్గ పరిధిలో రావిరాల, మల్కాపురం, కన్నెవీడు, అనుమంచిపల్లి, శనగపాడులలో ఐదుచోట్ల ఇసుక రీచ్‌లను ఏర్పాటుచేసినట్లు చెప్పారు. నూతనంగా ఏర్పాటైన యూనియన్‌కు కార్యాలయం ఏర్పాటుచేసుకునేందుకు వేదాద్రి రోడ్‌లో స్థలం కేటాయింపజేస్తానని హామీ ఇచ్చారు. కాగా కార్యక్రమంలో యూనియన్‌అధ్యక్షులు నీలకంఠ శివప్రసాదు, ఉపాధ్యక్షులు కర్ల జోజి, అంబులెన్స్ నిర్వాహకుడు షేక్‌ఖాజా కార్మిక విభాగ నాయకులు పాల్గొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్‌లోవున్న ఇనాం భూముల సమస్యలపై భూపరిపాలన శాఖ చీఫ్ కమిషనర్ ప్రసాదుతో ప్రభుత్వవిప్, జగ్గయ్యపేట ఎంఎల్‌ఏ సామినేని ఉదయభాను సమావేశమై చర్చించారు. బుధవారం తాడేపల్లిలోని భూపరిపాలన శాఖ చీఫ్ కమిషనర్ కార్యాలయానికి వెళ్ళిన ఉదయభాను చీఫ్ కమిషనర్ ప్రసాదుతో సుదీర్ఘంగా చర్చించారు. దాదాపు 5 వేల కుటుంబాలు ఇనామ్ భూములతో అవస్థలు పడుతున్నాయని, భూములు ఉన్నా అవి అక్కరకు రాని పరిస్థితుల్లో అవస్థలు పడుతున్నారని పేర్కొన్నారు. 25 సంవత్సరాల క్రితం ఈభూముల గురించి పట్టించుకునే వారు లేకపోవటంతో దేవస్థాన సిబ్బంది ఈభూములను ఎప్పుడో అమ్ముకున్నారని, ఒక్కో భూమి పది నుండి పదిహేను చేతులు మారిందన్నారు. ప్రస్తుతం క్రయ విక్రయాలు లేకపోవటం వలన రాష్ట్రంలో రెండు లక్షల మంది అలాగే ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట నియోజకవర్గ పరిధిలో రెండు వేల మంది బాధితులు ఉన్నారని వివరించారు. ఈభూముల్లో గృహాలు, కార్యాలయాలు, స్థలాలు ఉన్నాయని, ఈసమస్యకు పరిష్కారం చూపి చట్టబద్ధత కల్పించేవిధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. దీంతో చీఫ్‌కమిషనర్ ప్రసాదు రాబోవు అసెంబ్లీ సమావేశాల్లో ఈబిల్లును ప్రవేశపెట్టేందుకు కృషిచేస్తామని హామీ ఇచ్చారు.

# రైతులకు గిట్టుబాటు ధర లభించేలా చర్యలు

**నెల్లూరు కార్పొరేషన్, డిసెంబరు 1, ప్రభాతవార్త:** రైతులకు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించడం, ధాన్యం కొనుగోలులో ఇబ్బందులు నివారించేందుకు చేపట్టాల్సిన ఏర్పాట్లపై సేకరించిన ధాన్యాన్ని ఎగుమతి చేయడంలో తీసుకోవాల్సిన చర్యలపై వ్యవసాయ, పౌర సరఫరాలు, ఎఫ్‌సిఐ, ఎక్స్‌పోర్ట్స్ శాఖల రాష్ట్ర స్థాయి అధికారులతో వర్చువల్‌గా జరిగిన సమన్వయ సమావేశంలో రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖా మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి గురువారం సాయంత్రం శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరులోని మంత్రి క్యాంపు కార్యాలయం నుంచి పాల్గొన్నారు. మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ రానున్న రోజుల్లో మార్కెట్ డిమాండ్‌కు అనుగుణంగా ఎక్స్‌పోర్ట్స్ ధాన్యం రకాలపై రైతుల్లో అవగాహన కల్పించి, రైతులకు గిట్టుబాటు ధర లభించేలా చర్యలు తీసుకోవాలని వ్యవసాయ శాఖ అధికారులకు సూచించారు. పంట సాగుకు ముందే మార్కెట్ డిమాండ్ ధాన్యం రకాలపై రైతుల్లో అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని, అందుకనుగుణంగా వ్యవసాయశాఖ అధికారులు క్షేత్ర స్థాయిలో అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని మంత్రి సూచించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఆలోచనలు, సూచనలకు అనుగుణంగా వచ్చే సీజన్‌లో మార్కెట్ డిమాండ్ గల ధాన్యం రకాలపై రైతులకు పూర్తి స్థాయిలో అవగాహన కల్పించడంతో పాటు రైతులకు గిట్టుబాటు ధర కల్పించేలా చర్యలు చేపడుతున్నట్లు మంత్రి తెలిపారు. రాష్ట్రంలో పండించిన ధాన్యాన్ని కేరళ రాష్ట్రం, ఇతర దేశాలకు పెద్ద ఎత్తున ఎగుమతి అయ్యేలా సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని మంత్రి సూచించారు. ఈ వీడియో కాన్ఫిరెన్స్‌లో విజయవాడ నుంచి రాష్ట్ర పౌర సరఫరాల శాఖా మంత్రి కారుమూరి వెంకటనాగేశ్వరరావు, వ్యవసాయశాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ మధుసూదన్‌రెడ్డి, కమిషనర్ అరుణ్‌కుమార్, పౌరసరఫరాల శాఖ ఎండి వీరపాండ్యన్, ఎఫ్‌సిఐ ఎక్స్‌పోర్ట్స్ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పట్టాభూమిలో రస్తా వదలాలని దౌర్జన్యం చేస్తున్నారంటూ

# గిరిజన రైతుల ఆత్మహత్యాయత్నం!

## రాకెట్ల తండావద్ద జెసిబితో రస్తా పనులను అడ్డుకున్న బాధితులు

## - పోలీసులు, రెవిన్యూ అధికారులతో గిరిజనుల వాగ్వాదం, తోపులాట

**ఉరవకొండ, డిసెంబర్ 1 ప్రభాతవార్త:** అధికార పార్టీ నాయకుల ఒత్తిడులతో పోలీసులు, రెవిన్యూ అధికారులు పట్టా భూమిలో లేని దారిని సృష్టించేందుకు దౌర్జన్యం చేస్తున్నారంటూ శ్యామలమ్మ, రామస్వామినాయక్ అనే ఇద్దరు బాధిత గిరిజన రైతులు పురుగుల మందు తాగి ఆత్మహత్యా యత్నానికి పాల్పడిన ఘటన అనంతపురం జిల్లా ఉరవకొండ మండల పరిధిలోని రాకెట్ల తండా గ్రామంలో గురువారం మధ్యాన్నం చోటు చేసుకొంది. పోలీసులు, రెవిన్యూ అధికారులు రాకెట్ల తండా గ్రామంవద్ద జేసీబీతో దారి ఏర్పాటు చేయిస్తున్న తరుణంలో ఈ ఘటన చోటు చేసుకోగా ఆత్మహత్యా యత్నానికి పాల్పడ్డ ఇద్దరు గిరిజన రైతులను పోలీసులే తమ వాహనంలో ఉరవకొండ ఆసుపత్రికి చేర్చారు. వారి పరిస్థితి ప్రస్తుతం విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది. గ్రామం నిరువుగప్పిన నిప్పులా ఉండగా ఉద్రిక్త పరిస్థితులు కొనసాగుతున్నాయి. మండల పరిధిలోని రాకెట్ల తండా గ్రామంలో గత కొన్ని నెలలుగా పొలాలకు వెళ్లే దారి విషయంలో వివాదం నడుస్తోంది. ఇందిరాగాంధీ ప్రధానమంత్రిగా ఉన్న సమయంలో 30 గిరిజన కుటుంబాలకు 80 ఎకరాల భూమిని పంపిణీ చేశారని పదుల సంవత్సరాలుగా ఉన్న దారిని కొందరు ఉద్దేశపూర్వకంగా జేసీబీతో రాళ్ళు అడ్డు వేయించి మూయించారని న్యాయం చేయాలని గ్రామానికి చెందిన కొందరు గిరిజనులు గత రెండు నెలలుగా రెవిన్యూ, పోలీసు అధికారులను ఆశ్రయించారు. ఈ క్రమంలో గురువారం యుపీఎస్ సీఐ వి.హరినాథ్ సిబ్బందితోపాటు రెవిన్యూ ఇన్‌స్పెక్టర్ మంజుల సిబ్బంది గ్రామానికి వెళ్లి జేసీబీను రప్పించి దారి ఏర్పాటు చేయడానికి ఉపక్రమించారు. దీంతో అప్పటికే అక్కడికి చేరుకున్న బాధిత రైతులు ఇది ప్రైవేటు పట్టా భూమని ఇందులో దౌర్జన్యంగా రస్తా ఎలా ఏర్పాటు చేస్తారని జేసీబీను అడ్డుకునే ప్రయత్నం చేశారు. ఈక్రమంలోనే పోలీసులు వారిని బలవంతంగా పక్కకు లాగేయగా కొద్దిసేపు వాగ్వాదం, తోపులాట చోటు చేసుకొంది. దీంతో చేసేదేమీ లేక రాకెట్ల తండా గ్రామానికి చెందిన బాధిత రైతులు శ్యామలమ్మ, రామస్వామినాయక్ తమ వెంట తెచ్చుకున్న పురుగుల మందును తాగి అపస్మారక స్థితికి చేరుకున్నారు. దీంతో అక్కడ ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. గమనించిన పోలీసులు పురుగుల మందు తాగిన ఇరువురిని పోలీసు జీపులోనే హుటాహుటిన ఉరవకొండ ప్రభుత్వాసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. పరీక్షించిన వైద్యులు ఇరువురి పరిస్థితి ఆందోళనకరంగా ఉండటంతో మెరుగైన చికిత్సకై జిల్లా కేంద్రానికి తరలించాలని సూచించారు. రాకెట్ల తండా వద్ద సర్వే నంబర్ 623లోని (రాకెట్ల పొలం) 53 ఎకరాలు ప్రైవేటు పట్టా భూమిలో ఎలాంటి రస్తా లేదని రస్తా ఉన్నది 605 సర్వే నంబర్‌లోనని అయితే కొందరు అధికార పార్టీ నాయకులు రెవిన్యూ, పోలీసుల అధికారులపై ఒత్తిడి తెచ్చి ఇదంతా చేయిస్తున్నారని పురుగుల మందు తాగిన బాధిత రైతుల కుటుంబీకులు విలేఖరుల ముందు వాపోయారు. అధికార పార్టీ నాయకులు తానా అంటే తందానా అన్నట్టు రెవిన్యూ, పోలీసు అధికారులు మా మాట వినకుండా జేసీబీ తీసుకొచ్చి దౌర్జన్యంగా రస్తా ఏర్పాటుకు యత్నిస్తున్నారని వారు మండిపడుతున్నారు. తమపై జరుగుతున్న దౌర్జన్యాన్ని నిలువరించాలని



రోడ్డుపై బైటాయించి ఆందోళన చేస్తున్న బాధితుల కుటుంబీకులు

వేడుకొంటున్నారు. రెవిన్యూ అధికారుల ఆదేశాలతో దారి ఏర్పాటుకు బందోబస్తు కల్పించాం: తహశీల్దార్ ఆదేశాలతోనే రెవిన్యూ అధికారులు రాకెట్ల తండాలో రస్తా ఏర్పాటు సందర్భంగా బందోబస్తు కల్పించామని ఉరవకొండ అప్‌గ్రేడ్ స్టేషన్ సీఐ తెలిపారు. ఇంతలోనే ఇక్కడ దారి లేదంటు కొందరు ఆందోళనకు దిగారని దీంతో గ్రామానికి చెందిన శ్యాములమ్మ, రామస్వామినాయక్‌లు పురుగుల మందుతాగి ఆత్మహత్య యత్నానికి పాల్పడగా ఆసుపత్రికి తరలించామన్నారు. న్యాయం చేసేంత వరకు బాధితులను ఆసుపత్రికి తరలించొద్దంటూ ఆందోళన: తమకు న్యాయం జరిగేంతవరకు పురుగుల మందు తాగిన ఇరువురిని జిల్లా కేంద్ర ఆసుపత్రికి తరలించేందుకు వీలులేదంటూ ఉరవకొండ ప్రభుత్వాసుపత్రివద్ద బాధితుల కుటుంబ సభ్యులు ఆందోళనకు దిగారు. తొలుత ఇరువురిని 108లో అనంతపురానికి తరలిస్తుండగా చిన్నముష్టూరు వద్ద నుండి వారి కుటుంబ సభ్యులు అంబులెన్స్‌ను వెనక్కు ఆసుపత్రికి తీసుకొచ్చారు. పోలీసులే పురుగుల మందుతాగిన ఇరువురిని 108 వాహనంలో పోలీస్ ఎస్కార్ట్ మధ్య అనంతపురానికి తరలించే సమయంలో పెనుగులాట చోటు చేసుకొంది. బాధిత కుటుంబీకులు అంబులెన్స్‌ను అడ్డుకునే ప్రయత్నం చేశారు. ఆసుపత్రి ముందు ప్రధాన రోడ్డుపై బైటాయించి ఆందోళన నిరసన చేపట్టారు.

# చంద్రబాబుకు ఇవే చివరి ఎన్నికలు

## పొర్లు దండాలు పెట్టినా లోకేష్‌ను జనం నమ్మరు

**ఎంపి విజయసాయిరెడ్డి**

**ప్రభాతవార్త, విశాఖపట్నం** చంద్రబాబుకు ఇవే చివరి ఎన్నికలని, 2024 తరువాత టీడీపీ పార్టీ కూడా ఉండదని, చంద్రబాబు తన జీవితంలో మళ్లీ సీఎం కాలేడని రాజ్యసభ సభ్యులు, వైకాపా జాతీయ ప్రధాన కార్యదర్శి వి. విజయసాయిరెడ్డి అన్నారు. గురువారం విజయవాడలో జయహో బీసీ మహాసభ ఏర్పాట్లను పరిశీలించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ లోకేష్, చంద్రబాబులకు వచ్చే ఎన్నికల తరువాత రాజకీయ భవిష్యత్ ఉండదన్నారు. 2014లో చంద్రబాబుకు అధికారం అప్పగిస్తే నిర్లక్ష్య వైఖరితో, అసంబద్ధంగా పరిపాలన చేశాడని ఆరోపించారు. ఈ కారణంగా రాష్ట్రాభివృద్ధి కుంటుపడిందన్నారు. మూడు పర్యాయాలు బాబును ముఖ్యమంత్రిగా గెలిపిస్తే ఆయన చేసిందేమిటని నిలదీశారు. గోబెల్స్, చంద్రబాబు అన్నదమ్ముల్లాంటి వారని, చెప్పిన అబద్దాన్నే పదే పదే చెబితే.. నిజమని ప్రజలు భావిస్తారని అనుకుని నిత్యం అబద్దాలను ప్రచారం చేస్తారని ఎద్దేవా చేశారు. కుల పిచ్చి ఉన్న చంద్రబాబు చేసేవన్నీ దొంగ పనులన్నారు. చంద్రబాబు కేవలం తన కులం, తన కుటుంబం, తన మనుషుల కోసమే పనిచేశారని ఆరోపించారు. జగన్మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఒకవైపు ప్రజల సంక్షేమం, మరోవైపు రాష్ట్రాభివృద్ధి, ఇంకోవైపు సామాజిక న్యాయాన్ని పాటిస్తూ రాష్ట్రాన్ని అన్ని విధాలా ముందుకు తీసుకువెళుతుంటే సైకోల్లా బాబు కొడుకులు నోటికొచ్చినట్టు మాట్లాడాతున్నారన్నారు. లోకేష్‌కు రాజకీయ అవగాహన లేదన్నారు. ఏ విషయంమీదైనా కనీస అవగాహన లేని వ్యక్తి లోకేష్, చెడ్డ అలవాట్లన్నీ లోకేష్ సొంతమన్నారు. అటువంటి లోకేష్ పాదయాత్ర కాదు పొర్లు దండాలు పెట్టినా ప్రజలు నమ్మరన్నారు. లోకేష్ వంటి అసమర్థుడ్ని ప్రజలు నాయకుడిగా అంగీకరించరని, అధికారం వస్తుందని ఇద్దరూ కలలు కంటున్నారని వారి కలలు కల్లలే అన్నారు. నూటికి నూరుశాతం వచ్చే ఎన్నికల్లో జగన్మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రిగా గెలిచి తీరుతాడని స్పష్టం చేశారు.

రాష్ట్రంలో శాంతి భద్రతు పక్కాగా అమలవుతున్నా యన్నారు. చంద్రబాబును ఎందుకు పంపుతారు. ఏమీ చేయలేని అసమర్థులు చంద్రబాబు, లోకేష్‌లు అటువంటి వారి జోలికి ఎవరు ఎందుకు వెళ్ళతారని ప్రశ్నించారు. తెలుగు డ్రామాల పార్టీకి అధినాయకుడు అయిన చంద్రబాబు, అభద్రతాభావంలోఉన్నట్టు స్పష్ట మవు తోందని, సానుభూతి కోసం కొత్త డ్రామాలకు తెర లేపుతున్నారని విజయసాయిరెడ్డి ఎద్దేవా చేశారు.

# నేను నిర్దోషిగా బయటికి వస్తా

## ఇడి ఇప్పుడు అసలైన రూట్‌లో వెళ్తోంది - జెసి ప్రభాకర్‌రెడ్డి

**అనంతపురం, డిసెంబర్ 1 ప్రభాతవార్త బ్యూరో** అనంతపురం జిల్లా తాడిపత్రి మాజీ ఎమ్మెల్యే, మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్‌రెడ్డికి సంబంధించిన ఆస్తులు ఈడి అటాచ్ చేసిన నేపథ్యంలో ఆయన గురువారం సంచలన కామెంట్స్ చేశారు. అనంతపురం లోని లక్ష్మినగర్‌లోని స్వగృహంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. ఇప్పుడే ఈడి కేసు అసలైన రూట్‌లోకి వెళ్తోందని, ఇందులో అందరూ ఇరుక్కుని, నేను నిర్దోషిగా బయటకు వస్తానన్నారు. ఈడి విచారణ చేయడం నాకు నిర్దోషిత్వాన్ని నిరూపించుకోవడానికి వచ్చిన అవకాశంగా అభిప్రాయపడ్డారు. అందుకే నాకు ఈడి దేవుడు లాంటిదన్నారు. ఇందులో ముందుగా తనకు వాహనాలు అమ్మి అశోక్ లైలాండ్‌ను ఎందుకు విచారించలేదని ప్రశ్నించారు. కాస్త ఆలస్యంగా నైనా అశోక్ లైలాండ్ వారిని ఇందులో చేర్చడం సంతోషమన్నారు. ఇందులో నాగాలాండ్ అధికారులు, పోలీసులు, ఆర్టిఓ అధికారులు అందరూ ఇరుక్కుంటారని జెసి అన్నారు. ప్రస్తుతం జరుగుతున్న పరిణామాలు తనకు సంతోషించ దగ్గ పరిణామం అన్నారు.

# ప్రజాశీస్సులతోనే వైఎస్సార్‌సిపి సంక్షేమ పాలన

## ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు

**విశాఖపట్నం, డిసెంబర్ 1, ప్రభాతవార్త:** గడప గడపకూ మన ప్రభుత్వం' కార్యక్రమంలో భాగంగా అనకాపల్లి జిల్లా, కె.కోటపాడు మండలం, లంకవానిపాలెం గ్రామానికి గురువారం విచ్చేసిన ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడుకు ఆ గ్రామ సర్పంచ్ వేచలపు దొరబాబు ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు. గ్రామ ప్రజలతో మేళ తాళాలు, చిడతలు తప్పెటగుళ్ళుతో బూడి'ని ఘనంగా స్వాగతించారు. దొరబాబు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ప్రతి ఇంటా బూడి'కి బ్రహ్మరథం పట్టారు. హారతిలు, పూలమాలలతో ముంచేత్తారు. ఈ సందర్భంగా బూడి ముత్యాలనాయుడు మాట్లాడుతూ, ప్రజల ఆశీర్వాదం ఉన్నంత వరకు వైఎస్సార్‌సీపీ ప్రభుత్వానికి ఢోకాలేదన్నారు. గ్రామంలో ఇంటింటికి సంక్షేమ పథకాలు అందుతున్నాయా? లేదా? అని అడిగి తెలుసుకున్నారు. గ్రామ సర్పంచ్ వేచలపు దొరబాబు, మాజీ వైస్ ఎంపీపీ అవుగడ్డ సోంబాబులు గ్రామంలో ఉన్న సమస్యలను డిప్యూటీ సీఎం ముత్యాలనాయుడు విన్నవించారు. గ్రామంలో విద్యుత్ సమస్యపై వెంటనే విద్యుత్ అధికారులతో మాట్లాడి పరిష్కరించాల్సిందిగా ఆదేశించారు. గ్రామంలో సమస్యల సత్వర పరిష్కారానికి కృషి చేస్తానని సర్పంచ్ దొరబాబుకు బూడి హామీ ఇచ్చారు. ఈ గడప గడపకూ మన ప్రభుత్వం' కార్యక్రమంలో కె.కోటపాడు జడ్పీటీసీ ఈర్లె అనురాధ ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రెడ్డి జగన్మోహన్, ఎంపీడీఓ సచ్చిదేవి, వివిధ శాఖల అధికారులు, పెద్ద వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# జగన్‌కు వెన్నుదన్నుగా నిలుస్తున్న బిసిలు

## పౌరసరఫరాల మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు

**సచివాలయం. డిసెంబర్ 1. ప్రబాతవార్త.** బీసీల గురించి మాట్లాడే అర్హత చంద్రబాబుకు లేదని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు అన్నారు. గురువారం తాడేపల్లి వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మంత్రి కారుమూరి మాట్లాడుతూ బీసీలను ఓట్లేసే యంత్రాల్లా చంద్రబాబు వాడుకున్నారని విమర్శించారు. బీసీలతో పాటు అన్ని కులాల వారికి చంద్రబాబు వెన్నుపోటు పొడిచారన్నారు. దీంతో బీసీలను మోసం చేసిన చంద్రబాబుకు బీసీలంత బైబై చెబుతున్నారన్నారు. ఇప్పటికీ ఎన్టీఆర్ హయంలో బీసీలకు మేలు చేశామని చంద్రబాబు మాట్లాడుతారే గానీ, తన హయంలో ఏమి చేశారో మాత్రం చెప్పలేరన్నారు. బీసీలను రాజ్యసభకు పంపిన ఘనత సీఎం జగన్‌కే దక్కుతుంద న్నారు. బీసీలకు వెన్నుదన్నుగా సీఎం జగన్ ఉన్నారు కాబట్టే, జయహో బీసీ మహాసభను ధైర్యంగా పెడుతున్నామన్నారు. బీసీల్లోని 139 కులాలను గుర్తించి వారికి 56 కార్పొరేషన్‌లు ఏర్పాటు చేసి, రాజకీయంగా, సామాజికంగా బీసీలకు పెద్ద పీట వేసిన ప్రజా నాయకుడు జగన్ అన్నారు. ఈ నెల 7వ తేదీన జరిగే జయహో బీసీ మహాసభలో ఇప్పటి వరకు చేసిందేమిటనేది చెప్తూ, రాబోయే రోజుల్లో చేయబోయేది కూడా సీఎం జగన్ చెబుతారన్నారు. రాష్ట్రంలోని అన్ని కుటుంబాలు అభివృద్ధి చెంది సంతోషంగా ఉండాలని జగన్ ప్రభుత్వం పెద్ద ఎత్తున సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు చేస్తుంటే, ఇదేం ఖర్మరా బాబు అంటూ చంద్రబాబు వీధుల్లోకి వస్తున్నారని విమర్శించారు. రైతుల గురించి మాట్లాడే అర్హత చంద్రబాబుకు లేదన్నారు. రైతుల నుండి సేకరించిన ధాన్యంకు మా ప్రభుత్వం ఎప్పటికప్పుడు చెల్లింపులు చేస్తుంటే, ఓర్వలేక చంద్రబాబు అసత్య ఆరోపణలు చేస్తున్నారన్నారు. ఎన్నికల ముందు ప్రజల్ని మభ్యపెట్టి ఓట్లు దండుకునేందుకు చంద్రబాబు అలవిగాని హామిలను ఇచ్చి, ఎన్నికల తరువాత వారి ఇచ్చిన హామీల మ్యానిఫెస్టోను కనపడకుండా చంద్రబాబు చేస్తారని విమర్శించారు. సీఎం జగన్ మాత్రం మ్యానిఫెస్టోలో చెప్పినవన్నీ అమలు చేస్తూ ఇచ్చిన మాట మీద నిలబడ్డారన్నారు.

# ఉపాధి మార్గాలపై ఏఎన్‌యు ఫోకస్

## కొత్తగా 9కోర్సులకు అకాడమిక్ సెనెట్ ఆమోదం

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, డిసెంబర్ 1, ప్రభాతవార్త :** విద్యార్థులను ఉన్నతులుగా తీర్చిదిద్దేందుకు వెలసిన విశ్వవిద్యాలయాలు వారికి ఉపాధి కల్పించే దిశగా అడుగులు వేస్తున్నాయి.అందులో ఆచార్య నాగార్జున యూనివర్సిటీ ముందువరసలో ఉంది.ఇక్కడ విద్య నభ్యసించిన వారికి విద్యతోపాటు పలు అంశాల్లో నైపుణ్యాలు పెంచేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారు.విశ్వవిద్యాలయంలో కొత్తగా ఉపాది పొందే 9కోర్సులకు వర్సిటీ అకాడమిక్ సెనెట్ ఆమోదం తెలిపింది.ఈ కోర్సులు ఏర్పాటుతో విద్యార్థులు కోర్సు పూర్తిచేసిన వెంటనే ఉద్యోగాలు,ఉపాధి అవకాశాలు ఎక్కువ శాతం పొందే అవకాశాలు ఉన్నాయి.నూతనంగా ఏర్పాటుచేసిన కొత్త కోర్సులు ఎంఎస్సీ విభాగంలో ఫారెస్ట్రీ,డాటాసైన్స్,వేస్ట్ మేనేజ్‌మెంట్, ఎంటెక్లో వాటర్ రిసోర్సింగ్,ఎంఏలో ఫెర్ఫార్మింగ్ ఆర్ట్స్ కింద డాన్స్, మ్యూజిక్, సినిమా, బిఏలో మల్టిమీడియా,ఇంజనీరింగ్‌లో సైబర్ సెక్యూరిటీ,ఆర్టిఫిషియల్ ఇంటెలిజన్స్,డేటా సైన్స్,ఎంబిఏలో మీడియా మేనేజ్‌మెంట్ వంటి కోర్సులను తీసుకురానుంది.ఈ కోర్సులకు 85వ అకాడమిక్ సెనెట్లో సభ్యులు ఏకగ్రీవంగా తీర్మానం చేశారు.ఈ సందర్భంగా విసి ప్రొఫెసర్ పట్టేటి రాజశేఖర్ మాట్లాడుతూ ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం స్టూడెంట్ ఫ్రెండ్లీ యూనివర్సిటిగా రూపాంతరం చెందిందని ఇక్కడ చదివిన విద్యార్థులే ప్రపంచ దేశాల్లో బ్రాండ్ అంబాసిడర్లుగా నిలుస్తున్నారని పేర్కొన్నారు.వర్సిటి సాధిస్తున్న అభివృద్ధి ఉద్యోగ సంక్షేమం వంటి విషయాల్లో అత్యున్నత ర్యాంకులను సాధిస్తూ అభివృద్ధిలో దూసుకుపోతుందని పేర్కొన్నారు.గడిచిన రెండు మూడేళ్ళ కాలంలో ఏకంగా 150వరకు ర్యాంకులు సాధించిన యూనివర్సిటీగా ఏఎన్‌యు నిలిచిందన్నారు.ఇందులోనే తనను బెస్ట్ వైస్ చాన్సలర్‌గా ఎంపిచేశారని పేర్కొన్నారు.యూనివర్సిటీలో విద్యార్థులకు మౌలిక సదుపాయాలతో పాటు వారి సంక్షేమం ఉద్యోగ సంక్షేమం వంటి అన్ని విషయాల్లో ఏఎన్‌యు ఎప్పటికప్పుడు నూతన సంస్కరణలు తీసుకొని వచ్చి వారి అభ్యున్నతికి పాటుపడుతుందన్నారు.ఈ సమావేశంలో పాల్గొన్న పూర్వ ఉపకులపతులు ప్రొఫెసర్ బాలమోహన్‌దాస్,హరిగోపాల్‌రెడ్డి,వియ్యన్నరావులు మాట్లాడుతూ విశ్వవిద్యాలయం పురోభివృద్ధి నలుదిశలా వ్యాప్తి చెందిందని కితాబిచ్చారు.ఈ వర్సిటీకి వైస్ చాన్సలర్లుగా పనిచేసినందుకు గాను తామెంతో గరివ్తస్తున్నామని పేర్కొన్నారు.విశ్వవిద్యాలయ అభివృద్ధికి తమవంతు సలహాలు సూచనలు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నామన్నారు.అనంతరం పూర్వ




విసి రాజశేఖర్‌ను సన్మానిస్తున్న పూర్వ ఉపకులపతులు

ఉపకులపతులను విసి ప్రొఫెసర్ పట్టేటి రాజశేఖర్,రెక్టార్ వరప్రసాద్ మూర్తి,రిజిస్ట్రార్ బి.కరుణ,ప్రినిస్పాల్స్, పాలకమండలి సభ్యులు,డిన్స్,వివిధ విభాగాల కో-ఆర్డినేటర్లు ఘనంగా సన్మానించారు.వారుకూడా రెగ్యులర్‌గా నియమితులై బాధ్యతలు చేపట్టిన ప్రొఫెసర్ రాజశేఖర్‌ను సత్కరించారు.

# కనకమహాలక్ష్మీ అమ్మవారి దర్శనానికి పోటెత్తిన భక్తులు

## బుధవారం అర్థరాత్రి నుంచే ప్రత్యేక పూజా కార్యక్రమాలు

**విశాఖపట్నం, (అల్లిపురం), డిసెంబర్ 1 ప్రభాతవార్త** విశాఖలోని బురుజుపేటలోని శ్రీ కనకమహాలక్ష్మీ అమ్మవారి ఆలయం భక్తులతో పోటెత్తింది. మార్గశిరమాసోత్సవాల్లో భాగంగా రెండో గురువారం అమ్మవారి దర్శనానికి వచ్చిన భక్తులు బారులుతీరారు. బుధవారం అర్థరాత్రి(గురువారం తెల్లవారుజామున) అమ్మవారికి తొలి పూజా కార్యక్రమంతో పాటు అభిషేకాలు, అష్టోతర శతనామార్చనలు, సహస్ర నామార్చనలు నిర్వహించాక భక్తులకు దర్శనాలు ప్రారంభమయ్యాయి. ప్రధాన అర్చకులు శ్రీనివాసశర్మ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ తొలిపూజా కార్యక్రమంలో దేవస్థానం ట్రస్ట్‌బోర్డు చైర్మన్ కొల్లి సింహాచలం, ఈఓ శిరీషాతో పాటు ట్రస్టుబోర్డు సభ్యులు బెహరా వెంకటరత్నం, అనురాధ, మళ్ళ ధనలత, సుబ్రహ్మణ్యం, సతీష్, సురేష్, సత్యరూపవాణి, ప్రత్యేక ఆహ్వానితులు ప్రకాష్, ఏఈఓ రాంబాబు తదితరులు పాల్గొన్నారు. రెండో గురువారం కావడంతో భక్తులతో ఆలయం కిక్కిరిసిపోయింది. కొత్తరోడ్‌వరకూ క్యూలైన్లలో భక్తులు బారులుతీరారు. అమ్మవారి దర్శనానికి అర్ధరాత్రి నుంచే క్యూలైన్లో వేచివున్న భక్తులు. వారికి మెరుగైన సౌకర్యాలు కల్పించారు. రెండో గురువారం సందర్భంగా శ్రీ అమ్మవారిని భక్తులు పెద్ద సంఖ్యలో దర్శించుకొని విశేష పూజలు నిర్వహించారు. మహిళలు వృద్ధులు, గర్భిణులు, పిల్లలకు ప్రత్యేక వసతులు కల్పించడంతో పాటు క్యూల్లో ఉన్న పిల్లలు, గర్భిణులు ప్రత్యేక వసతులు కల్పించడంతో పాటు క్యూల్లో ఉన్న వారికి బిస్కెట్లు, తాగునీరు, మజ్జిగ పంపిణీ చేశామన్నారు. అదేవిధంగా వృద్ధులకు, గర్భిణులకు టౌన్ కొత్తరోడ్డు నుంచి ఉచిత ఆటోల్లో దేవస్థానంకు చేర్చి అమ్మవారి దర్శనాలు కల్పించారు. రెండో గురువారం సందర్భంగా ప్రత్యేక బస్సులను నగరంలోని పలు ప్రాంతాల నుంచి అమ్మవారి దేవస్థానం వరకు ఉచితంగా నడిపారు. భారీ పోలీస్ బందోబస్తును ఏర్పాటు చేయడం జరిగిందని ఈవో తెలిపారు.



శ్రీ అమ్మవారిని దర్శించుకున్న వారిలో నగర మేయర్ గొలగాని హరివెంకటకుమారి, స్థానిక ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్, వీఎంఆర్డీఏ చైర్మన్ అక్కరమాని విజయనిర్మల, ఎమ్మెల్సీ వంశీకృష్ణ దంపతులు తదితర ప్రముఖులు ఉన్నారు. కాగా, భక్తులకు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసు యంత్రాంగం భారీ బందోబస్తు చర్యలు చేపట్టింది.

## గుండూరు-డోన్ రైలు మార్గంలో డబ్లింగ్ పనులు

### - పలు రైళ్ల రద్దు.. మరికొన్ని పాక్షిక రద్దు

**గుంతకల్లు రైల్వే, డిసెంబర్ 1 ప్రభాతవార్త** దక్షిణ మధ్యరైల్వే గుంటూరు-డోన్ ప్రధాన రైలు మార్గంలో జరుగుతున్న డబ్లింగ్ రైలు మార్గం సాంకేతిక పనులు యుద్ధ ప్రాతిపదికన జరుగుతున్నందున ఈ మార్గంలో తిరిగే పలు రైళ్లను రైల్వే శాఖరద్దు చేయడంతోపాటు, మరికొన్ని రైళ్లను పాక్షికంగా రద్దు చేసినట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. గుంటూరు రైల్వే డివిజన్ పరిధిలోని చీకటిగలపాలెం-గుండ్లకమ్మ రైల్వే స్టేషన్ల మధ్య 6 కిలోమీటర్లలో జరుగుతున్న నాన్ ఇంటర్లాకింగ్ పనులు కారణంగా,

గుంటూరు నుంచి డోన్ వెళ్లే నెంబర్ 17228 ఎక్స్‌ప్రెస్ రైలును ఈనెల 02 నుంచి 06 వరకు, డోన్ నుంచి గుంటూరు వెళ్లే నెంబర్ 17227 ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను ఈ నెల 03 నుంచి 07 వరకు పూర్తిగా రద్దు చేశారు. అలాగే రేపల్లె-మార్కాపురం-రేపల్లెల మధ్య తిరిగే నెంబర్ 07889/90 ప్రత్యేక పాసింజర్ రైళ్లను ఈ నెల 03 నుంచి 06 వరకు గుంటూరు, మార్కాపురంల మధ్య పాక్షికంగా రద్దు చేశారు.

గుంటూరు నుంచి కాచిగూడ వెళ్లే నెంబర్ 17251 ఎక్స్‌ప్రెస్ రైలును ఈ నెల05, 06 తేదీల్లో, కాచిగూడ నుంచి గుంటూరు వెళ్లే నెంబర్ 17252 ఎక్స్‌ప్రెస్ రైళ్లను ఈ నెల04, 05 తేదీల్లో గుంటూరు, మార్కాపురంల మధ్య పాక్షికంగా రద్దు చేశారు.

## హాతియా-ఎర్నాకులం మధ్య ప్రత్యేక రైళ్లు

**గుంతకల్లు రైల్వే, డిసెంబర్ 1 ప్రభాతవార్త:** ప్రయాణికుల సౌకర్యార్థం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం మీదుగా, జార్ఖండ్‌లోని హాతియ-కేరళలోని ఎర్నాకులంల మధ్య ప్రత్యేక వీక్లి ఎక్స్‌ప్రెస్ రైళ్లను నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. హాతియా నుంచి ఎర్నాకులం వెళ్లే నెంబర్ 08645 ప్రత్యేక వీక్లీ ఎక్స్‌ప్రెస్ రైలు ఈ నెల 05, 12, 19, 26 తేదీల్లో ప్రతి సోమవారం తెల్లవారు జామున 04:50 గంటలకు హాతియ నుంచి బయల్దేరి, ఎర్నాకులంకు బుధవారం తెల్లవారుజామున 1:55 గంటలకు చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో ఎర్నాకులం నుంచి హాతియా వెళ్లే నెంబర్ 08646 ప్రత్యేక వీక్లీ ఎక్స్‌ప్రెస్ రైలు ఈ నెల 08, 15, 22, 29 తేదీల్లో ప్రతి గురువారం ఉదయం 7:15 గంటలకు ఎర్నాకులం నుంచి బయల్దేరి హాతియాకు శనివారం తెల్లవారుజామున 4:30 గంటలకు చేరుకుంటుంది. మార్గ మధ్యంలో ఈ రైళ్లు రూర్కేల, జర్సుగూడ, శాంభల్పూర్, బర్గర్‌రోడ్, బాలన్ గీర్, తిత్లాఘర్, కెసింగ, మునిగూడ, రాయగ, పార్వతిపురం, బొబ్బిలి, విజయనగరం, దువ్వాడ, అనకాపల్లి, తుని, సామర్లకోట, రాజమండ్రి, నిడదవోలు, తణుకు, భీమవరం టౌన, కైకలూరు, గుడివాడ, విజయవాడ, తెనాలి, బాపట్ల, చీరాల, ఒంగోలు, కావలి, నెల్లూరు, గూడూరు, పెరంబూరు, ఆర్కోణం, కాట్పాడి, జోలారుపేట, సేలం, ఈరోడ్, తిరుప్పూర్, పోదనూరు, ప్లాఘట్, త్రిశూర్, అలువ రైల్వే స్టేషన్లలో నిలుస్తాయి. ప్రయాణీకుల రద్దీని దృష్టిలో ఉంచుకుని రైల్వే శాఖ, విశాఖపట్నం-హజరత్ నిజాముద్దీన్-విశాఖపట్నంల మధ్య తిరిగే సమత, స్వర్ణ జయంతి ఎక్స్‌ప్రెస్ రైళ్లకు అదనపు బోగీలను రైల్వే శాఖ ఏర్పాటు చేసింది. విశాఖపట్నం నుంచి హజరత్ నిజాముద్దీన్ వెళ్లే నెంబర్ 12807కు, హజరత్ నిజాముద్దిన్ నుంచి విశాఖపట్నం వెళ్లే నెంబర్ 12808 సమత సూపర్ ఫాస్ట్‌ఎక్స్‌ప్రెస్ రైళ్లకు ఈనెల 03 నుంచి అదనంగా ఎసి 3వ తరగతి బోగీలను ఏర్పాటు చేశారు. అలాగే విశాఖపట్నం నుంచి హజరత్ నిజాముద్దీన్ వెళ్లే మరో రైలు నెంబర్ 12803కు, ఈనెల 02 నుంచి, హజరత్ నిజాముద్దీన్ నుంచి విశాఖపట్నం వెళ్లే నెంబర్ 12804 స్వర్ణ జయంతి బై వీక్లీ ఎక్స్‌ప్రెస్ రైళ్లకు ఈనెల 04 నుంచి అదనంగా మరో ఎసి మూడవ తరగతి బోగీలను ఏర్పాటు చేశారు. విశాఖపట్నం నుంచి కాచిగూడ వెళ్లే నెంబర్ 12861 సూపర్ ఫాస్ట్‌ఎక్స్‌ప్రెస్‌కు ఈ నెల 01 నుంచి, కాచిగూడ నుంచి విశాఖట్నం వెళ్లే నెంబర్ 12862 సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్‌కు ఈ నెల 02 నుంచి అదనంగా మరో ఎసి రెండో తరగతి బోగీలను, తిరుపతి-విశాఖపట్నం-తిరుపతిలో మధ్య తిరిగే నెంబర్ 22708/07ఎసి డబుల్‌డెక్కర్ సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్‌లకు ఈ నెల 02 నుంచి 31 వరకు అదనంగా మరో ఎసి చర్‌కార్ బోగీని, రాష్ట్రం మీదుగా సికింద్రాబాద్-దర్భాంగా-సికింద్రాబాద్‌ల మధ్య తిరిగే నెంబర్ 17007/08 దర్భాంగ ఎక్స్‌ప్రెస్‌కు ఈ నెల 03 నుంచి జనవరి 03 వరకు అదనంగా మరో రెండు స్లీపర్ క్లాస్ బోగీలను ఏర్పాటు చేశారు. సికింద్రాబాద్-హిస్సార్-సికింద్రాబాద్‌ల మధ్య తిరిగే నెంబర్ 22737/38 సూపర్ ఫాస్ట్‌ఎక్స్‌ప్రెస్ రైలుకు ఈ నెల 06 నుంచి జనవరి 01 వరకు అదనంగా మరో స్లీపర్‌క్లాస్ బోగీని, విజయవాడ-లింగంపల్లి-విజయవాడల మధ్య తిరిగే నెంబర్ 12795/96 ఇంటర్సిటీ ఎక్స్‌ప్రెస్ రైలుకు ఈనెల 01 నుంచి జనవరి 01 వరకు అదనంగా మరో ఎసి ఛైర్‌కార్ బోగీని, నర్సాపూర్-ధర్మవరం-నర్సాపూర్‌ల మధ్య తిరిగే నెంబర్ 17247/48 ఎక్స్‌ప్రెస్ రైళ్లకు ఈ నెల 01 నుంచి జనవరి 01 వరకు అదనంగా మరో స్లీపర్‌క్లాస్ బోగీని ఏర్పాటు చేసినట్లు రైల్వే వర్గాలు తెలిపాయి.

# దేశానికే ఆదర్శంగా సచివాలయాలు

## పారదర్శకంగా ప్రజలకు సేవలు

### - పురపాలక శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్

**ఒంగోలు-ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో ఏర్పాటైన గ్రామ, వార్డు సచివాలయాల వ్యవస్థ దేశానికే ఆదర్శంగా నిలిచిందని రాష్ట్రపురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ అన్నారు. సచివాలయ



గురువారం గ్రామ, వార్డు సచివాలయ వ్యవస్థపై అధికారులతో సమీక్ష జరుపుతున్న మంత్రి సురేష్

వ్యవస్థ ద్వారా ప్రజలకు పారదర్శకంగా సేవలు అందించాలని సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్యమని మంత్రి అన్నారు. విజయవాడలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో గురువారం గ్రామ, వార్డు సచివాలయాల వ్యవస్థపై అధికారులతో మంత్రి సమీక్షించారు.. గ్రామ, వార్డు సచివాలయాల్లో అందుతున్న సేవలను అధికారులు ఈసందర్భంగా మంత్రికి వివరించారు. గ్రామ, వార్డు సచివాలయాల్లో దేశంలో ఎక్కడా లేని విధంగా 19 పోర్టల్ ద్వారా సేవలు అందుతున్నాయన్నారు.. ఈ సేవలపై ప్రజా ప్రతినిధులకు కూడ పూర్తిస్థాయి అవగాహన కల్పించాలని మంత్రి సూచించారు.. సచివాలయాల్లో అందుతున్న సేవలపై సెక్రటేరియట్‌లో కూడ డాష్‌బోర్డు ఏర్పాటు చేయాలని సూచించారు. వాలంటీర్ వ్యవస్థ ద్వారా ప్రజలకు మరిన్ని సేవలు అందుతున్నాయని అన్నారు..

గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ప్రజలకు వివిధ పథకాలను గత ప్రభుత్వం మాదిరి ఎటువంటి దళారీ వ్యవస్థ లేకుండా నేరుగా డిబిటి సిస్టమ్ ద్వారా సిఎం ప్రజలకు మేలు జరిగే కార్యక్రమాలు చేపట్టారని అన్నారు. ఎపి సేవా పోర్టల్, జగనన్న తోడు, వెస్సార్ బీమా తదితర కార్యక్రమాల అమలు తీరుపై మంత్రి సమీక్షింఛారు.. పార్టీలకు అతీతంగా అర్హులైన ప్రతిఒక్కరికీ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు నేరుగా అవినీతి రహితంగా త్వరగా అందాలనేది సిఎం జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్యమని, ఆయన లక్ష్యం నెరవేర్చేలా అధికారులు, వాలంటీర్లు, సచివాలయ ఉద్యోగులు బాధ్యతగా పనిచేయాలని మంత్రి సూచించారు. సమావేశంలో గ్రామ, వార్డు సచివాలయాల ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అజయ్ జైన్, స్పెషల్ సెక్రటరీ రాహుల్ పాండే, జాయింట్ డైరెక్టర్ వికాస్ మర్మత్, అడిషనల్ డైరెక్టర్ భావన వశిష్ట, స్టేట్ కోఆర్డినేటర్ రమేష్‌బాబు తదితరులు పాల్గొన్నారు

# అడుగు వేయనివ్వరా?

>>ఆయన గుర్తుచేసారు. రాష్ట్ర విభజన అనంతరం నూతన ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయడానికి ముందుగా పోలవరం ముంపు మండలాలను ఆంధ్ర ప్రదేశ్‌లో కలపాలని కేంద్రంపై వత్తిడి తేవడం జరిగిందన్నారు. ముంపు మండలాలను ఆంధ్రాలో కలపకపోతే పోలవరం ప్రాజెక్టు పేపరు మీదే మిగిలిపోతుందని హెచ్చరించడం జరిగిందన్నారు. ఏడు ముంపు మండలాలను కలపని పక్షంలో ప్రమాణ స్వీకారం చేయనని కేంద్రానికి చెప్పడం జరిగిందని ఆ విధంగా పోలవరం ప్రాజెక్టు ముందడుకు తాను ఎంతో కృషిచేస్తే ప్రాజెక్టులో అడుగు వేయొద్దనడానికి మీకున్న హక్కులేమిటని పోలీసులను నిలదీసారు. అవసరమైతే ఈ విషయంపై హైకోర్టును ఆశ్రయిస్తామని హెచ్చరించారు. తన పట్టు వల్లే ఆనాడు కేంద్రంలో రాజ్‌నాథ్‌సింగ్, ప్రధాని మోడి, ఉప రాష్ట్రపతి వెంకయ్యానాయుడు అందరు కలిసి రాష్ట్రపతి వద్దకు వెళ్లి ఆర్డినెన్స్ జారీచేయడానికి తీసుకున్న చర్యలు నిజం కాదాని ప్రశ్నించారు. పార్లమెంట్‌లో గవర్నమెంట్ ఏర్పడకముందే చరిత్రలో ఎన్నడూలేని విధంగా ఆర్డినెన్స్ ఇచ్చి ముంపు మండలాలను రాష్ట్రంలో కలిపారన్నారు. ఆ తరువాతే తాను ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేయడం జరిగిందని నిర్వాసితుల విషయంలో కూడా అనేక చర్యలు తీసుకున్నామన్నారు. అందువల్ల పోలవరం ప్రాజెక్టును చూసే నైతిక హక్కు తనకున్నదని నొక్కిచెప్పారు. మూడుసార్లు ముఖ్యమంత్రిగా చేసిన వ్యక్తిని ఓ జాతీయ ప్రాజెక్టును చూడడానికి నిలుపుదలచేయడం అంటే ఈ రాష్ట్రంలో ప్రజాస్వామ్యం ఏ స్థాయిలో నిరంకుశ వ్యక్తుల కబంద హస్తాల్లో చిక్కుకుపోయిందో ప్రజలు గుర్తించాలన్నారు. ఇప్పుడు రాష్ట్రంలో ఉన్నతి పూర్తిగా ఉన్మాద పరిపాలనని ఒక సైకో పాలన రౌడీల పాలనని తీవ్రంగా ధ్వజమెత్తారు. గతంలో ఎన్నడూలేని నక్సలైట్ల త్రెట్ ఇప్పుడు తెరపైకి ఎందుకు తెచ్చారని ప్రశ్నించారు. పోలవరం ప్రాజెక్టును ముఖ్యమంత్రిగా తాను 22 సార్లు సందర్శించి అనేక మెలకువలు చెప్పి 72 శాతం పనులు పూర్తయ్యేలా కృషిచేస్తే ప్రాజెక్టును చూడడానికి వెళ్లొద్దని అనడం ఎంతటి అవివేకమో ప్రజలు అర్థంచేసుకోవాలన్నారు. అందుకే తాను ప్రజలను కోరేది ఒక్కటే జగన్ దిగిపోతేనే రాష్ట్రానికి పట్టిన ఖర్మ వీడిపోతుందన్నారు.

చంద్రబాబు రెండో రోజు పర్యటనలో వేలాదిగా పార్టీ శ్రేణులు అభిమానులు రావడంతో పోలవరం వద్ద తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. పోలీసులు అడ్డగించడంతో చంద్రబాబు తన శ్రేణులతో నడిరోడ్డుపై బైఠాయించారు. ఐదుగురు సభ్యులతో కలిసివెళ్లి ప్రాజెక్టును చూస్తామని అడిగినా అంగీకరించలేదు. ఆయనను ముందుకు వెళ్లనీయకుండా బ్యారిగేట్లు అడ్డుగాపెట్టి రహదారిని అడ్డుకున్నారు. పోలీసుల తీరుపై చంద్రబాబు తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేసారు. 75 సంవత్సరాల కలగావున్న ప్రాజెక్టును తాను ముఖ్యమంత్రి అయ్యాక చేపట్టానని 72 శాతం పనులు చేయించానని అలాంటి తనను చూడడానికి అంగీకరించకపోవడం ముఖ్యమంత్రి తీరుకు నిదర్శనమని సిఎంపై తీవ్ర విమర్శలు చేసారు. చంద్రబాబు రెండోరోజు పర్యటనలో పోలవరం వద్ద తీవ్ర ఉద్రిక్తత పరిస్థితి నెలకొంది. తాను ప్రాజెక్టు పనులు చేపట్టగానే అనేక చర్యలు తీసుకున్నానని సముద్రంలోకి వృధాగా ఏటా రెండుమూడు టిఎంసిల నీరు పోతుంటే రైతులు ఇక్కడ ప్రజల సహకారంతో పట్టిసీమను ఏర్పాటుచేయడం జరిగిందన్నారు. తద్వారా కృష్ణాకు పట్టిసీమ నీరు సరఫరాచేసి కృష్ణాకు వచ్చే శ్రీశైలం నీరును రాయలసీమకు మళ్లించి అక్కడ కరువును కడతేర్చామన్నారు. అంతగా పోలవరాన్ని అభివృద్ధి చేయడం జరిగిందని ఈ ప్రాజెక్టు ఒక చరిత్రన్నారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి కనీస అవగాహన గానీ శ్రద్ధగానీ లేవన్నారు. ఆయనకు ఉత్తుత్తి బటన్‌లు నొక్కుతున్నారు తప్ప రాష్ట్రానికి జీవనాడి వంటి పోలవరం వంటి ప్రాజెక్టు చేపట్టడంలో ఘోరంగా విఫలమయ్యారన్నారు. రాష్ట్రానికి పట్టిన ఐదేళ్ల ఖర్మ పోవాలంటే జగన్‌ను వదిలించాలన్నారు. జగన్‌వంటి సైకో దిగిపోతేనే రాష్ట్రం బాగుపడుతుందన్నారు. పేదలను దోచుకుంటూ ప్రభుత్వ పుస్తకాలపై చిరునవ్వుతో బొమ్మలు వేయించుకుంటున్నారని ఎద్దేవాచేసారు. లారీలకు లారీల అక్రమ డబ్బు తాడేపల్లి ప్యాలెస్ చేరుతోందని ఆరోపించారు. జగన్ బ్రాండ్‌లతో జనం జేబులు ఆరోగ్యాన్ని పీల్చిపిప్పిచేస్తున్నారన్నారు. పట్టాదారు పాస్‌పుస్తకాలపై అసలు జగన్ ఫొటో ఎందుకని ప్రశ్నించారు. రాష్ట్రానికి ఎవరు మంచిచేసారో ఎవరివల్ల రాష్ట్రం దిగజారిపోతుందో ప్రజలు ప్రశ్నించాలని ఆయన కోరారు. జగన్ దోచుకోనిదంటూ ఏదీలేదన్నారు. రాష్ట్రానికి మంచి రోజులు రావాలన్నా పిల్లలకు ఉద్యోగాలు కావాలన్నా తిరిగి తెలుగుదేశం అధికారంలోకి రావడం ఒక్కటే మార్గమన్నారు. పేదలకు 30 లక్షల ఇళ్లు కట్టిస్తామన్న పెద్దమనిషి ఏం సాధించారని ఎద్దేవాచేసారు. తెలుగుదేశం ప్రభుత్వం నిర్మించిన టిడ్కో ఇళ్లను పూర్తిగా విస్మరించి పేద ప్రజల సొంతింటి కలను జగన్ చెరిపేసారన్నారు. ఎప్పుడు ఎన్నికలు వచ్చినా వైసిపిని ఓడించాలని ఓడిస్తారా..లేదా తమ్ముళ్లూ... అంటూ బిగ్గరగా అన్నారు. చంద్రబాబు రెండోరోజు పర్యటన ఆద్యంతం ఉద్రిక్తత మద్య సాగింది. మాజీమంత్రి పీతల సుజాత, మాజీ మంత్రి జవహర్, ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు, మాజీ ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ తదితర ఏజెన్సీ ప్రాంత నాయకులు పాల్గొన్నారు.

### విశ్వవిద్యాలయాలు రాజకీయాలకు కేంద్రమవ్వడం బాధాకరం!

# ఎన్‌పిఎఫ్ మాతృభాషలో ఉండాలి

### ఎబివిపి జాతీయ కార్యదర్శి నాగోతు హారికృష్ణ

**తిరుపతి ప్రెస్‌క్లబ్,డిసెంబర్ 1 ప్రభాతవార్త:** రాష్ట్రంలోని 14 విశ్వవిద్యాలయాలు విద్యకు కాకుండా రాజకీయాలకు కేంద్రమవ్వడం బాధాకరమని అఖిల భారత విద్యా పరిషత్(ఏబివిపి) జాతీయ కార్యదర్శి నాగోతు హారికృష్ణ అన్నారు. గురువారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో ఆయన మాట్లాడుతూ చాలా యూనివర్సిటీల ల్యాబ్‌లలో సరైన వసతులు లేక, సరైన క్వాలిటీ ఫ్యాకల్టీలు లేకపోవడంతో విద్యార్థులు తీవ్రంగా నష్టపోతున్నారని వాపోయారు. నూతనంగా తీసుకొచ్చిన జాతీయ విద్యా విధానం(ఎన్ఇపి) ద్వారా సమస్యలున్నాయని కావున కేంద్రం అమలుపరుస్తున్న ఎన్ఎఫ్‌పిని మాతృభాషలో ఖచ్చితంగా ఉండేలా అమలు చేయాలన్నారు. గత నెల నవంబర్ 27న ఏబివిపి 68వ జాతీయ మహాసభలు కార్యక్రమానికి ప్రముఖ యోగా గురువు రాందేవ్ బాబా ముఖ్య అతిథిగా విచ్చేసి విద్యార్థి నాయకులకు మార్గనిర్దేశం చేశారన్నారు. అలాగే ఇంకో ముఖ్య అతిథిగా కేంద్ర విద్యాశాఖా మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ విచ్చేసి దేశంలో ప్రవేశపెట్టిన విద్యా విధానం గురించి వివరించారన్నారు. విద్యార్థులకు విద్యతో పాటు, సేవా కార్యక్రమాలు చేస్తూ నాయకత్వ లక్షణాలు అలవర్చుకోవాలని సూచించినట్లు తెలిపారు. అనంతరం సమావేశంలో పలు డిమాండ్లను ప్రతిపాదించినట్లు ఆయన చెప్పారు. ఇందులో యూనివర్సిటీల్లో ఖాళీగా ఉన్న 70 శాతం టీచింగ్, నాన్ టీచింగ్ పోస్టులు భర్తీ చేయాలన్నారు. అడ్మిషన్లు, పరీక్ష ఫలితాలలో జరిగిన అక్రమాలు తొలగించి, రీ-వాల్యుయేషన్ ఫలితాలను ఆన్‌లైన్‌లోనే విడుదల చేయాలన్నారు. జీఓ నెంబర్ 77 రద్దు చేసి, ప్రతి ఏడాది జాబ్ క్యాలెండర్‌ను



ప్రెస్‌క్లబ్‌లో మాట్లాడుతున్న ఎబివిపి జాతీయ కార్యదర్శి నాగోతు హారికృష్ణ.

విడుదల చేయాలన్నారు. అలాగే పెండింగ్‌లో ఉన్న వసతి దీవెనను వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఏబివిపి జాతీయ కార్యవర్గ సభ్యురాలు సుప్రియ, విభాగ్ కన్వీనర్ గేటు ఎర్రిస్వామి, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సురేంద్రబాబు, ఎస్వీ. యూనివర్సిటీ జనరల్ సెక్రటరీ పురుషోత్తం, తిరుపతి రూరల్ భాగ్ కన్వీనర్ జితేంద్ర, తదితరులు పాల్గొన్నారు.



## ఉప ముఖ్యమంత్రి సమక్షంలో టిడిపి నుంచి వైఎస్సార్సీలో చేరిన తెలుగుదేశం యువత

**అనకాపల్లి, డిసెంబర్ 1 ప్రభాతవార్త** మాడుగుల మండలం ఎల్.పొన్నవోలు గ్రామానికి చెందిన 25 మంది తెలుగుదేశం పార్టీ యువ నాయకులు వైసీపీ పార్టీ కండువాలు కప్పుకున్నారు. వైసీపీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు సీఎం జగన్‌మోహన్ రెడ్డి ఆదర్శాలు తమను ప్రభావితం చేశాయని, బూడి ముత్యాల నాయుడు నాయకత్వంలో గ్రామాలు అభివృద్ధి చెందడం ద్వారా సంతోషకరమని నూతనంగా పార్టీలో చేరిన యువత అన్నారు. పొన్నవోలు గ్రామ సర్పంచ్ వి.ప్రభాకర్ రాజు (చిన్ని) మాజీ సర్పంచ్ గండి పడాల శ్రీనివాస్, పార్టీ ప్రెసిడెంట్ జోగడ లక్ష్మణరావు, కన్వీనర్ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో చామంతి అర్జున్‌రావు, ఇందుపల్లి రామస్వామి, నరేష్, కె.ప్రసాద్, శ్యాంకుమార్,

ఉపేంద్ర, నరేష్ కిరణ్‌కుమార్, వరహాలు, రమేష్‌రాజు, తదితరులు తారువ డిప్యూటీ సీఎం క్యాంప్ కార్యాలయంలో ఉపముఖ్యమంత్రి సమక్షంలో పార్టీలో చేరారు.

చేరికల అనంతరం పార్టీలో చేరిన అర్జునరావుకు మండల యువ విభాగం అధ్యక్ష బాధ్యతలను పార్టీ నాయకులు అందజేశారు.

## తొలి రోజే 85శాతానికిపైగా రాష్ట్రంలో వైఎస్సార్ పెన్షన్ పంపిణీ

### - సుమారు 50లక్షల మందికి రూ.1250కోట్లు వరకు పెన్షనులు పంపిణీ

**విజయవాడ,నవంబరు01,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో వైఎస్సార్ పెన్షన్ కానుక పంపిణీ గురువారం తెల్లవారు జాముకే పంపిణీ ఆరంభమైంది. సాయంత్రానికి 85శాతానికిపైగానే గ్రామ, వార్డు సచివాలయ సిబ్బంది పెన్షనులను పంపిణీ చేసింది. ప్రభుత్వం రాష్ట్రంలో అవ్వతాతలు, వితుంతు, దివ్యాంగులతో పాటు దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులకు ఏపీలో వైఎస్సార్ పెన్షన్ కానుక పంపిణీను పంపిణీ చేస్తుంది. 69లక్షలకు పైగా పెన్షనరులకు ప్రతి నెల 1,584.87 కోట్లను ప్రభుత్వం విడుదల చేసింది. గ్రామ, వార్డు సచివాలయాల వారిగా ఆ ప్రాంతంలోని లబ్దిదా రురుల సంఖ్య ఆధారంగా పెన్షన్ డబ్బును ప్రభు త్వం ఆయా సచివాలయాల బ్యాంకు ఖాతాల్లో జమచేసింది. ఎటువంటి సాంకేతిక కారణాలతో ఏ ఒక్క లబ్దిదారునికికి పెన్షన్ అందలేదనే మాట రాకూడదన్న సీఎం జగన్ ఆదేశాలను అనుసరించి నేటి నుంచే గ్రామ/వార్డు సచివాలయాల వాలంటీర్లు రంగంలోకి దిగారు.

# విపక్షాలపై కక్షపూరితంగా వ్యవహారిస్తున్న కేంద్రం




సమావేశంలో మాట్లాడుతున్న చాడ వెంకటరెడ్డి

### ● సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి

**హుస్నాబాద్, డిసెంబరు 1, ప్రభాతవార్త:** కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చిన నుండి ప్రతిపక్షాలపై కక్ష పూరితంగా వ్యవహరిస్తుందని సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు, హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి మండిపడ్డారు. గురువారం హుస్నాబాద్‌లోని అణభేరి సింగిరెడ్డిల అమరుల భవన్‌లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశంలో ఎమ్మెల్యేలె, ఎంపిలు, ఎమ్మెల్సీలు ప్రజా సేవలను పక్కన పెట్టి డబ్బుల సంపాదనే ధ్యేయంగా పని చేస్తుందని విమర్శించారు. దేశంలో ఉన్న నేర పూరిత ప్రజా ప్రతినిధుల కేసులను సుప్రీంకోర్టు సత్వరమే పరిష్కరించాలని, న్యాయవ్యవస్థ కళ్లు తెరిస్తేగానీ అప్పుడే దోషులకు సరైన శిక్షపడుతుందని తద్వారనే నేరాలు తగ్గుముఖం పడుతాయన్నారు. బిజెపి ప్రభుత్వం ఇలాంటి విధానాలు మానుకోవాలని హితవు పలికారు. బిజెపి పాలనలో స్కీంలు పోయి, స్కాంలే ఎక్కువ జరుగు తున్నాయని ఎద్దేవా చేశారు. చట్టం పని చట్టం చేసుకుంటూ పోతే అప్పుడే న్యాయం జరుగడంతో పాటు ప్రజలకు చట్ట వ్యవస్థపై గౌరవం పెరుగుతుం దన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రతి పక్షాలపై కుట్రలు చేస్తూ ఈడి, ఐటి దాడులు చేపిస్తోందని, బిజెపి పార్టీ అధికారంలో ఉన్న రాష్ట్రాలలో సైతం ఈడి, ఐటి దాడులు నిర్వహించినప్పుడే అసలు దొంగలు బయటపడతారన్నారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా కార్యదర్శి మంద పవన్, రాష్ట్ర సమితి సభ్యులు గడిపె మల్లేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు అశోక్, కోయ్యడ సృజన్‌కుమార్, ఎడల వనేష్, కనుకుంట్ల శంకర్, ఆయా మండలాల కార్యదర్శులు కొమ్ముల భాస్కర్, ముంజ గోపి, కౌన్సిల్ సభ్యులు సంజీవరెడ్డి, సరోజన, జిల్లా మహిళా అధ్యక్షు రాలు పద్మ, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జేరిపోతుల జనార్ధన్, ఏఐవైఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు జనగాం రాజ్‌కుమార్, శ్రీనివాస్, శంకర్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

**ఆర్టీసిలో సంక్షేమ మండళ్లను రద్దు చేయాలి**

ఆర్టీసిలో సంక్షేమ మండళ్లను రద్దు చేయాలని సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడ వెంకట్‌రెడ్డి డిమాండ్ చేశారు. ఆర్టీసిలో ట్రేడ్ యూనియన్ల కార్యకలాపాలకు అనుమతించాల న్నారు. ఆర్టీసి కార్మిక సంఘాలను రద్దు చేయడం సమంజసం కాదన్నారు. వాటిని వెంటనే కొనసాగించాలని చాడ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఆర్టీసిలో కార్మికులు చాలీచాలని వేతనాలతో అధికపని ఒత్తిడితో పని చేస్తున్నారని తెలిపారు. ప్రభుత్వరంగ సంస్థల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తున్న ముఖ్య మంత్రి కె చంద్రశేఖరరావు .. రాష్ట్రంలో కూడా ఆర్‌టీసీ వంటి ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడాలని విజ్ఞప్తి చేశారు. ఫిట్‌మెంట్‌తో కూడిన వేతనసవరణ అమలుపరచాలని డిమాండ్ చేశారు. జనవరి 2020 నుంచి రావలసిన 6 డిఎలను, రిటైర్డ్ అయిన, చనిపోయిన ఆర్‌టీసీ ఉద్యోగుల కుటుంబసభ్యులకు లీవ్ ఎన్‌క్యాష్‌మెంట్ నగదు, 2013 వేతన సవరణ ఏరియర్స్, బాండ్స్‌కు సంబంధించిన డబ్బులు, సహకార సంఘాలకు ఉన్న బకాయి డబ్బులు చెల్లించాలని చాడ కోరారు. తక్షణమే ట్రేడ్ యూనియన్ కార్యకలాపాలను పునరుద్ధరించి, గుర్తింపు సంఘ ఎన్నికలను నిర్వహించాలని చాడ వెంకట్‌రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## స్కాలర్‌షిప్ రద్దు నిర్ణయాన్ని కేంద్రం ఉపసంహారించుకోవాలి

### సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని

**హైదరాబాద్, డిసెంబరు 1, ప్రభాతవార్త:** 2022-23 ఆర్థిక సంవత్సరం నుంచి 8వ తరగతిలోపు ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, ఇబిసి, పేద విద్యార్థులకు ఇచ్చే స్కాలర్‌షిప్‌లను ఇవ్వబోమని కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రక టించ డం సరైంది కాదని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం అన్నారు. తక్షణమే ఈ ప్రకటనను వెనక్కి తీసుకోవాలని ఆయన కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పేద విద్యార్థులకు ఇస్తున్న స్కాలర్‌షిప్‌లు వారి చదువుకు ఎంతోకొంత ఉపశమనంగా ఉంటుందన్నారు. కానీ ప్రస్తుతం ఉచిత నిర్బంధ విద్యను సాకుగా చూపి కేవలం 9, 10 తరగతుల విద్యార్థులకే ఈ స్కాలం ర్షిప్‌లను పరిమితంచేసే విధంగా కేంద్ర ప్రభుత్వం కుట్ర పన్నిందని తమ్మి నేని మండిపడ్డారు. దీని వల్ల ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, ఇబిసి విద్యార్థులు చదు వులకు దూరమై డ్రాపౌట్స్ పెరిగే ప్రమాదం ఉందన్నారు. దేశం 100 శాతం అక్షరాస్యత సాధించాలని ఒకవైపు చెబుతూనే ఇలాంటి ప్రమాదకర నిబంధనలు తేవడంతో లక్ష్యం నెరవేరదన్నారు. తక్షణమే ఈ నిర్ణయాన్ని వెనక్కు తీసు కోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని తమ్మినేని వీరభద్రం డిమాండ్ చేశారు.

తెర



**తన స్టామినా ఏంటో , తనకు ఏ పాత్రలు సెట్ అవుతాయో తెలుసుకుని, ఆ దిశగా సాగిపోతున్న హీరో .. మిగిలినవారికి దొరకని ఛాన్స్ ఒకటి అడివి శేష్‌కు దొరికింది.. హీరోలు నిర్మాతలుగా మారితే ఆ సినిమాకు హీరోగా అడివి శేష్‌నే తీసుకోవటం, మహేష్‌బాబు తీసిన మేజర్‌కు శేష్‌నే హీరో.. నాని తీసిన హిట్2కు కూడ డిటో.. త్వరలో నాగ్ తీయబోతున్న సినిమాలోనూ శేష్ హీరో.. హిట్ 2 సినిమా విడుదల నేపథ్యంలో అడివి శేష్‌తో ఇంటర్వ్యూ విశేషాలు..**

## నాకు సినిమా తప్ప మరోటి పట్టదు..

**ఎందుకు అలా? మీ వర్క్ మీద మీకు నమ్మకం లేకనా? సంతృప్తి పాయింట్ అన్నది లేకనా?**

నమ్మకం అని కాదు. ఇంకా బెటర్, ఇంకా బెటర్ అని అనుకుంటూనే ఉంటాను. అదే సమస్య.. ఎక్కడో విన్నాను. నిరంతరం ప్రాక్టీస్ చేస్తేనే సచిన్ కాగలం అని.. సచిన్‌ను కావాల నుకుంటున్నాను.

**అంతేనా హిట్2ను హిట్ చేసి తీరాల్సిన బాధ్యత మీద ఉందను కుంటున్నారా?**

అదేం లేదు.. ఏ సినిమా చేసినా హండ్రెడ్ పర్సంట్ ఇవ్వటానికి చూస్తాను.

**థ్రిల్లర్ అంటేనే ఓ సెట్ ఆఫ్ ఆడియెన్స్‌కు పరిమితం అవుతాయి.. హిట్2 ఆ విషయంలో మరీ లిమి టెడ్ అవుతుందని ఏమైనా అన్పిస్తోందా?**

థ్రిల్లర్లకు ఆ సమస్య ఎపుడూ ఉం టుంది.. సాధారణంగా థ్రిల్లర్ సినిమాల్లో కిల్లర్‌కు కూడ ఒక ఫ్లాష్‌బ్యాక్ , మోటివ్ సెట్ చేస్తూ ఉంటారు. అంలాంటిది ఏమీ లేకుండా హిట్2 డిజైన్‌చేశాను. ఎవరుచంపారు. అన్నది కాకుం డా ఎందుకు చంపారు అన్నది కీలకంగా ఉంటుంది.. అందు వల్ల రెగ్యులర్ యూత్ ఆడియెన్స్ టికెట్‌లతో పాటు అదనపు టికెట్‌లు కూడ తెగుతాయనే అనుకుంటున్నాను..

**మీకంటూ మీకు నప్పే పాత్రలు , సినిమాలు సెట్ చేసుకున్నారు.. మొత్తానికి ఓ లైన్‌లోకి ఒదిగిపోయారు. మరి దీనిని విస్తరించుకుంటూ ముందుకు వెళ్లే ఆలోచనలు ఉన్నాయా?**

కచ్చితంగా కొంచెం కొంచెంగా పెంచుకోవాలనే చూస్తున్నాను.. మేజర్ అలాంటి ప్రయత్నమే. త్వరలో ఓ ఆస్కార్ అవార్డు సినిమాను తెలుగులో చేస్తున్నాను. పాన్‌ఇండియా లెవల్‌లో ఉంటుంది.. అన్నపూర్ణ సంస్థతో పాటు ఓ హాలీవుడ్ సంస్థ కూడా ఈసినిమాతో ఇక్కడ పరిచయం అవుతోంది. చాలా రఫ్ క్యారెక్టర్ అందులో నాది.

**హీరోలు సినిమా నిర్మించాలంటే మీరే గుర్తుకొస్తారు?**

అదేదో అలా సెట్ అవుతోంది. నా వర్క్‌మీద నమ్మకం అని అనుకుంటాను. అది నా అదృష్టం

**హిట్2 అయిన తర్వాత కూడ ఇంకా సినిమాలేనా? పెళ్లికి గ్యాప్ ఏమైనా తీసుకుంటారా?**

పెళ్లి ఆలోచన అంతగా లేదు.. ఎందుకంటే ఇంట్లో అమ్మ నాన్నకే సమయం ఇవ్వలేకపోతున్నాను.. నాకు సినిమా తప్ప మరోటి పట్టదు..



పార్టీలకు కూడ దూరం.. అందువల్ల ఇపుడైతే పెళ్లి గురించి ఆలోచన లేదు.. చేసుకోవాలి. ఇక తర్వాత పెళ్లే అని ఎప్పడయినా అన్పిస్తే అపుడు ఉంటుంది.

**సినిమాలో మీరు ఉంటే స్క్రిప్టు కెలికేస్తారనే భయం దర్శకులకు ఉంటుందా?**

నేను కెలకను.. నేను రైటర్‌గా ఉన్న సినిమాలకు ఎలాగూ అలా అనుకునే అవకాశం ఉంటుంది.. రైటింగ్ చేయని హిట్ 2 లాంటి సినిమాల విషయంలో అనేక సందేహాలు వ్యక్తం చేస్తాను.. వాటికి సమాధానాలు వస్తే చేయి కాదు వేలు కూడ పెట్టనక్కర్లేదు. హిట్ 2 సినిమా విషయంలో నా సందేహాలకు దర్శకుడు స్క్రిప్టులోనే సమాధానాలు ఇచ్చేశారు. అందువల్ల ఈసినిమాకు నేను హీరోను మాత్రమే.

**ఇంకా ఎన్నాళ్లు ఇలా సటిల్ట్ పెర్ఫామెన్స్, ఫ్లర్టింగ్, లిప్ లాక్స్. .బోర్ కొట్టేస్తే..?**

అలా అని కాదు. అమెరికాలో పుట్టి పెరగటం వల్ల సటిల్డ్ పెర్ఫామెన్స్ అలవాటు.. ఈసినిమాలో కాస్త దాన్ని దాటి చేశాను.. మిగిలినవన్నీ కథకు అనుగుణంగానే తప్ప కావాలని కాదు.

**హిట్2 విషయంలో కొంచెం టెన్షన్‌గా కన్పిస్తున్నారు?**

ఏ సినిమా టైమ్‌లో అయినా ఇలాగే ఉంటాను. కావాలంటే మేజర్ ప్రమోషన్ వీడియోలు చూడండి.. అది బై డిఫాల్ట్ నాలో ఉంది. విడుదల కు ముందు టెన్షన్ పడటం, ఎంతకూ చేస్తున్నదే చేస్తూ ఉండటం,, నిర్మాత వదిలేస్తే ఆ సినిమా అలా చేస్తూనే ఉంటాను.. ఒకటికి పది వేల వెర్షన్లు ..

# 'తిరగబడరా సామి' ప్రారంభం

యంగ్ హీరో రాజ్‌తరుణ్ హీరోగా ప్రముఖ దర్శకుడు ఎఎస్ రవికుమార్ చౌదరి దర్శకత్వంలో రూపొందుతున్న చిత్రం 'తిరగబడరా సామి'.. సురక్ష ఎంటర్‌టైన్‌మెంట్ మీడియా పతాకంపై నిర్మాత మల్కాపురం శివకుమార్ ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు.. ఈచిత్రం పూజా కార్యక్రమాలు గ్రాండ్‌గా ప్రారంభమయ్యాయి.. నిర్మాతల మండలి అధ్యక్షుడు సి.కల్యాణ్ క్లాప్ ఇవ్వగా,



ప్రముఖ నిర్మాత కెఎస్ రామారావు కెమెరా స్విచ్చాన్ చేశ్శారు.. మరో ప్రముఖ నిర్మాత పోకూరి బాబూరావు స్క్రిప్టును అందించారు. ఈ కార్యక్రమంలో దర్శకుల సంఘం అధ్యక్షుడ కాశీ విశ్వనాద్, దర్శకుడు వీరశంకర్, గోనంగి సుబ్బారావు, నర్రాశివాసు, రాజా వన్నెంరెడ్డి, బెక్కం వేణుగోపాల్, నిర్మాతల సంఘం కార్యదర్శి టి. ప్రసన్నకుమార్, ప్రముఖ నిర్మాత డి.ఎస్‌రావు, జీవిత రాజశేఖర్ పాల్గొ న్నారు. ఈచిత్రానికి జెబి సంగీతం అందిస్తున్నారు. జవహర్‌రెడ్డి సినిమాటోగ్రాఫర్‌గా పనిచేస్తు న్నారు. ఎగ్జిక్యూటివ్ నిర్మాతగా బెక్కం రవీందర్ వ్యవహరిస్తున్నారు. యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా రూపొందుతున్న ఈచిత్రం త్వరలోనే చిత్రీకరణ ప్రారంభించుకోనుంది.




# 'ముఖచిత్రం' ట్రైలర్

వికాస్ వశిష్ట, ప్రియ వడ్లమాని, చైతన్యరావ్, అయేష్ ఖాన్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న చిత్రం ముఖచిత్రం.. ఈసినిమాలో హీరో విశ్వక్‌సేన్ ఓ కీలక పాత్రలో నటిస్తున్నారు.. దర్శకుడు సందీప్ రాజ్ ఈచిత్రానికి కథ, స్క్రీన్‌ప్లే మాటలు అందిస్తున్నారు.. ఈచిత్రాన్ని నిర్మాత ఎస్.కెఎన్ సమర్పణలో పాకెట్ మనీ పిక్చర్స్ పతాకంపై ప్రదీప్ యాదవ్ , మోహన్ యల్ల నిర్మిస్తున్నారు. ఈసినిమాతో గంగాధర్ దర్శకుడిగా టాలీవుడ్‌లో అడుగుపెడుతున్నారు. ఈసినిమా ఈనెల 9న



విడుదలకు సిద్ధమవుతోంది.. తాజాగా ట్రైలర్‌ను విడుదల చేశారు. దర్శకుడు సాయిరాజేష్ మాట్లాడుతూ, నేను తప్ప కలర్‌ఫొటో చిత్రానికి పనిచేసిన వాళ్లందరూ ఈసినిమాలో ఉన్నారని అన్నారు. సందీప్ రాజ్ మరోసారి ఓక్లాసిక్ మూవీ చేశాడని ఆశిస్తున్నా అన్నారు. చిత్ర దర్శకుడు గంగాధర్ మాట్లాడుూత, ముఖ చిత్రం చిన్న చిత్రంగా మొదలైంది కానీ విశ్వక్‌సేన్ మా టీంలోకి వచ్చాక పెద్దసినిమా అయ్యిందన్నారు టీజర్ కట్ చేసి ఆయనకు చూపించినపుడు నా పాత్ర ఏంటి అని కూడ అడగకుండా ఈసినిమా నేను చేస్తాన మీరు షూటింగ్ డేట్ ఫిక్స్ చేసుకోండి అని అన్నారని తెలిపారు. సంగీత దర్శకుడు కాలభైరవ, హీరోయిన్లు అయేషా ఖాన్, ప్రియా వడ్లమాని, వికాస్ వశిష్ట, సందీప్ రాజ్, ఎస్కేఎన్, విశ్వక్‌సేన్ తదితరులు మాట్లాడారు.

# జిన్నా: ఓటిటి రిలీజ్ డేట్ ఫిక్స్



లేటెస్ట్‌గా ఈ దీపావళి కానుకగా టాలీవుడ్‌లో వచ్చినటువంటి చిత్రాల్లో మంచు వారి డైనమిక్ హీరో మంచు విష్ణు హీరోగా పాయల్ రాజ్ పుత్ హీరోయిన్‌గా అలాగే సన్నీలియోన్ మరో కీలకపాత్రలో నటించిన చిత్రం జిన్నా.. దర్శకుడు హత్యా తెరకెక్కించిన ఈ చిత్రం హారర్ అండ్ అండ్ కామెడీ ఎంటర్‌టైనర్‌గా అయితే వచ్చింది. మరి ఆడియెన్స్‌ను థియేటర్లలో థ్రిల్ చేసిన ఈ చిత్రం ఇపుడు ఓటిటి వీక్షకులను అలరించేందుకు రెడీ అయ్యింది. మరి చిత్ర స్ట్రీమింగ్ హక్కులు అమెజాన్ ప్రైమ్ వీడియోలో డిసెంబర్2 నుంచే అందుబాటులోకి రానున్నట్టుగా కన్ఫర్మ్ అయ్యింది. అపుడు మిస్ అయ్యి ఇపుడు చూడాలి అనుకుంటున్నవారికి శుభవార్తే ఇది.

# విజయ్ మూవీ తెలుగులో రీరిలీజ్



గత కొన్నాళ్ల నుంచిటాలీవుడ్ కొత్త ట్రెండ్‌స్టార్ట్ అయిన సంగతి తెలిసిందే.. కొత్త పాత చిత్రాలు కొన్ని స్పెషల్‌షోలు రీరిలీజ్‌లతో అభిమానులు అయితే ప్రదర్శించుకుం టున్నారు. అయితే ఇది మన టాలీవుడ్ సినిమాల నుంచి ఎక్కువగా కన్పిస్తుండగా లేటెస్ట్‌గా అయితే తెలుగులో తమిళ హీరో విజయ్ నటించిన భారీ హిట్ చిత్రం అదిరింది ..రిలీజ్‌కు రెడీ అయ్యిం ది... దళపతి విజయ్ సినీ ఇండస్ట్రీలో అడుగుపెట్టి 30 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా అయితే హైదరాబాద్ సుదర్శన్‌లో ఈ నెల 4న సాయంత్రం 6గంటలకు స్పెషల్ షో ప్లాన్‌చేశారు.. ఈచిత్రాన్ని దర్శకులు అట్లీ తెరకెక్కించారు. సమంత, కాజల్ హీరోయిన్లుగా నటించారు. ఏఆర్‌రెహమాన్ సంగీతం అందించారు.

# 'తునివు' డేట్‌పై ఆసక్తి



కోలీవుడ్ సినిమా వద్ద భారీ బాక్సాఫీసు క్లాష్ వచ్చే ఏడాది సంక్రాంతిలో ఫిక్స్ అయిన విషయం తెలిసిందే. అక్కడి స్టార్‌హీరోలు దళపతి విజయ్, హీరో అజిత్‌కుమార్ హీరోలుగా నటించిన చిత్రాలు 'వారిసు', 'తునివు' సంక్రాంతి బరికి అనౌన్స్‌కావ టంతో అంతటా ఆసక్తి నెలకొంది.. ఈ ఎపిక్ క్లాష్ సౌత్ ఇండియా సినిమా వద్ద చాలాక్రేజీగా మారింది.. కొన్ని రోజులు వరకు కూడ ఈచిత్రాలు డేట్స్ రెండు కూడ బయటకు రాకుండా మేకర్స్ సస్పెన్స్‌గా ఉంచారు. ఇపుడు విజయ్ సినిమా జనవరి 12కి డేట్ లాక్ చేసుకోగా, నెక్ట్స్ అయితే ఇపుడు అందరూ అజిత్ సినిమా వైపు చూస్తున్నారు.. రీసెంట్‌గా అయితే రెండు సినిమాలు ఒకరోజు వచ్చే ఛాన్స్ ఉందని బజ్ విన్పిస్తోంది. తునివు డేట్‌తో అయితే క్లారిఫై కానుంది.. ఈచిత్రం ఓ రోజు ముందు వస్తుందా? వెనుక వస్తుందా? అనేది తెలియాలంటే కొద్దిరోజులు వెయిట్ చేయాల్సిందే మరి.

# రష్యాలో ఐకాన్‌స్టార్!



ఐకాన్‌స్టార్ అల్లు అర్జున్ ప్రస్తుతం తన 'పుష్ప' మూవీ ప్రమోషన్స్ కోసం రష్యాలో పర్యటిస్తున్న సంగతి తెలిసిందే.. ఆయనతో పాటు యూనిట్ . చిత్ర దర్శకుడు సుకుమార్, హీరోయిన్‌రష్మిక మందన్నా నిర్మాతలు కూడ ఉన్నారు. అక్కడ ఈచిత్రం టీం మీడియా సమావేశాలు, ఇతర కార్యక్రమాలు అన్నీ సోషల్ మీడియా ద్వారా వైరల్ అవుతున్నాయి.. తాజాగా బన్నీ ఫొటో ఒకటి వైరల్ అవుతోంది.. ఐకాన్‌స్టార్ అనే పేరుకు తగ్గట్టుగా ఈ ఫొటోలోఆయన కన్పిస్తున్నారంటూ అక్కడి మీడియా పేర్కొం టోంది.. రష్యాలో ఈ రేంజ్ స్టైల్, బాడీ లాంగ్వేజ్ తో అక్కడి వారిని కూడ ఆయన ఆశ్చర్య పరుస్తున్నారని అభిమానులు కామెంట్లు పెడుతున్నారు. అక్కడ పదలు కొద్దీ ప్రీమియర్ షోలకు, ప్రమోషనల్ మీడియా సమావేశాలకు అల్లు అర్జున్‌తోపాటు యూనిట్ సభ్యులు హాజరుకాబోతున్నారు.

# 'రిపీట్' మూవీ ఓ సరికొత్త థ్రిల్లర్: హీరో నవీన్‌చంద్ర

హీరో నవీన్ చంద్ర నటించిన కొత్త చిత్రం 'రిపీట్'. మధుబాల కీలకపాత్రలో నటిస్తున్నారు, సత్యం రాజేస్, మైమ్ గోపి, స్మృతి వెంకట్, అచ్యుత్‌కుమార్ తదితరులు ఇతర పాత్రల్లో కన్పించనున్నారు.. ఫీజీ ముత్తయ్య, విజయ్ పాండే నిర్మించిన ఈచిత్రానికి అరవింద్ శ్రీనివాసన్ దర్శకత్వం వహిస్తున్నారు. గురువారం ఈచిత్రం డిస్నీ ప్లస్ హాట్ స్టార్‌లో స్ట్రీమింగ్ కానుంది.. ఈసందర్భంగా చిత్రంలో నటించిన అనుభవనాలను హీరో నవీన్ చంద్ర తెలిపారు. ఆయన మాటల్లోనే.. ఈసినిమాను డెజావు పేరుతో తమిళంలో రూపొం దించారు. దాన్నుంచి తెలుగులోకి రిపీట్ మూవీగా చేశారు. రియల్ ఇన్ సిడెంట్స్ ఆధారంగా తెరకెక్కించిన చిత్ర మిది.. గురు వారం నుంచి డిస్నీ ప్లస్ హాట్ స్టార్‌లో స్ట్రీమింగ్ అవు తోంది. ఈసినిమా చూస్తున్న వాళ్లు నాకు రాత్రి నుంచే స్క్రీన్ షాట్స్ పంపుతున్నారు. స్టార్టింగ్ నుంచి ఎండింగ్ వరకు ఎంగేజింగ్‌గా ఉందని చెబుతున్నారు. ఈ సినిమాలో విక్రమ్ అనే క్యారెక్టర్ లో నటించాను.. ఒక మూడ్‌లో సెటిల్డ్‌గా పెర్ఫార్మ్ చేయాల్సిన క్యారెక్టర్ ఇది. ఇలాంటి కథల్లో నటించేటపుడు ఏకబిగిగా షూటింగ్ చేసేయాలి. కొద్దిరోజులు మరో సినిమాకు పనిచేసి ఇక్కడి కొస్తే ఆ ఫీల్ ఉండదు.. అందుకే డే అండ్ నైట్ షూటింగ్ చేసి ఈసినిమాను కంప్లీట్ చేశాం.. రిపీట్ మూవీలో మధుబాల గారితో కలిసి పనిచే యటం మంచి ఎక్స్‌పీరియన్స్ ఇచ్చింది.. నేను ఆవిడకు అభిమానిని... ఒక ఫ్యాన్‌బాయ్ లాగా ఆమెతో కలిసి నటించాను.. నవీన్ జీ అని పిలిచేది.. నేను రాత్రిళ్లు షూటింగ్ చేయటం చూసి ఆమె ఇన్‌స్పైర్ అయి తను రెండు రోజులు నైట్ షూట్స్ చేశారు. కెరీర్ బిగినింగ్‌లో ఇలా రెస్ట్ లేకుండా షూటింగ్స్ చేశామని, మళ్లీ ఈసినిమాకు అలా పనిచేశామని ఆమె చెప్పింది.. అందరితో చాలా గౌరవంగా సరదాగా ఉంటారు మధుబాల గారు. ఈసినిమా తెలుగు వెర్షన్ చేస్తున్నపుడు నా సీన్స్, డైలాగులు తెలుగులో షూట్ చేశాం. సత్యం రాజేష్ కీరోల్ చేశాడు.. మా దర్శకుడు చాలా సింపుల్.. ఈ కథకు ఉన్నంత బడ్జెట్‌లో కాంపాక్ట్‌గా రూపొందించారు. నేను డైరెక్టర్, కెమెరామెన్ కలిసి మంచి అండర్ స్టాండింగ్‌తో వర్క్‌చేశాం.. డిస్నీ ప్లస్ హాట్‌స్టార్‌లో నా మూవీస్, వెబ్‌సిరీస్‌లు బ్యాక్‌టు బ్యాక్ వస్తున్నాయి.. హాట్‌స్టార్ చూసేవాళ్లంతా నా మూవీస్ ఫాలో అవుతున్నారు. ఇటీవల పరంపర రిలీజైంది.. దాంతో నాకు మంచి గుర్తింపు వచ్చింది.. ప్రస్తుతం వీరసింహారెడ్డి, రామ్‌చరణ్-శంకర్ చిత్రాలతోపాటు మరిన్ని ఇంట్రెస్టింగ్ ప్రాజెక్టులు చేస్తున్నాను. ఓటిటి, మూవీ ఏదైనా నటుడిగా బాగా పెర్ఫార్మ్ చేయటమే నా బాధ్యత.





# చుండ్రును తగ్గించే హెయిర్ ప్యాక్స్ !



సీజన్ ఏదైనా సరే.. సౌందర్యపరంగా చిన్న చిన్న సమస్యలు తలెత్తడం సహజమే! అవి కేవలం చర్మ సంబంధితమైనవే కాదు.. కేశాలకు చెందినవి కూడా కావచ్చు. ఈ తరహా సమస్యలన్నింట్లోనూ చుండ్రు బాగా ముఖ్యమైంది. వాతావరణంలో కలిగే మార్పులు, మన శరీరంలో హార్మోన్ల స్థాయుల్లో జరిగే మార్పులు, జుట్టును సరిగ్గా శుభ్రం చేసుకోకపోవడం, కేశాలకు చెందినవి. వాతావరణంలో కలిగే మార్పులు. మన శరీరంలో హార్మోన్ల స్థాయుల్లో జరిగే మార్పులు, జుట్టును సరిగ్గా శుభ్రం చేసుకోకపోవడం, కేశాలు పూర్తిగా ఆరకముందే ముడివేసుకోవడం.. ఇలా కారణం ఏదైన చుండ్రు ఏర్పడి దానివల్ల జుట్టు విపరీతంగా రాలిపోయి, నిర్జీవంగా మారిపోవడం మామూలేః ప్రత్యేకించి కొంతమందిలో శీతాకాలంలో చుండ్రు సమస్య మరింత ఎక్కువగా ఉంటుంది. మరి, ఈ సమస్యకు హెన్నా పొడి ఉపయోగించి చక్కటి ఉపశమనం పొందచ్చని మీకు తెలుసా? ఇందుకోసం మనం చేయాల్సిందల్లా దీన్ని ఇట్లో దొరకే సహజసిద్ధమైన పదార్థాలతో కలిపి హెయిర్ ప్యాక్స్‌లు తయారుచేసి వేసుకోవడమే..! ఇంతకీ ఆ హెయిర్‌ప్యాక్స్ ఎలా తయారుచేసుకోవాలి? అవి చుండ్రును తగ్గించి జుట్టును మెరిపించడంలో ఎలా దోహదం చేస్తాయి? తెలుసుకుందాం..



**పెరుగు, నిమ్మరసంతో...** చుండ్రు సమస్యను తగ్గించడంలో పెరుగు, నిమ్మరసం పాత్ర కూడా కీలకమే. ఇందుకోసం నాలుగు టేబుల్‌స్పూన్ల హెన్నా పొడిలో రెండు టేబుల్‌స్పూన్ల నిమ్మరసం వేసి కలపాలి. ఆపై ఆ మిశ్రమలో పెరుగు వేస్తూ పేస్ట్ అయ్యేంత వరకు ఉండలు లేకుండా మృదువుగా కలుపుకోవాలి. ఈ మిశ్రమాన్ని జుట్టు కుదుళ్ల నుంచి చివర్ల వరకు అప్లై చేసుకొని అరగంట పాటు ఉంచుకోవాలి. ఇప్పుడు గాఢత తక్కువగా ఉండే షాంపూతో తలస్నానం చేస్తే సరిపోతుంది. ఈ చిట్కాను వారం లేదా పదిహేను రోజులకోసారి పాటించడం వల్ల క్రమంగా చుండ్రు తగ్గుముఖం పడుతుంది.

**మందారంతో...** మందార ఆకులు, పువ్వులలో ఉండే గుణాలు జుట్టు సమస్యల్ని తగ్గించడంలో చక్కగా ఉపయోగపడతాయి. ఇందుకోసం నాలుగు టేబుల్‌స్పూన్ల హెన్నా పొడిలో ఎండబెట్టి పొడి చేసిన మందార ఆకులు, పువ్వుల పొడిని కొద్దిగా వేసి, ఈ మిశ్రమానికి కాస్త ఉసిరి పొడి, మెంతుల పొడి కలపాలి. ఇప్పుడు ఇందులో కొద్దికొద్దిగా పెరుగు వేసుకుంటూ మృదువైన పేస్ట్‌లా కలుపుకోవాలి. ఈ మిశ్రమాన్ని జుట్టు కుదుళ్ల నుంచి చివర్ల వరకు పట్టించి పూర్తిగా ఆరనివ్వాలి. ఆపై గాఢత తక్కువగా ఉండే షాంపూతో తలస్నానం చేస్తే చుండ్రు సమస్య ఇట్టే పరిష్కారమవుతుంది. అలాగే ఈ హెయిర్‌ప్యాక్ జుట్టు రాలడాన్నితగ్గించడంలోనూ దోహదం చేస్తుంది.



**మెంతులతో...** జుట్టు ఆరోగ్యానికి మెంతులు ఎంత మంచివో ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. అందుకే వీటిని కొన్ని హెయిర్ ప్యాక్‌లలో కూడ ఉపయోగిస్తుంటారు. చుండ్రును తగ్గించడానికి తయారుచేసుకొనే ప్యాక్‌లలో భాగంగా కూడా మెంతుల్ని వాడతారు. ఇందుకోసం నాలుగు టేబుల్‌స్పూన్ల హెన్నా పొడి, రెండు టేబుల్‌స్పూన్ల నిమ్మరసం, రెండు టేబుల్ స్పూన్ల పెరుగుతో పాటు ఒక్కో టేబుల్‌స్పూన్ చొప్పున ఆలివ్ నూనె, వెనిగర్, **మెంతిపొడి..** వీటన్నింటినీ బాగా కలుపుకొని రాత్రంతా అలాగే ఉంచాలి.



మరుసటి రోజు ఉదయాన్నే ఈ మిశ్రమాన్ని కుదుళ్ల నుంచి చివర్ల వరకు అప్లై చేసుకొని రెండుమూడు గంటలపాటు ఆరనివ్వాలి. ఆపై గాఢత తక్కువగా ఉండే షాంపూతో తలస్నానం చేస్తే సరిపోతుంది. ఇలా తరచూ చేస్తుంటే చుండ్రు సమస్య నుంచి త్వరలోనే బయటపడే అవకాశం ఉంటుంది. ❑

## చెలి చిట్కా

కేకు ఇష్టమైనా గుడ్డువాసన పడదు కొందరికి. అటువటివారు ఏం చేయాలంటే కేకు విశ్రమానికి రెండు ఎంఎంల నిమ్మరసం చేర్చితే చలు. గుడ్డు వాసన రాదు.



# వివక్షపై ఆమె పోరాటం



పని ఒక్కటే. కానీ గుర్తింపు కొచ్చేసరికి 'ఆడ', 'మగ' తేడా ! ప్రభుత్వమూ ఇదే ధోరణి ప్రదర్శిస్తే సమానత్వానికి తావేది? దీన్నే నిలదీశారు వినయ. దాని కోసం 23 ఏళ్ల నుంచి పోరాడుతున్నారు. ఎట్టకేలకు హైకోర్టు నుంచి స్పందన దొరకడమే కాదు.. వ్యవస్థలో మార్పుకీ కారణమయ్యారు. ఇలా ఎన్నో రకాల వివక్షల మీద ఆవిడ యుద్ధం చేస్తున్నారు.

వినయ ఎన్‌ఎ.. కేరళలోని త్రిశూర్‌లో కానిస్టేబుల్‌గా కెరియర్ ప్రారంభించారు. ప్రభుత్వ దరఖాస్తులు, ఎఫ్‌ఐఆర్ లాంటి వాటిలో మహిళలకు స్థానం లేకపోవడాన్ని గమనించారావిడ. ఎక్కడైనా వివరాలు రాయాల్సి వస్తే 'సంరక్షుడి'గా నాన్న పేరు, అమ్మాయి పెళ్లైతే భర్త పేరుంటుంది. ఇద్దరూ లేనప్పుడే అమ్మ ప్రస్తావన.. ఇది లింగ వివక్షే కదా? అంటూ 1999లో ఆవిడ కోర్టులో కేసు వేశారు. తన వాదనను సమర్థిస్తూ 2001లో తీర్పు వెలువడింది. అప్పటి నుంచి వెంటాడుతుంటే దీన్ని అమల్లోకి తీసుకొస్తున్నట్టుగా అడ్మినిస్ట్రేటివ్ రిఫార్మ్స్ కమిటీ తాజాగా సర్క్యులర్ విడుదల చేసింది. భర్తకు బదులుగా భాగస్వామి. తండ్రితోపాటు తల్లి పేరు చేర్చడం వంటి ఎన్నో మార్పులకు అందులో చోటిచ్చారు. 'ఇప్పటికైనా మార్పు మొదలైనందుకు సంతోషం నేనీ పిటిషన్ వేసేప్పుడు నువ్వు చేసేది పిచ్చి పని. ఆ దరఖాస్తు నేరుగా చెత్తబుట్టలోకే వెళ్తుంది అని గేలి చేశారంతా. రిట్ పిటిషన్ సిద్ధం చేయడంలో సాయంచేసిన హైకోర్టు క్లర్క్ ఒక్కరే అభినందించారు. ఒక్కరైనా తోడు నిలిచారన్న బావన నాలో మరింత విశ్వాసాన్ని పెంచింది' అని చెబుతారీమె.

**గ్రౌండ్‌లు అబ్బాయిలకేనా ?** పోలీసులకు ఏటా ఆటల పోటీలుంటాయి. అయితే అవి మగవారికే! మేమెందుకు అర్హులం కాదంటూ వినయ ప్రశ్నించారు. మహిళా కానిస్టేబుళ్లపై పై అధికారుల చెడు ప్రవర్తననీ బయటపెట్టారు. మగ, ఆడ కానిస్టేబుళ్లంటూ తేడాలుండకూడదని పోరాడారు. ఈ 33 ఏళ్లలో ఇలాంటి పోరాటాలెన్నో! కొన్నిసార్లు సస్పెండ్ అయినా గౌరవంగా తిరిగొచ్చారు. జీవితంలో ఆటల పరిచయం లేని గ్రామీణ మహిళల్ని మైదానాల్లో దింపారు. 2014లో విమెన్ ఇంటిగ్రేషన్ అండ్ గ్రోత్ త్రూ స్పోర్ట్స (వింగ్స్) అనే సంస్థని ప్రారంభించి ఫుట్‌బాల్, వాలీబాల్ ఆటల్లో శిక్షణివ్వడమే కాదు.. మగవారితో కలిపి పోటీలూ నిర్వహిస్తున్నారు. వీరిలో 35 ఏళ్లకు పైబడినవారే ఎక్కువ. కేరళలో ఓనమ్ సమయంలో 'పులికలి' నిర్వహిస్తారు. మగవాళ్లు శరీరంపై పులిలా పెయింటింగ్ చేసుకొని డప్పుల చప్పుళ్లకు నృత్యం చేస్తారు. 2016లో ఆసక్తి ఉన్న మహిళలకి 'వింగ్స్' ద్వారా పులికలి శిక్షణ నిచ్చి. పాల్గొనేలా చూడటంతోపాటు ఆవిడా పాదం కదిపారు. అప్పట్నుంచి రాష్ట్రవ్యాప్తంగా మహిళలూ ఇందులో పాల్గొనడం ప్రారంభమైంది. 55 ఏళ్ల వయసులో ఆవిడ కేరళ సంప్రదాయ నృత్యం ఒట్టంతుల్లల్ నేర్చుకున్నారు. నవరాత్రుల్లో మగవాళ్లు చేసే ఈ నృత్యాన్ని ఈ ఏడాది వేడుకల్లో ప్రదర్శించారు కూడా. 'ఇవేవీ ఎవరికో వ్యతిరేకంగా చేసినవి కాదు. మహిళ అన్న కారణంలో ఆంక్షలు ఎందుకు ఉండాలి? అందరికీ సంతోషంగా ఉండే హక్కు ఉంది. దాన్ని కాపాడేందుకు ఇది నా వంతు ప్రయత్న'మంటున్న వినయ ఇప్పుడు ఇరింజల్‌కూడా గ్రామీణ మహిళా పోలీస్ స్టేషన్ ఎస్‌ఐ. తన అనుభవాలను ఓ పుస్తక రూపంలోనూ తీసుకొస్తున్నారట. ❑

# ఫ్రెండ్ తో బ్రేకప్ ..

'స్నేహమేరా జీవితం.. స్నేహమేరా శాశ్వతం..' అన్నాడో సినీ కవి. శాశ్వతమనుకున్న స్నేహబంధం కూడా అప్పుడప్పుడూ చిక్కుల్లో పడచ్చు. చినికి చినికి గాలి వానలా మారి ఇద్దరూ విడిపోయేదాకా రావచ్చు. మరి, అప్పటిదాకా మన అనుకున్న వాళ్లే మన నుంచి దూరమైతే ఆ బాధను తట్టుకోగలమా? ఆళ్ల జ్ఞాపకాల నుంచి బయటపడగలమా? అంటే.. అది మా వల్ల కాదనే సమాధానమే వస్తుంది చాలా మంది దగ్గర్నుంచి! అలాగని దాన్నే తలచుకుంటూ ఎన్నాళ్లని అక్కడే ఆగిపోతాం..? అందుకే ఆ ఆలోచనల్లోంచి సాధ్యమైనంత త్వరగా బయటపడి



కొత్త జీవితాన్ని ప్రారంభిచంమంటున్నారు నిపుణులు. **కారణాలివేనా?** కష్టాల్లోనూ, సుఖాల్లోనూ తోడుండేది స్నేహమే అంటుంటారు. అలాంటి అనుబంధం విడిపోవడానికి ప్రత్యక్షంగా, పరోక్షంగా కొన్ని కారణాలున్నాయంటున్నారు. నిపుణులు.

- **అసూయ..** ఎలాంటి బంధంలోనైనా చిచ్చుపెడుతుందిది. ఒకసారి ఎదుటివారిపై ఆ ఫీలింగ్ మొదలైందంటే.. వాళ్లు చేసే ప్రతి పనిలోనూ నెగెటివ్ అంశాలే కనిపిస్తాయి. తప్పు తెలుసుకొని మనసు మార్చుకుంటే సరే సరి. లేదంటే తెగే దాకా బంధాన్ని వదిలిపెట్టడి.
- ఎలాంటి అనుబంధంలోనైనా మనస్పర్థలు, గొడవలు సహజం. ఎంత ప్రాణ స్నేహితుల మధ్యైనా అప్పుడప్పుడూ ఇవి వస్తుంటాయి. అయితే కొంతమంది వీటిని తేలిగ్గా తీసుకొని తమ ఫ్రెండ్స్‌తో తిరిగి కలిసిపోతే.. మరికొందరు వీటినే పట్టుకొని వేలాడుతుంటారు. ఇలాంటి ఉడుంపట్టు ఇద్దరి మధ్య అనుబంధాన్ని దూరం చేస్తుందే తప్ప దగ్గర చేయదు.
- స్నేహమంటే ఇద్దరు వ్యక్తులకే పరిమితం కావాలని లేదు.. ఇలా ఎక్కువమంది స్నేహితులున్నప్పుడు ఒకరితోనే సమయం గడపడం కుదరచ్చు. కుదరకపోవచ్చు. ఇలాంటప్పుడు ఎదుటివారిని అపార్థం చేసుకొని విడిపోయేవారూ లేకపోలేదు.
- స్నేహమంటే జీవితంలో ఒక భాగం మాత్రమే! ప్రేమ, పెళ్లి పేరుతో స్నేహితురాలు మీకు దూరమైనం మాత్రాన ఆమెను అపార్థం చేసుకోవడం, నాతో అంతకుముందు లాగా గడపట్లేదని, మాట్లాడట్లేదని అనుకోవడం సరికాదు. ఇది కూడా అర్థం చేసుకోకుండా కొంతమంది తమ ఫ్రెండ్స్‌ని శాశ్వతంగా దూరం చేసుకుంటుంటారు.
- చాడీలు ఏ అనుంధాన్నైనా నాశనం చేస్తాయి. ఇద్దరి మధ్య వచ్చే మూడో వ్యక్తితోనే ఇవి అను బంధంలో చిచ్చుపెడతాయి. ఒక్కోసారి ఈ మూడో వ్యక్తి కుటుంబ సభ్యులు/తల్లిదండ్రులు కూడా కావచ్చు. ఈ క్రమంలో మీ గురించి వారికి, వారి గురించి మీకు చెడుగా చెప్పడం, అవి నిజమే అనుకొని నమ్మి చేజేతులా తమ స్నేహాన్ని దూరం చేసుకున్న ఆరిని ఎంతమందిని చూడలేదు మనం.
- నమ్మకం లేని చోట ప్రేమే కాదు.. స్నేహమూ ఉండదు. కారణమేదైనా ఒకరిపై మరొకరు నమ్మకం కోల్పోయిన మరు క్షణం నుంచే ఇద్దరి మధ్య దూరం పెరగడం మొదలవుతుందంటున్నారు నిపుణులు. ఇది శాశ్వతంగా స్నేహాన్ని దూరం చేయచ్చంటున్నారు. ❑

# కాఫీ మిల్క్ షేక్

ఇన్‌స్టంట్ కాఫీ-ఒకటిన్నర స్పూను, చల్లని పాలు-రెండున్నర కప్పులు, నీల్లు -పావు కప్పు, చక్కెర-నాలుగు స్పూన్లు, వెనీలా ఐస్‌క్రీమ్-ఆరు స్కూప్స్, ఐస్ క్యూబ్స్-5.



**కావలసిన పదార్థాలు :** ఇన్‌స్టంట్ కాఫీ-ఒకటిన్నర స్పూను, చల్లని పాలు-రెండున్నర కప్పులు, నీల్లు-పావుకప్పు, చక్కెర-నాలుగు స్పూన్లు, వెనీలా ఐస్‌క్రీమ్-ఆరు స్కూప్స్, ఐస్ క్యూబ్స్-5

**తయారీ విధానం :** బ్లెండర్ జార్‌లో ఇన్‌స్టంట్ కాఫీ, నీళ్లు, చక్కెర వేసి తిప్పాలి. ఇందులోనే ఐస్‌క్యూబ్స్, రెండు వెనీలా ఐస్ స్కైప్స్, చల్లని పాలు వేసి ఇంకొసారి తిప్పాలి. దీన్ని గాజు గ్లాసులోకి వేసి పైన ఐస్ క్రీమ్ స్కూప్ వేస్తే కాఫీ మిల్క్ షేక్ రెడీ. ❑

# వికారంగా అనిపిస్తోందా ?

గర్భం దాల్చిన మొదటి నెల నుంచే 'అమ్మ'కు కష్టాలు మొదలు. హార్మోనుల్లో మార్పులు చికాకు కలిగిస్తోంటే.. వాంతులు, వికారం నీరసం పరుస్తాయి. ప్రతి చిన్న వాసనా కడుపులో తిప్పేస్తున్నట్లు చేస్తుంది. ఈ సమస్య తొలి నెలల్లో మరీ ఎక్కువ. దీన్నుంచి తప్పించుకోవాలా.. చిట్కాలివిగో!

ఉదయాన్నే చిన్నగ్లాసు నీటిలో కాస్త నిమ్మరసం, తేనె కలిపి తీసుకోండి.. ఉపశమనంగా ఉంటుంది. ఎక్కడికి వెళుతున్నా నిమ్మకాయనో, దాంతో చేసిన ఎసెన్షియల్ ఆయిల్‌ను కర్చీఫ్‌పై వేసుకొనో తీసుకెళ్లండి. వికారంగా అనిపించినప్పుడల్లా వాసన చూస్తే సరి. సమస్య దూరమవుతుంది.



- ఇలాంటి సమయాల్లో బిస్కెట్లు దగ్గర ఉంచుకోవాలట. కడుపులో తిప్పినట్లుగా అనిపించినప్పుడు చిన్న ముక్క తినేస్తే సరి. నీళ్లూ చేదుగా అనిపిస్తున్నాయి కదూ! బలవంగా అనిపించినప్పుడు చిన్న ముక్క తినేస్తే సరి.
- నీళ్లూ చేదుగా అనిపిస్తున్నాయి కదూ ! బలవంతంగా తాగితేనేమో వెంటనే బయటికి వచ్చేస్తుంటాయి. అలాంటప్పుడు. ఒకేసారి తాగొద్దు. గుర్తుంచుకొని మరీ కొద్దికొద్దిగా తాగాలి. అప్పుడే శరీరం డీ హైడ్రేట్ కాకుండా ఉంటుంది. నీటిలో పండ్ల ముక్కలు వేసుకుని తాగొచ్చు. మజ్జిగ, జ్యూసులు తీసుకున్నా మంచిదే.
- విటమిన్ బి6 ఈ సమస్యను దూరం చేయగలదు. అరటి పండ్లు, చేప, అవకాడో, బ్రౌన్ రైస్, మొక్కజొన్న, నట్స్‌లో ఇది సమృద్ధిగా దొరుకుతుంది. వీటిని రోజువారీ ఆహారంలో చేర్చుకుంటే సరి. చిన్న అల్లం ముక్కను బుగ్గన ఉంచుకోండి. లేదూ ఉదయాన్నే స్పూను అల్లం రసంలో తేనె కలిపి తీసుకున్నా, అల్లం టీ తాగినా ప్రయోజనం ఉంటుంది.
- ఎక్కువ నూనె, కారం ఉన్న ఆహారానికి దూరంగా ఉండాలి. మూడు పూటల లెక్కన కాకుండా తక్కువ మొత్తంలో ఎక్కువ సార్లు తింటే ఆహారం సులువుగా జీర్ణమవుతుంది. ❑

# కొన్ని అలవాట్లు కొంపముంచేస్తాయ్ !

**కెరియర్‌లో ఉన్నతస్థాయికి వెళ్లాలని ఎవరికుండదు? దానికోసం కష్టపడుతుం టాంకూడా. అయితే ఈ ప్రక్రియలో ప్రవర్తనదీ ప్రధాన పాత్రే ! దాన్నీ గమనించుకోవాలంటున్నారు నిపుణులు. లేదంటే ప్రమాదమంటున్నారు.**

◆ ఏమరుపాటో, తొందరపాటులో చూసుకోకపోవడమో.. కారణమైదైతేనేం తప్పులు సాధారణమే. కావాలని ఎవరూ చేయరు నిజమే. అయినా బాధ్యత తీసుకోక తప్పదు. పని చేస్తేనే పొరపాట్లు వస్తాయి. వాటిని అంగీకరించినప్పుడే పాఠాన్నీ నేర్చుకోగలుగుతారు. కాబట్టి, దాన్నో అవమానంగా తీసుకొని ఇతరులపై నెట్టే ప్రయత్నం చేయకండి.

◆ పని చేసేచోట నిరూపించుకోవాలి. అనుకోవడం మంచిదే.ఇంట్లో చేస్తున్నాంగా. ఆఫీసూ అలాగే అనుకొని అన్నీ సొంతంగా చేసేయాలన్న తాపత్రయమొద్దు. పనిభారం పంచుకుంటే ఎంత సులువవుతుందో.. ఒక్కరే మీద వేసుకుంటే అంత ఒత్తిడికి కారణమవుతుంది. దాని ఫలితమే పనిలో తప్పిదాలు, నాణ్యతా లోపాలు, నమ్మకస్తులను చుట్టూ ఉండేలా చూసుకోండి. వాళ్లతో పంచుకోండి. పనీ సులువవుతుంది. విజయాలూ త్వరగా దక్కు తాయి.

◆ రోజూ సమయం కంటే ముందొచ్చి కూర్చోమని ఎవరూ అడగరు. కానీ తరచూ ఆలస్యాన్ని మాత్రం ఎవరూ సహించలేరు. ఇల్లు, పిల్లల బాధ్యతలు ముగించుకొని రావడానికి సమయం పడుతుంది. నిజమే.. ఎప్పుడైనా అంటే సరే ! కానీ తరచూ జరుగుతోంటే ఇతరులకీ ఇబ్బంది సమయపాలనని నియమంగా పెట్టుకోవాలి.

◆. ఆరోగ్యం బాలేదనో, ప్రతిదీ పద్ధతిగా జరగట్లేదనో తరచూ చెబుతోంటే ఎలా అనిపిస్తుంది. విసుగొస్తుంది కదా! మీరూఅలాచేయకండి. తరచూ ప్రతికూలంగా, ఫిర్యాదు చేస్తూ మాట్లాడేవాళ్లని ఎవరూ భరించలేరు. దీంతో దూరం



పెడుతుంటారు. ఇక ఎదిగేదెలా?

◆ నలుగురూ పనిచేసే చోట అభిప్రాయ భేదాలు రాకుండా ఉంటాయా? అలాగని మీకు వ్యతిరేకంగా ఆట్లాడిన వాళ్లందరూ శత్రువులనుకోవద్దు. ఆ కోపాన్ని మనసులో ఉంచుకొని వాళ్లేం చెప్పినా. వ్యతిరేకించడం, ప్రతి విషయానికి ఫిర్యాదు చేయడం లాంటివీ చేయొద్దు. బాస్‌సహా ప్రతి ఒక్కరితోనూ సత్సంబంధాలు నెరపండి. ఏ విషయంలోనైనా వాదించుకున్నా తిరిగి మాట్లాడే ప్రయత్నం చేయాలి. అప్పుడే ముందుకు సాగగలరు. ❑

# తులసీపత్ర వ్రతం

ఆధ్యాత్మికం

వస్తు సేకరణ ప్రమాదకరమని చెబుతుండే వారు రమణ మహర్షి. అనేక సందర్భాల్లో ఆచరించి చూపారు. కూడా ఒకసారి ఓ భక్తుడు వెండి కప్పులు, కంచాలు ఇస్తే, ఆయన వెనక్కి పంపించేసి నొచ్చుకోవద్దని చెప్పారు. పక్కనున్న శిష్యుడితో 'మన కప్పులున్నాయి కదా'! అంటూ నవ్వి, కొద్ది దూరంలో ఉన్న కొబ్బరి చిప్పల్ని చూసి తల పంకించారు. అవే వారి కప్పులు. ఖరీదైన సామాన్లను ఆశ్రమంలో పోగుచేస్తే వాటిని కాపలా కాయడానికి శిష్యుల సమయం వ్యర్థమవుతుంది అన్నారోసారి. మరో భక్తుడు రమణులకు వెండి పాదుకల పైన బంగారు పువ్వులు తాపడం చేయించి బహుఆనంగా ఇవ్వబోతే 'దేవడిచ్చిన కాళ్ల కన్నా ఇవేం ఎక్కువ కాలం పనిచేవు కదా' అన్నారు. రమణ మహర్షి సహజ సామగ్రితోనే అనేక వస్తువులు రూపొందించేవారు. ఉన్నవ ఇవిరిగిపోతే మరమ్మతులు చేసేవారు. ఒకసారి ఆయన ధరించే గోచీకి చిరుగులు పడ్డాయి. దాన్ని చూస్తూ ఇంద్రికి వెయ్యి కళ్లన్నట్టుగా నా కౌపీనానికి ఎన్ని కళ్లో' అంటు నవ్వి, తుమ్మ ముల్లును సూదిగా చేసి రంధ్రాలను కట్టేశరు. ఒక బక్తుడు పంఖా ఇవ్వబోతే తన చేతులనూ పక్కనే ఉన్న విసనకర్రనూ చూఏపి.. ఇవి చావా? అన్నారు.



మరోసరి ఒక భక్తురాలు తాను లక్ష తులసీ పత్ర వ్రతం చేయబోతున్నట్టు చెప్పింది. ఆయన ఆందోలనగా వద్దు .. వద్దు తులసీపత్ర వ్రతం చేసే బదులు లక్షసార్లు నీ చేతిని నువ్వుగిల్లుకో న్నారు. లక్ష తులసి ఆకులకు సేకరించేం దుకు లక్ష సార్లు తులసి మొక్కలను గాయపరచొద్దనేది భావం. ఏ రూపంలోనూ ఎవరినీ హింసించకూడదన్నది రమణుల హితబోధ. ❑



# ఫ్రాన్స్‌పై ట్యునీసియా గెలుపు

**అల్‌రయాన్(ఖతార్):** ఫిఫా ప్రపంచకప్ నాకౌట్‌ముందు మరో సంచలనం నమోదయింది. ఇప్పటికే ప్రీక్వార్టర్స్ బెర్త్ దక్కించుకున్న డిఫెండింగ్ ఛాంపియన్‌ఫ్రాన్స్ తమ చివరిలీగ్‌లో అనూహ్యంగా ఓడింది. ఆ జట్టుజోరుకు అనామక ట్యునీషియా బ్రేక్‌వేసి మెగా టోర్నీలో సంచలనం రేపింది. బుధవారం జరిగిన గ్రూప్‌డి పోరులో ట్యునీషియా 1:0తో ఫ్రాన్స్‌ను ఓడించింది. మరో మ్యాచ్‌లో డెన్మార్క్‌ను ఆస్ట్రేలియా ఓడించడంతో ట్యునీషియా నాకౌట్ బెర్త్ దూరం అయింది. అయినా తమ చరిత్రలో చిరకాలం గుర్తుండిపోయే విజయం సాధించింది. 65శాతం బంతిని తన కబ్జాలోనే ఉంచుకున్నా ట్యునీషియాతోపోలిస్తేఫ్రాన్స్ ఆటగాళ్ళు రెట్టింపుపాసులు అందించినా గోల్‌కొట్టడంలో విఫలం అయ్యారు. ఎంబాపే సహ కొందరుఫ్రాన్స్ ఆటగాళ్ళు మంచి ఛాన్స్‌లను వృధాచేశారు. ప్రథమార్ధంలోఫ్రాన్స్ స్పష్టమైన పైచేయి సాధించినా జట్టుగోల్‌చేయకుండా ట్యునీషియా రక్షణ వ్యూహం పనిచేసింది. సెకండాఫ్‌లో కొంచెం దూకుడుగా కదిలిన ట్యునీషియా ఆటగాళ్ళు 58వ నిమిషంలో మంచి అవకాశం సృష్టించుకున్నారు. నిర్ణీత సమయం 90 నిమిషాలు పూర్తి అయి ఇంజురీ టైమ్ మొదలయ్యాక ఇంకోనిమిషం ఆట మిగిలి ఉండగా ఫ్రాన్స్ స్టార్‌గ్రీజ్‌మెన్ ట్యునీషియా బాక్స్‌లో బంతి అందుకుని మెరుపుషాట్‌తోనెట్‌లోకి పంపించేశాడు. దీనితో ట్యునీషియా ఆటగాళ్ళు షాక్‌తిన్నారు. కానీ రిఫరీ రిప్లేకోరితే అది ఆఫ్‌సైడ్ అని తేలడంతోఫ్రాన్స్‌కు గోల్ దక్కలేదు. మ్యాచ్ ట్యునీషియా సొంతం అయింది. ప్రపంచకప్‌లో ఆరుసార్లు తలపడిన ఆస్ట్రేలియా రెండోసారి నాకౌట్‌కు చేరింది. గ్రూప్‌డి మరోమ్యాచ్‌లో ఆసీస్ 1:0తో డెన్మార్క్‌పై విజయం సాధించింది. 60వ నిమిషంలో మాథ్యూ లెకీ విన్నింగ్ గోల్‌చేసి 2006 తర్వాత ఆసీస్‌ను ప్రీక్వార్టర్స్‌కు చేర్చాడు. ఈగ్రూప్‌లో తొలిరెండు మ్యాచ్‌ల్లో విజయాలు, చివరిమ్యాచ్‌లో ఓటమితోఫ్రాన్స్, ఆరుపాయింట్లతో గ్రూప్ టాపర్‌గా నిలిచింది. ఆస్ట్రేలియా కూడా అవే పాయింట్లతోఉన్నా గోల్ డిఫరెన్స్‌తో రెండోస్థానంలో ఉంది. ఒకగెలుపు, ఓటమి డ్రాతో ట్యునీషియా నాలుగుపాయింట్లతోమూడోస్థానంలో ఉంది. డెన్మార్క్ ఒక డ్రా, రెండు ఓటములతో ఒక పాయింట్‌తోనాలుగోస్థానం దక్కించుకుంది.

# ముగ్గురుసభ్యులతో కొత్త క్రికెట్‌సలహాకమిటీ!



**న్యూఢిల్లీ:** బిసిసిఐ కొత్తక్రికెట్ సలహాకమిటీనిప్రకటించింది. ముగ్గురుసభ్యులతోకూడిన ఈ కమిటీ వివరాలు వెల్లడించింది. మాజీ క్రికెటర్లు అశోక్ మల్హోత్రా, జతిన్ పరంజపే, సులక్షణ నాయక్‌లతో తాజాగా భర్తీచేసింది. ఈ సిఏసి తక్షణమే తమ బాధ్యతలను స్వీకరించింది. టి20 ప్రపంచకప్ వైఫల్యంతో వేటుకు గురైన చేతన్‌శర్మ సారథ్యంలోని సెలక్షన్‌కమిటీస్థానంలో కొత్త సెలక్షన్‌ప్యానెల్ ఏర్పాటవుతుంది. ఈనెల 15వరకూ గడువున్న ఈప్రక్రియలో ఇప్పటికే 100మందికిపైగా దరఖాస్తులుచేసుకున్నారు. వడపోసినమందిలో కొత్త సిఏసి ఐదుగురిని ఎంపికచేసింది. కొత్త సిఏసికి ఎంపికైన మల్హోత్రా భారత్ తరఫున ఏడు టెస్టులు, 20 వన్డేలు ఆడాడు. జతిన్ టీమిండియాకు నాలుగు వన్డేల్లోప్రాతినిధ్యం వహించాడు. ఇక సులక్షణభారత మహిళాక్రికెట్‌జట్టులో చాలాకాలం సేవలందించింది. ఆమె తన 11 ఏళ్లక్రికెట్‌కెరీర్‌లో రెండుటెస్టులు,46 వన్డేలు, 31 టి20లు ఆడింది. సెలక్షన్‌కమిటీతోపాటు జట్టుకోచ్‌లను కూడా సిఏసియే ఎంపికచేస్తుంది. బిసిసిఐ అనుసరించాలనిభావిస్తున్న స్ప్లిట్‌కోచింగ్‌తోపాటు వేర్వేరు కెప్టెన్లప్రతిపాదనలపైనా చర్చించాల్సి ఉంటుంది. ప్రస్తుత కోచ్‌లపనితీరుతోపాటు సెలక్షన్‌కమిటీతో రొటేషన్‌పాలసీ వంటి అంశాలు చర్చించి వాటిపై బిసిసిఐకి క్రికెట్ సలహా కమిటీ నివేదిక అందచేస్తుంది.

# ఫిఫా టోర్నీనుంచి ఇరాన్, వేల్స్ నిష్క్రమణం

**దోహా:** ఫిఫా ప్రపంచకప్ టైటిల్‌ఫేవరేట్లలో ఒకటైన ఇంగ్లండ్ అంచనాలను నిలబెట్టుకుంటూ నాకౌట్‌కు చేరింది. ఎలాంటి నాటకీయతకు తావులేకుండా వేల్స్‌పై గెలిచి అగ్రస్థానంతో ముందంజవేసింది. ఇరాన్ మరోవైపు పోటీ ఎదుర్కొని నిలబడ్డ అమెరికాగ్రూప్‌లో రెండోస్థానంతో ప్రీక్వార్టర్స్‌లో అడుగుపెట్టింది టోర్నీనుంచి ఇరాన్, వేల్స్ నిష్క్రమించాయి. అర్ధరాత్రి దాటినతర్వాతజరిగిన గ్రూప్‌బి పోరులో ఇంగ్లండ్ 3:0తేడాతో వేల్స్‌ను చిత్తుచేసింది. రెండు గోల్స్‌తో మార్కస్ రష్‌ఫోర్డ్ 50వ, 68వ నిమిషాల్లో సత్తా చాటాడు. ఫిల్‌ఫోడెన్ 51వనిమిషంలో గోల్‌కొట్టాడు. 2020 యూరోఫైనల్‌లో ఇటలీతో పెనాల్టీ షూటౌట్‌లో గోల్‌చేయడంలో విఫలం అయి జాతి వివక్ష దూషణలకు గురైన రష్‌ఫోర్డ్ ఇపుడు ఆదేశానికి హీరోగా నిలిచాడు. ఆట పదోనిమిషంలోనే గోల్‌చేసేందుకు రష్‌ఫోర్డ్‌కు మంచి అవకాశం వచ్చింది. కానీ ప్రత్యర్థి గోల్‌కీపర్‌ను అతడు దాటలేకపోయాడు. 38వ నిమిషంలో ఫోడెన్ కిక్‌గోల్ పోస్టుపైనుంచి వెళ్లిపోయింది. రెస్ట్ తర్వాత ఇంగ్లండ్ ఉద్ధృతంచేసింది. ఫ్రీకిక్‌సాయంతో పెనాల్టీప్రదేశం బయటినుంచి బంతిని నేరుగా గోల్‌పోస్ట్‌లోకి పంపించి రష్‌ఫోర్డ్ ఖాతాతెరిచాడు. వెంటనే కెప్టెన్ హ్యారీకేన్ బంతి అందుకున్న ఫోడెన్ ఎలాంటి తప్పుచేయకుండా గోల్ సాధించాడు. ప్రత్యర్థిని అందుకునేందుకు వేల్స్‌కూడా గట్టిగానే ప్రయత్నించింది. కానీ గోల్ పోస్టువరకు అడ్డుగోడలా నిలిచిన ఇంగ్లండ్ గోల్‌కీపర్ పిక్‌ఫోర్డ్ ముందు ఆజట్టు ఆటలుసాగలేదు. అంతలోనే ఇద్దరు డిఫెండర్లను, గోల్‌కీపర్‌ను తప్పిస్తూ రష్‌ఫోర్డ్ చక్కటిగోల్‌చేసాడు. బంతి గోల్‌కీపర్ కాళ్ళమధ్యనుంచి లోపలికి వెళ్లింది. తర్వాత ఆధిక్యాన్ని ఇంగ్లండ్ నిలబెట్టుకుంది. మూడుమ్యాచ్‌ల్లో రెండు విజయాలు, ఒడ్రాతో గ్రూప్‌లో అగ్రస్థానంలో ఇంగ్లండ్‌నిలిచింది. 64 ఏళ్లతర్వాతప్రపంచకప్‌లో ఆడిన వేల్స్‌జట్టు ఒడ్రా, రెండు ఓటములతో చివరిస్థానంతో నిష్క్రమించింది. ప్రీక్వార్టర్స్‌లో సెనెగల్‌తో ఇంగ్లండ్ తలపడనుంది.



# లబుషేన్, స్టీవ్‌స్మిత్‌ల డబుల్‌సెంచరీ



**పెర్త్:** వెస్టిండీస్‌తో జరుగుతున్న తొలిటెస్ట్‌లో ఆస్ట్రేలియా బ్యాటర్ స్టీవ్‌స్మిత్ 311 బంతుల్లో 17 ఫోర్లతో 200 పరుగులుచేసి నాటౌట్‌గా నిలిచాడు. మార్నస్ లబుషేన్ 350 బంతుల్లో 20ఫోర్లు సిక్స్‌తో 204 పరుగులుచేసి డబుల్‌సెంచరీతో చెలరేగారు. తమకు కలిసొచ్చిన ఫార్మాట్‌లో చెలరేగిపోయారు. దాంతో 293/2 ఓవర్‌నైట్‌స్కోర్‌తో రెండోరోజు ఆటను కొనసాగించిన ఆసీస్ తొలి ఇన్నింగ్స్‌ను 598/4తో డిక్లేర్‌చేసింది. ఓపెనర్ డేవిడ్ వార్నర్ ఐదు విఫలం అయినా ఉస్మాన్ ఖ్వాజా 65, ట్రావిస్ హెడ్ 99 తో రాణించారు. విండీస్ బౌలర్లలో క్రెగ్‌బ్రాత్‌వైట్ రెండు వికెట్లు, జైడెన్‌సీల్స్, కైల్‌మేయర్స్ తలోవికెట్ పడగొట్టారు. టెస్టుల్లో 29వ సెంచరీచేసిన స్టీవ్‌స్మిత్ ఆస్ట్రేలియా దిగ్గజ క్రికెటర్‌బ్రాడ్‌మాన్‌రికార్డును సమంచేసాడు. స్మిత్ 155 ఇన్నింగ్స్‌లో 29 సెంచరీలుచేయగా బ్రాడ్‌మాన్ 79 ఇన్నింగ్స్‌లో ఈఘనతసాధించాడు. భారత క్రికెట్ సచిన్‌టెండుల్కర్ 148వ ఇన్నింగ్స్‌లో 29 శతకాలుపూర్తిచేసాడు. ఆస్ట్రేలియా తరఫున టెస్టుల్లో అత్యధికశతకాలు చేసిన క్రికెటర్లలో రికీపాంటింగ్ 41, స్టీవ్‌వా 32, మాథ్యూ హెడెన్30 తర్వాతస్థానంలోనిలిచారు. 293/2 ఓవర్‌నైట్‌స్కోర్‌తో రెండోరోజు ఆటను కొనసాగించిన ఆసీస్ దూకుడుగా ఆడింది. బుధవారం సెంచరీపూర్తిచేసిన లబుషేన్‌రెండోరోజు డబుల్‌సెంచరీపూర్తిచేసాడు. ఇక స్మిత్ కూడా 59 పరుగులవద్ద రెండోరోజు ఇన్నింగ్స్‌ప్రారంభించి సెంచరీతోపాటు డబుల్‌సెంచరీ అందుకున్నాడు. లబుషేన్‌తోకలిసి 251 పరుగులజోడించిన స్మిత్‌తర్వాత ట్రావిస్‌హెడ్ 99 పరుగులుచేసాడు ఆతడితోకలిసి 196 రుగులజోడించాడు. స్మిత్ డబుల్‌సెంచరీ పూర్తయ్యాక ట్రావిస్‌హెడ్‌సెంచరీ ముంగిట ఔటౌకావడంతోకెప్టెన్ ప్యాట్‌కమిన్స్ ఆసీస్ ఇన్నింగ్స్‌ను డిక్లేర్‌చేసాడు. తర్వాత బ్యాటింగ్‌కు దిగిన విండీస్ 23 ఓవర్లలో 66 పరుగులుచేసింది.

ఆట



# వన్డేసిరీస్‌కు ముందు బంగ్లాకు షాక్

## వెన్నునొప్పితో స్టార్‌ఫేసర్ దూరం

**న్యూఢిల్లీ:** భారత్‌తోమూడు వన్డేలసిరీస్‌ప్రారంభానికిముందు బంగ్లాదేశ్ జట్టుకు గట్టిషాక్ తగిలింది. జట్టు స్టార్‌పేసర్ అహ్మద్ వెన్నునొప్పితో ఆదివారంజరిగే తొలి వన్డేకు దూరం అయ్యాడు. కెప్టెన్ తమీమ్ ఇక్బాల్ ఆడటంపైకూడా సందేహాలునెలకొన్నాయి. వామప్‌గేమ్‌లో ఆతను గజ్జగాయానికి లోనయ్యాడు. టస్కిన్ అహ్మద్ తొలివన్డే ఆడటంలేదని బంగ్లా క్రికెట్‌బోర్డు చీఫ్ సెలక్టర్ మిన్‌హాజుల్ అబెదిన్ తెలిపాడు. వెన్నునొప్పితో భారత్‌తోజరిగే తొలి వన్డేకు టస్కిన్ అహ్మద్ దూరం అయ్యాడు. ఆతని గాయం పురోగతినిబట్టి మిగతా మ్యాచ్‌లు ఆడటంపై తుదినిర్ణయం తీసుకుంటామని వెల్లడించాడు. తమీమ్ ఇక్బాల్ స్కాన్‌రిపోర్టు కోసం చూస్తున్నట్లు అబెదిన్ తెలిపాడు. ఫిజియోస్కాన్‌రిపోర్టు కావాలన్నాడు. ఆది వచ్చాకే ఆడేదీ లేనిదీ తెలుస్తుందన్నాడు. ఆతడు జట్టులో లేకుంటే బౌలింగ్ బలహీనం అవుతుంది. ఆతనిస్థానంలో షోర్‌ఫిఫుల్ ఇస్లామ్ ఆడే అవకాశం ఉంది. మూడు వన్డేల సిరీస్‌తోపాటు టెస్ట్‌సిరీస్‌కోసం బంగ్లాదేశ్‌కు టీమిండియా వెళుతోంది. న్యూజిలాండ్‌పర్యటనకు దూరంగ ఆఉన్న కోహ్లీ, రోహిత్, రాహుల్‌లు ఈసిరీస్‌తో రీ ఎంట్రీ ఇస్తున్నారు. ఈపర్యటనతో టీమిండియా వన్డేప్రపంచకప్ సన్నాహాలుప్రారంభం అవుతుంది. డిసెంబరునాలుగునుంచి పదివరకూ మూడువన్డేలసిరీస్‌జరుగుతుంటే ఈనెల 14నుంచి 26వరకూ రెండు టెస్టులసిరీస్‌జరుగుతుంది. ఈ రెండుసిరీస్‌లకు 15 మందిసభ్యులతో ఉన్న జట్లను బిసిసిఐ వెల్లడించింది. వన్డేజట్టులో రోహిత్‌వర్మ, శుభ్‌మన్‌గిల్, కోహ్లీ, రజత్‌పటీదార్, శ్రేయస్ అయ్యర్; రాహుల్‌త్రిపాఠి, వాషింగ్టన్‌సుందర్, అక్షర్‌పటేల్, షెహబాజ్ అహ్మద్, కెఎల్‌రాహుల్; రిషబ్‌పంత్, ఇషాన్‌కిషన్, శార్దూల్‌ఠాకూర్, మహ్మద్‌షమీ, మహ్మద్‌సిరాజ్, దీపక్ చాహర్; కుల్దీప్‌సేన్‌లు ఉంటారు. ఇక టెస్ట్ టీమ్‌లో రోహిత్‌తోపాటు గిల్, పుజారా, కోహ్లీ, శ్రేయస్ అయ్యర్, రవిచంద్రన్ అశ్విన్, రవీంద్రజడేజా, అక్షర్‌పటేల్, కెఎల్‌రాహుల్; రిషబ్‌పంత్, శ్రీకర్‌భరత్, కుల్దీప్‌యాదవ్, శార్ధూల్‌ఠాకూర్, మహ్మద్‌షమీ, మహ్మద్‌సిరాజ్, ఉమేష్‌యాదవ్‌లుంటారు.

# పోలండ్‌పై గెలిచి ప్రీక్వార్టర్స్‌కు అర్జెంటీనా



**దోహా:** ఫిఫా ప్రపంచకప్ 2022లో నాకౌట్‌చేరాలంటే తప్పక గెలవాల్సిన మ్యాచ్‌లో అర్జంటీనా అదరగొట్టింది. బుధవారం గ్రూప్‌సీలో భాగంగాజరిగిన మ్యాచ్‌లో అర్జంటీనా 2:0తో పోలండ్‌ను ఓడించి ప్రీక్వార్టర్స్‌కు దూసుకువెళ్లింది. 46వ నిమిషంలో అర్జంటీనా ఆటగాడు అలెక్స్‌మాక్ ఆలిస్టర్‌గోల్‌చేసి 1:0 ఆధిక్యం సాధింస్తే 67వ నిమిషంలో జులియన్ అల్వారెజ్ మరోగోల్‌కొట్టి 2:0తో ఆధిక్యం డబుల్‌చేసాడు. చివరివరకూ అర్జంటీనా ఆధిక్యం కాపాడుకుని విజయంతో నాకౌట్‌చేరింది. చివరి ప్రపంచకప్ ఆడుతున్న అర్జంటీనా స్టార్ లియోనల్ మెస్సీ టైటిల్ గెలవాలన్న ఆశలు సజీవంగా నిలిచాయి. గ్రూప్‌సిలో జరిగిన మరో మ్యాచ్‌లో మెక్సికో 2:1తో సౌదీ అరేబియానోడించింది. ఈఫలితంతో అర్జంటీనాతో పోలండ్‌కు మార్గం సులువుచేసింది. సౌదీ అరేబియాతోమ్యాచ్‌లో 2:1తేడాతోఓడిన అర్జంటీనా తర్వాత 2:0తో మెక్సికోపై గెలిచింది. అయితే సౌదీ మెక్సికోమధ్య మ్యాచ్‌ఫలితంమీద అర్జంటీనా ప్లేఆఫ్స్ ఆశలుఆధారపడి ఉన్నాయి. లియోనెల్‌మెస్సీకి పోలండ్‌తోజరిగే మ్యాచ్‌చివరి వరల్డ్‌కప్‌మ్యాచ్ అవుతుందని భావించారు. అయితే మెక్సికో, సౌదీని ఓడించి అర్జంటీనాకు లైన్‌క్లియర్‌చేసింది. లియోనెల్ మెస్సీకి ఇది 999వ మ్యాచ్‌కాగా 22వ ఫిఫా వరల్డ్‌కప్ మ్యాచ్‌కావడం గమనార్హం.

# జొమాటో షేర్ల ర్యాలీ

**ముంబై, డిసెంబరు 1:** ఫుడ్ డెలివరీ అగ్రిగేటర్ జొమాటో పేరు మార్కెట్లో మరోసారి చర్చల్లోకి వచ్చింది. చైనాకు చెందిన ఇ-కామర్స్ దిగ్గజం అలీబాబా గ్రూప్ తన జొమాటో పెట్టుబడుల్లో 3.5శాతాన్ని విక్రయిస్తున్నట్లు వార్తలు వచ్చాయి. అయితే షేర్లను విక్రయించింది. షేర్ల విక్రయం వల్ల ఒత్తిడి పెరుగుతుందని అందరూ భావించినప్పటికీ, సింగపూర్ ప్రభుత్వం జొమాటోలో వాటాలు కొనుగోలుచేయడం ఇన్వెస్టర్లలో భారీ ఊరటనిచ్చింది. నవంబరు 30న సింగపూర్ ప్రభుత్వ ఇన్వెస్ట్‌మెంట్ కంపెనీకి చెందిన సంస్థ దేశీయ ఫుడ్ డెలివరీ ప్లాట్‌ఫామ్ జొమాటో 9.80కోట్ల షేర్లను కొనుగోలు చేసింది. ప్రస్తుతం




ఇది అతిపెద్ద పెట్టుబడిగా చెప్పుకోవచ్చు. ఈ క్రమంలో కంపెనీ షేర్లు ఎన్ఎస్ఇలో రూ.65.55 వద్ద ట్రేడవుతోంది. కామాస్ ఇన్వెస్ట్‌మెంట్స్ జొమాటోకు చెందిన 9.80 కోట్ల షేర్లను కొనుగోలు చేసింది. దీంతో జొమాటోలో 1.14 శాతం వాటాను సొంతం చేసుకుంది. ఈ డీల్ తర్వాత కామాస్ మొత్తం పెట్టుబడులు 4శాతానికి చేరుకుంటుంది. ఒక్కో షేరును రూ.62 చొప్పున రూ.607 కోట్లను వెచ్చించి కొనుగోలు చేసింది. ఇదే క్రమంలో అలిపే సింగపూర్ 26,28,73,507 జొమాటో షేర్లను 62.06 రూపాయల వద్ద విక్రయించింది.

ఈ బ్లాక్ డీల్ నేపథ్యంలో స్టాక్ దాదాపుగా 5శాతం పెరిగింది. ఓపెన్ మార్కెట్ పద్ధతిలో చైనా కంపెనీ అలీబాబా రూ.1,630 కోట్ల విలువైన

# వారం మొత్తం స్టాక్ సూచీలకు లాభాలే

**ముంబై, డిసెంబరు 1:** అంతర్జాతీయ మార్కెట్లలోని సానుకూల పవనాలతో దేశీయ స్టాక్ మార్కెట్లు వరుసగా ఎనిమిదో రోజూ దూసుకెళ్లింది. గురువారం ఉదయం సానుకూలంగా ట్రేడింగ్ ప్రారంభించిన సూచీలు రోజంతా అదే ధోరణిని కనబరచాయి. గత కొన్ని రోజుల తరహాలోనే సూచీలు గురువారం కూడా సరికొత్త గరిష్టానికి చేరాయి. అమెరికాలో వడ్డీరేట్ల పెంపు విషయంలో వేగాన్ని తగ్గిస్తామన్న ఫెడ్ చైర్మన్ జెరోమ్ పావెల్ సంకేతాలు సూచీల పరుగుకు




దోహదం చేశాయి. మరోవైపు చమురు ధరలు దిగువ శ్రేణుల్లో ట్రేడవుతుండడం, రూపాయి బలపడడం కూడా ర్యాలీకి కలిసొచ్చాయి. సెన్సెక్స్ ఉదయం 63,357.99 వద్ద ట్రేడింగ్‌ను ప్రారంభించింది. ఇంట్రాడేలో 63,583 వద్ద సరికొత్త జీవనకాల గరిష్టానికి చేరింది.

చివరికి సెన్సెక్స్ 184.54 పాయింట్లు పెరిగి 63,284.19 పాయింట్ల వద్ద నిలిచింది. అదేవిధంగా నిఫ్టీ కూడా 54.15 పాయింట్లు పెరిగి 18,812.50 పాయింట్ల వద్ద స్థిరపడింది. అల్ట్రాటెక్ సిమెంట్స్, టాటా స్టీల్, టిసిఎస్, టెక్ మహీంద్రా, విప్రో, ఇన్ఫోసిస్, హెచ్‌సిఎల్ టెక్నాలజీ, ఎల్‌అండ్‌టి, స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. ఐసిఐసిఐ బ్యాంకు, మహీంద్రా అండ్ మహీంద్రా, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, కోటక్ మహీంద్రా బ్యాంకు, హిందుస్థాన్ యూనిలీవర్, టైటాన్ కంపెనీ, మారుతి సుజుకి, రిలయన్స్ ఇండస్ట్రీస్, డాక్టర్ రెడ్డీస్ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. వొడాఫోన్ ఐడియా షేరు గురువారం ఒకశాతానికిపైగా క్షీణించింది. క్యామాస్ ఇన్వెస్ట్‌మెంట్స్ రూ.608 కోట్లలో 98 మిలియన్ల జొమాటో షేర్లను కొనుగోలు చేసింది. మరోవైపు అలీబాబా గ్రూప్ 263 మిలియన్ల షేర్లను విక్రయించిన విషయం విదితమే. దీంతో జొమాటో స్టాక్ ధర గత రెండు రోజుల్లో 5శాతానికిపైగా పెరిగి రూ.66.65 వద్ద నిలిచింది.

# తగ్గిన జెట్ ఇంధన ధరలు

**న్యూఢిల్లీ, డిసెంబరు 1:** విమాన ఇంధన ధరల్ని దేశీయ చమురు మార్కెటింగ్ సంస్థలు 2.3శాతం కుదించాయి. అంతర్జాతీయ మార్కెట్లో ముడి చమురు ధరలు తగ్గడమే ఇందుకు కారణం. మరోవైపు పెట్రోల్, డీజిల్‌తో పాటు వంట గ్యాస్ ధరల్లో మాత్రం ఎలాంటి మార్పు చేయలేదు. తాజా సవరణతో విమాన ఇంధనం ధర కిలోలీటర్‌పై రూ.2,775 తగ్గి రూ.1,17,587.64కు చేరింది. ఇది విమానయాన సంస్థలకు ఊరటనిచ్చే అంశం. ఆయా సంస్థల కార్యకలాపాల నిర్వహణకు అయ్యే ఖర్చులో 40శ్శాతం వాటా ఇంధనానిదే. గత నెల కూడా కిలోలీటర్ ఎటిఎఫ్ ధరను చమురు సంస్థలు రూ.4,842.37 తగ్గించాయి. అంతర్జాతీయ ముడి చమురు ధరలు, విదేశీ మారక రేట్లను అనుగుణంగా ఎటిఎఫ్ ధరల్ని ప్రతినెలా ఒకటో తారీఖున సవరిస్తుంటాయి. పెట్రోల్, డీజిల్ ధరల్ని



మాత్రం చమురు సంస్థలు మార్చలేదు. వరుసగా ఎనిమిది నెలల నుంచి ఈ ధరలు స్థిరంగా కొనసాగుతున్నాయి. ప్రస్తుతం దేశ రాజధాని ఢిల్లీలో లీటరు పెట్రోల్ ధర రూ.96.72, లీటరు డీజిల్ ధర రూ.89.62గా ఉంది. మరోవైపు వరుసగా ఏడు నెలల పాటు వంటగ్యాస్ వాణిజ్య సిలిండర్ ధరను తగ్గించినప్పటికీ, ఈ నెల మాత్రం ఎలాంటి సవరణ చేయకపోవడం విశేషం.


# రూ.98వేల కోట్లు పీనోట్స్ పెట్టుబడులు

**న్యూఢిల్లీ, డిసెంబరు 1:** దేశీయ కేపిటల్ మార్కెట్లో పార్టిసిపేటరీ నోట్ల ద్వారా పెట్టుబడులు అక్టోబర్ చివరికి రూ.97,784 కోట్లకు చేరాయి. ఈ యేడాది ఇవి గరిష్టస్థాయి పెట్టుబడులు కావడం గమనించాలి. సెబి వద్ద నమోదైన విదేశీ పోర్ట్‌ఫోలియో ఇన్వెస్టర్లు విదేశీ ఇన్వెస్టర్లకు పీనోట్స్‌ను జారీచేస్తుంటారు. ఈ నోట్స్ ద్వారా విదేశీ ఇన్వెస్టర్లు భారత కేపిటల్ మార్కెట్లలో పెట్టుబడులు పెట్టుకోవచ్చు. సెబి వద్ద ఉన్న డేటా ప్రకారం, సెప్టెంబరు చివరికి పీనోట్స్ పెట్టుబడులు ఈక్విటీ, డెట్, హైబ్రిడ్ సెక్యూరిటీల్లో కలిపి రూ.88,813 కోట్లుగా ఉంటే, అక్టోబరు చివరికి రూ.97,784 కోట్లకు చేరాయి. సాధారణంగా ఎఫ్‌పిఐ పెట్టుబడుల ధోరణిని పీ నోట్ల పెట్టుబడులు అనుసరిస్తుంటాయి. అక్టోబరు నాటికి వచ్చిన పీనోట్ల మొత్తం పెట్టుబడుల్లో రూ.88,490 కోట్లు ఈక్విటీల్లో, రూ.9,105 కోట్లు డెట్‌లో, రూ.190కోట్లు హైబ్రిడ్ సెక్యూరిటీల్లోకి వచ్చాయి. అంతర్జాతీయ ఆర్థిక వ్యవస్థ నిదానించినప్పటికీ, భారత్ ఆర్థిక వ్యవస్థ బలంగా ఉంది. ఇది విదేశీ ఇన్వెస్టర్లను ఆకర్షిస్తోంది. రూపాయి స్థిరంగా ఉండడం విదేశీ ఇన్వెస్టర్లలో నమ్మకం కలిగిస్తోంది అని జియోజిత్ ఫైనాన్షియల్ సర్వీసెస్ చీఫ్ ఇన్వెస్ట్‌మెంట్ స్ట్రాటజిస్ట్ వికె విజయకుమార్ తెలిపారు.



# ఆపిల్ విషయంలో మాట మార్చిన మస్క్

**వాషింగ్టన్, డిసెంబరు 1:** ప్రపంచంలోనే అత్యంత సంపన్నుడు, ట్విట్టర్ అధినేత ఎలాన్ మస్క్ మాట మార్చారు. టెక్ దిగ్గజం ఆపిల్‌పై యుద్ధాన్ని ప్రకటించిన ఆయన వెనక్కి తగ్గారు. కొన్ని రోజుల కిందట ఆపిల్‌పై మస్క్ పలు ఆరోపణలు చేశారు. ట్విట్టర్‌లో ఆపిల్ తమ ప్రకటనల్ని నిలిపివేసిందన్నారు. అలాగే తమ యాప్ స్టోర్ నుంచి ట్విట్టర్‌ను తొలగిస్తామని ఆపిల్ సంస్థ బెదిరిస్తోందని ఆరోపించారు. అసలేం జరుగుతోందని ఆపిల్ సిఇఒ టిమ్ కుక్‌ను ప్రశ్నిస్తూ ట్వీట్లు చేశారు. యాప్ స్టోర్ నుంచి ట్విట్టర్‌ను తొలగిస్తే, తానే మొబైల్ ఫోన్ల రంగంలోకి దిగుతానని కూడా ప్రకటించారు. ఈ క్రమంలో మస్క్ ఆపిల్ సిఇఒ టిమ్ కుక్‌తో భేటీ అయ్యారు. ఆపిల్ ప్రధాన కార్యాలయంలో కుక్‌ను కలిసి తర్వాత మస్క్ మాట మార్చేశారు. అసలు ఆపిల్ తమ యాప్ స్టోర్ నుంచి ట్విట్టర్‌ను తొలగించాలని ఎప్పుడూ అనుకోలేదని చెప్పారు. టిమ్‌కుక్‌తో సమావేశమైన తర్వాత మస్క్ ట్విట్టర్‌లో ఈ విషయాన్ని ప్రస్తావించారు. మా ఇద్దరి మధ్య మంచి సంభాషణ జరిగింది. ఇతర విషయాలతోపాటు యాప్ స్టోర్ నుంచి తొలగించే అవకాశం ఉన్న ట్విట్టర్ గురించిన అపార్థాన్ని మేము పరిష్కరించాము. ఆపిల్ ఎప్పుడూ అలా భావించలేదని టిమ్ స్పష్టంగా చెప్పారు అని మస్క్ ట్వీట్ చేశారు.



# 8 డాలర్లు కాదు 80 డాలర్లు ఇస్తాం! ట్విట్టర్ బ్లూటిక్‌పై పేటిఎం చీఫ్

**న్యూఢిల్లీ, డిసెంబరు 1:** ట్విట్టర్‌లో నకిలీ ఖాతాల బెడద తొలగిస్తే నెలనెలా చెల్లించే ఫీజు విషయంలో ఎలాంటి ఇబ్బందిలేదంటూ పేటిఎం చీఫ్ విజయ్ శేఖర్ శర్మ గురువారం ట్వీట్ చేశారు. ఫేక్ అకౌంట్లను ఎప్పటికప్పుడు ఏరివేస్తే బ్లూ టిక్ కోసం నెలకు 8 డాలర్లు కాదు 80 డాలర్లు అయినా చెల్లిస్తామని అందులో పేర్కొన్నారు. ఈ సందర్భంగా పేటిఎం ఎదుర్కొంటున్న ఇబ్బందిని ట్విట్టర్ చీఫ్ ఎలాన్ మస్క్ దృష్టికి తీసుకొచ్చారు. పేటిఎం కస్టమర్ కేర్ పేరు, పేటిఎం అధికారిక లోగోతో నడుస్తున్న ట్విట్టర్ అకౌంట్‌ను రీట్వీట్ చేస్తూ, ఇలాంటి నకిలీ ఖాతాలను ఎప్పటికప్పుడు ఏరివేసే సమర్థవంతమైన వ్యవస్థను తీసుకురావాలని పేటిఎం చీఫ్ విజయ్ శేఖర్ శర్మ ఎలాన్ మస్క్‌ను కోరారు. అలా చేస్తే ట్విట్టర్ బ్లూ టిక్ ఫీజు ఒకటి కాదు పది రెట్లు పెంచినా మారుమాట్లాడకుండా చెల్లించేందుకు సిద్ధమని శర్మ వివరించారు. ట్విట్టర్‌లో నకిలీలను తొలగించేందుకు, సెలబ్రిటీల ఖాతాలకు అధికారిక గుర్తింపునిచ్చేందుకు కంపెనీ ఆయా ఖాతాలకు బ్లూ టిక్ బ్యాడ్జిని అందిస్తుంది. ఇందుకోసం నెలనెలా నాలుగు డాలర్ల ఫీజును ఆయా వ్యక్తులు, సంస్థల నుంచి ట్విట్టర్ వసూలు చేసేది. ట్విట్టర్‌ను కొనుగోలుచేశాక మస్క్ ఈ ఫీజును రెట్టింపు చేశారు. నెలనెలా 8డాలర్లు చెల్లించాలని తేల్చి చెప్పారు. దీనిపై విమర్శలు వెల్లువెత్తినా మస్క్ వెనక్కి తగ్గలేదు.



# వాణిజ్యం

## యూనికార్న్ చేతికి ‘యూనిమాక్ట్స్’

**న్యూఢిల్లీ, డిసెంబరు 1:** యూనికార్న్ స్టార్టప్ కంపెనీ జెట్‌వెర్క్ మాన్యుఫాక్చరింగ్ అమెరికాకు చెందిన యూనిమాక్ట్స్‌ను 39మిలియన్ డాలర్లు అంటే దాదాపు రూ.320 కోట్లు పెట్టి కొనుగోలు చేస్తున్నట్లు ప్రకటించింది. ఈ కొనుగోలు ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలోనే పూర్తవుతుందని తెలిపింది. జెట్‌వెర్క్ కంపెనీ గత ఆరు నెలల్లో నాలుగో కంపెనీని కొనుగోలు చేస్తుండడం గమనించాలి. తాజా ఒప్పందం మాత్రం తొలి విదేశీ కొనుగోలు అవుతుంది. ఏరోస్పేస్, డిఫెన్స్,



ఆయిల్ అండ్ గ్యాస్, రైల్వేకు సంబంధించి సరఫరా వ్యవస్థలో భాగమైన కంపెనీలను జెట్‌వెర్క్ ఇప్పటి వరకు కొనుగోలు చేసింది. ఇండస్ట్రియల్, కన్స్యూమర్ ఉత్పత్తులను కాంట్రాక్ట్ విధానంలో తయారు చేసి అందించడం జెట్‌వెర్క్ చేసే పని.

## ఎన్‌డిటివి నుంచి తప్పుకున్న రవీశ్ కుమార్

**న్యూఢిల్లీ, డిసెంబరు 1:** ఎన్‌డిటివిలో సుదీర్ఘకాలం పాటు పనిచేసిన సీనియర్ జర్నలిస్టు, రామన్ మెగసెసె అవార్డు గ్రహీత రవీశ్ కుమార్ ఆ సంస్థ నుంచి తప్పుకున్నారు. ఎన్‌డిటివిలో చోటు చేసుకుంటున్న కొన్ని పరిణామాల వల్ల ఆయన రాజీనామా చేశారు. ఎన్‌డిటివి ప్రమోటర్ సంస్థ అయిన ఆర్ఆర్‌పిఆర్ హోల్డింగ్ ప్రైవేట్ లిమిటెడ్‌కు సంస్థ వ్యవస్థాపకులు రాధికా రాయ్, ప్రణయ్ రాయ్ రాజీనామా చేసిన మరుసటి రోజే రవీశ్ కుమార్ వైదొలగడం విశేషం. రవీశ్ రాజీనామాను ఎన్‌డిటివి గ్రూప్ ప్రెసిడెంట్ సుపర్ణ సింగ్ ధ్రువీకరించారు. రవీశ్ కుమార్ రాజీనామా విషయాన్ని సంస్థ ఉద్యోగులకు ఇ-మెయిల్ ద్వారా తెలియచేశారు. రాజీనామా వెంటనే అమల్లోకి వచ్చినట్లు తెలిపారు. ఎన్‌డిటివి అదానీ గ్రూప్ టేకోవర్ చేస్తున్నట్లు చేసిన ప్రకటనకు కొద్ది రోజుల ముందే యూట్యూబ్ ఛానెల్‌ను ప్రారంభించిన రవీశ్, ఇకపై ఆ మాధ్యమం ద్వారా ప్రజలకు అందుబాటులో ఉంటానని తెలియచేశారు.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.